సంపాదకీయం:

## ఎండలో మండే ప్రజలు.... !

అల్లాహ్ వైపు నుండి వచ్చిన అవతార పురుషులందరు హేళన చేయబడుదురనే దేవుని వాగ్దానం ఒకవేళ సత్యమైనచో హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం కూడ హేళన చేయబడడం కూడ తప్పని సరియే అగును. ఈ కోణంలో చూసినచో మసీహ్ మౌవూద్ యొక్క వ్యతిరేకత వారి సత్యతకు ఒక నిదర్శనమే అవుతుంది కాని అసత్యంనకు కాదు. ఉలమాలు మరియు మౌల్వీలలో ఎవరైతే ప్రత్యేకముగా హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ను వ్యతిరేకించారో వారందరు చాలా దురదృష్టవంతులు. వారు కూడ మార్గ భ్రష్టులైనారు, సమాజాన్ని కూడ తప్పు ద్రోవ పట్టించారు. పవిత్ర ఖుర్ఆన్ దృష్ట్యా మరియమ్మ కుమారుడైన ఏసు మరణించెను. పవిత్ర ఖుర్ఆన్ సిద్ధాంతం ప్రకారమే మరణించిన వ్యక్తి మరల ప్రపంచమునకు తిరిగి రాలేదు. ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం ఏ మసీహ్‌ను గూర్చి భవిష్యవాణి చేసినారో వారిని గూర్చి ఈ విధముగా తెల్పిరి. వారు మీలో నుండే వచ్చును. అనగా ముహమ్మదియ్య సమాజంలో నుండే ఆవిర్భవించును. కాని ముసల్మానులు మాత్రం పవిత్ర ఖుర్ఆన్ మరియు అహాదీస్‌లకు భిన్నమైన మరియు తప్పు ద్రోవ పట్టించు ఒక సిద్ధాంతాన్ని ఎంచుకున్నారు. అదేమనగా, రెండు వేల సంవత్సరాల క్రితం ఇస్రాయిల్ సంతతి కోసం ప్రవక్తగా అవతరించిన మరియమ్మ కుమారుడు నేటి వరకు ఆకాశంపై సజీవంగా ఉన్నాడని, వారే మరల ఈ ప్రపంచానికి వచ్చెదరని ఎదురుచూస్తున్నారు. చివరికి ఎప్పుడు అవతరిస్తాడు? అనేది కూడ వారికి సరిగా తెలియదు. ఎందుకనగా వాస్తవానికి వారు మరణించిరి. కాని ముస్లిం సమాజంపై దయతలుస్తూ, కరుణిస్తూ అల్లాహ్ తాలా ఏ మసీహ్‌నైతే అవతరింప జేసెనో ఆ మసీహ్ అనగా సయ్యిద్నా మిర్జా గులాం అహ్మద్ ఖాదియాని మసీహ్ మౌవూద్ మహ్దియే మౌవూద్ ను వ్యతిరేకిస్తున్నారు. అవతారులను, ప్రవక్తలను ఎందుకు వ్యతిరేకిస్తారో తెలుపుచూ హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ఇలా ఉపదేశించిరి.

**దైవ పరంపర వ్యతిరేకతకు అసలు కారణం:**

దేవుని వైపు నుండి ఒక ప్రవక్త గాని, ఒక సందేశహరుడు గాని అవతరించినప్పుడు వారి జాతిలోని వివేకవంతులు, సజ్జనులు, ధైర్యవంతులు వారిని అనుసరిస్తూ ఒక వర్గంగా ఏర్పడి అభివృద్ధి చెందుచున్న తరుణంలో ఆ వర్గీయుల పట్ల తమ జాతి ప్రజల హృదయాలలో ఒకరకమైన ఈర్ష్య, అసూయ ఏర్పడుతుంది. ప్రత్యేకించి అన్ని ధర్మాలలో ఉన్నటువంటి ధర్మపండితులు, ఆస్థాన వేత్తలు తమ అసూయను అధికముగా బహిర్గతం చేయుదరు. ఎందుకనగా ఆ దైవాంశ సంబోధితుడి వలన వారి ఆదాయ వ్యవహారాలలో, వారి గౌరవ మర్యాదలలో మార్పు చేకూరుతుంది. ...... అందుకే ధర్మ పండితులు, ఉన్నత స్థానం ఆపాదించుకున్న వారి వర్గం ఎల్లప్పుడు ప్రవక్తల మరియు సందేశహరుల పట్ల అసూయను ప్రదర్శిస్తుంది. అందుకు గల ముఖ్య కారణమేమనగా, ప్రవక్తల, సందేశహరుల సమయంలో వారి వాస్తవికత బహిర్గత మవుతుంది. నిజానికి వారు అనర్హులుగా, అతి తక్కువ దైవజ్ఞానంను కల్గిన వారై ఉంటారు. కేవలం వారు తమ వ్యక్తిగత అస్థిత్వం కోసం ప్రవక్తలతో, సజ్జనులతో శత్రుత్వం పెంచుకుంటారు. మనోవాంచలకు బానిసలై వారికి నష్టాన్ని చేకూర్చుటకు ప్రయత్నాలు ముమ్మరం చేస్తారు. కొన్ని సార్లు దేవుని పవిత్ర దాసున్ని కష్టాలకు గురి చేసి దేవుని ఆగ్రహంకు గురి అయ్యామనే ఆలోచనలు కూడ వారి మనస్సులో కల్గుతుంటాయి. వారి నుండి బయలుపడే వారి వ్యతిరేకపూరిత చర్యలు కూడ వారు తప్పు చేస్తున్నారనే భావనను వారి హృదయాలలో కలుగజేస్తాయి. అయినా కూడ వారు అసూయ అనే అగ్నికి ఆహుతి అయ్యే వంట చెరుకు వలే శత్రుత్వపు గుంటలలో పడిపోతుంటారు. ఈ కారణం చేతనే ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం ప్రవక్తృత్వ కాలంలో అన్యారాధుల, యూదుల, క్రైస్తవ పండితులకు వారి (స) సత్యతను స్వీకరించే భాగ్యము లభించలేదు. పైగా బద్ధ శత్రుత్వంనకు పాల్పడిరి.

**(గవర్నమెంట్ అంగ్రేజి అవుర్ జిహాద్, రూహాని ఖజాయిన్ సంపుటి 17, పుట 3).**

## విషయ సూచిక


సంపాదకీయం 1

పవిత్ర ఖుర్ఆన్ 2

ఉపదేశములు: హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం 3

ఖుత్బా జుమా హజ్రత్ అమీరుల్ మోమినీన్ అయ్యిదహుల్లాహ్ తాలా బినస్రిహిల్ అజీజ్ 4

*హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం జీవిత చరిత్ర.*
*(హజ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం కోసం హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం గారి త్యాగ స్ఫూర్తి)* *10*
(సుల్తాన్ అహ్మద్ జఫర్ గారు, నాజిం ఇర్షాద్ వఖ్ఫే జదీద్, ఖాదియాన్. )

**హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం జీవిత చరిత్ర – సమన్వయం, సహనశీలత కోణంలో** 16
(మౌలాన హమీద్ కౌసర్ గారు, నాజిర్ దావతే ఇలల్లాహ్ మర్కజీయ, ఖాదియాన్.)

**హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ఘన కార్యములు** 22
**(పవిత్ర ఖుర్ఆన్‌ను గూర్చి గల తప్పుడు ఆలోచనలను దూరం చేయడం కోణంలో )**
ఉపన్యాసము: హజ్రత్ ముస్లిహ్ మౌవూద్ రజియల్లాహు అన్హు.

**బైఅత్ నిబంధనలు: హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం 26**

# పవిత్ర ఖుర్ఆన్ మరియు అహాదీస్ నబ్వీలో హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం అవతరణను గూర్చిన సందేశము.

❁ هُوَ الَّذِي بَعَثَ فِي الْأُمِّيِّينَ رَسُولًا مِنْهُمْ يَتْلُو عَلَيْهِمْ آيَاتِهِ وَيُزَكِّيهِمْ وَيُعَلِّمُهُمُ الْكِتَابَ وَالْحِكْمَةَ وَإِنْ كَانُوا مِنْ قَبْلُ لَفِي ضَلَالٍ مُبِينٍ ○ وَآخَرِينَ مِنْهُمْ لَمَّا يَلْحَقُوا بِهِمْ وَهُوَ الْعَزِيزُ الْحَكِيمُ ○ (الجمعة:3)

**అనువాదం:** నిరక్షరాస్యులలో వారిలో నుండే ఒక గొప్ప ప్రవక్తను నియమించిన వాడే అతడు. అతడు వారికి అతని సూక్తులు చదివి వినుపించును. వారిని పవిత్రులుగా చేయును. వారికి గ్రంథమును, వివేకమును బోధించును. దీనికి ముందు వారు నిశ్చయముగా స్పష్టమైన దుర్మార్గములో పడివుండిరి. వారిలో నుండే ఇంత వరకు వారితో కలియని ఇతరుల వైపు కూడ (ఇతనిని పంపెను) అతడు శక్తి మంతుడు, వివేకవంతుడు.

(అల్-జుముఅ : 03-04)

**సయ్యదినా హజ్రత్ ఖలీఫతుల్ మసీహుర్రాబే రహ్మాహుల్లాహు తాలా ఈ సూక్తులను ఈ విధముగా విశదీకరించిరి:** "ఈ సూక్తులలో ఏ చివరి వర్గమును గూర్చి ప్రస్తావించబడినదో ఆ వర్గములో కూడ పై సూక్తిలో పేర్కొనబడిన ప్రవక్తయే అవతరించునని స్పష్టముగా తెలుపడమైనది. కాని هُوَ الَّذِي بَعَثَ فِي الْأُمِّيِّينَ رَسُولًا ఈ సూక్తి చివరిలో మాత్రం 2వ నెంబర్ సూక్తిలో పేర్కొనబడిన నాలుగు విశిష్టతలను గూర్చి మాత్రం పేర్కొనబడలేదు. కేవలం అజీజ్ మరియు హకీమ్ అనే రెండు విశిష్టతలను మాత్రం తెలుపడం జరిగింది. తద్వారా తెలియు విషయమేమనగా, ముందుగా పేర్కొనబడిన ప్రవక్తయే రెండవసారి మరల అవతరించడు. కేవలం అతని ప్రతిరూపంలో ధర్మశాస్త్ర రహితముగా అవతరించును. ఆశ్చర్యకరమైన విషయమేమనగా హజ్రత్ ఈసా (అ) ను గూర్చి కూడ ఈ రెండు దైవ విశిష్టతలనే పేర్కొనడం జరిగింది. بَلْ رَفَعَهُ اللَّهُ إِلَيْهِ وَكَانَ اللَّهُ عَزِيزًا حَكِيمًا (النساء:159) అని అల్లాహ్ తాలా తెలిపెను. (అన్నిసా:159)

❁ وَإِذْ قَالَ عِيسَى ابْنُ مَرْيَمَ يَا بَنِي إِسْرَائِيلَ إِنِّي رَسُولُ اللَّهِ إِلَيْكُمْ مُصَدِّقًا لِمَا بَيْنَ يَدَيَّ مِنَ التَّوْرَاةِ وَمُبَشِّرًا بِرَسُولٍ يَأْتِي مِنْ بَعْدِي اسْمُهُ أَحْمَدُ فَلَمَّا جَاءَهُمْ بِالْبَيِّنَاتِ قَالُوا هَٰذَا سِحْرٌ مُبِينٌ ○ وَمَنْ أَظْلَمُ مِمَّنِ افْتَرَىٰ عَلَى اللَّهِ الْكَذِبَ وَهُوَ يُدْعَىٰ إِلَى الْإِسْلَامِ وَاللَّهُ لَا يَهْدِي الْقَوْمَ الظَّالِمِينَ ○

**అనువాదం:** మరియమ్మ కుమారుడు ఏసు ఇట్లనెను. ఓ ఇస్రాయిల్ సంతతి ప్రజలారా! నిశ్చయముగా నేను మీ వద్దకు అల్లాహ్ ప్రవక్తగా వచ్చిన వాడను. తౌరాత్‌లో నుండి నా ముందున్న దానిని ధృడపరచుచు, ఒక గొప్ప ప్రవక్త శుభవార్త నిచ్చుచున్నాను. అతడు నా తరువాత వచ్చును. అతని నామము అహ్మద్. కనుక అతడు స్పష్టమైన సంకేతములతో వచ్చినప్పుడు వారిట్లనిరి. ఇదొక స్పష్టమైన మంత్రజాలము.

అతనిని ఇస్లాం వైపు పిలువబడినను అల్లాహ్ కు అబద్ధము అంటగట్టు వానికంటే అన్యాయుదేవడుండును.? అల్లాహ్ అన్యాయపు జాతికి మార్గదర్శనము చేయడు. (అస్సఫ్: 7,8)

**సయ్యదినా హజ్రత్ ఖలీఫతుల్ మసీహుస్సాని రజియల్లాహు తాలా అనుహు 7వ సూక్తిని ఈ విధముగా విశదీకరించిరి:** ఈ సూక్తిలో హజ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం భవిష్యవాణి గలదు. ఈ విషయము బర్నిబాస్ ఇంజీల్‌లో కూడ వ్రాసి ఉంది. కాని క్రైస్తవులు ఈ ఇంజీల్‌ను కల్పితమైనదిగా భావించెదరు. అయినా కూడ ఇది పోప్ గారి గ్రంథాలయములో భద్రపర్చి ఉన్నది. ఇదేగాకుండా పురాతన ఇంజీల్‌లో ఫారే ఖలీత్‌ను గూర్చిన భవిష్యవాణి గలదు. ఆ పద అర్థం కూడ అహ్మద్‌గానే వచ్చును. ఇది కూడ ఒక ఆధారమే. కావున ఈ సూక్తిలో రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లంను గూర్చి పరోక్షముగా పేర్కొనుచు వారి ప్రతిరూపమును గూర్చిఈ సూక్తి తరువాత సూక్తిలో ప్రత్యక్షముగా సువార్త నందించడమైనది.

**8వ సూక్తిని హుజూర్ (ర) గారు ఈ విధముగా విశదీకరించిరి:** భవిష్యవాణి స్పష్టముగా ఉన్నా కూడ హుజూర్ (స) ప్రతి రూపమును గూర్చి ప్రత్యేక శ్రద్ధ చూపవలెనని ఈ సూక్తిలో తెలుపడమైనది. అయినా కూడ అతనిని ఇస్లాం వైపు ఆహ్వానించెదరు. వాస్తవానికి హజ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం ప్రపంచాన్ని ఇస్లాం వైపు ఆహ్వానించిరి.

● عَنْ أَبِي هُرَيْرَةَ رَضِيَ اللَّهُ عَنْهُ قَالَ: قَالَ رَسُولُ اللَّهِ صَلَّى اللَّهُ عَلَيْهِ وَسَلَّمَ: كَيْفَ أَنْتُمْ إِذَا نَزَلَ ابْنُ مَرْيَمَ فِيكُمْ وَإِمَامُكُمْ مِنْكُمْ وَفِي رِوَايَةٍ فَأَمَّكُمْ مِنْكُمْ (بخاری کتاب الانبیاء)

**అనువాదం:** హజ్రత్ అబూహురైర (ర) ఇలా ఉల్లేఖించిరి. ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం ఇలా తెల్పిరి. మరియమ్మ కుమారుడు మీలో అవతరించునప్పుడు మీ స్థితి ఎంత దీనముగా ఉండునో, అతడు మీలో నుండే వచ్చును, మీ నాయకుడగును. మరొక ఉల్లేఖనంలో ఈ విధముగా గలదు. అతడు మీవాడైనందున మీ నాయకత్వ బాధ్యతలను నిర్వహించును.

● عَنْ أَبِي هُرَيْرَةَ رَضِيَ اللَّهُ عَنْهُ عَنِ النَّبِيِّ صَلَّى اللَّهُ عَلَيْهِ وَسَلَّمَ قَالَ: لَا تَقُومُ السَّاعَةُ حَتَّى يَنْزِلَ عِيسَى ابْنُ مَرْيَمَ حَكَمًا مُقْسِطًا وَإِمَامًا عَدْلًا فَيَكْسِرُ الصَّلِيبَ وَيَقْتُلُ الْخِنْزِيرَ وَيَضَعُ الْجِزْيَةَ وَيَفِيضُ الْمَالُ حَتَّى لَا يَقْبَلَهُ أَحَدٌ.

(سنن ابن ماجہ کتاب الفتن باب فتنة الدجال وخروج عیسی بن مریم وخروج یاجوج وماجوج)

**అనువాదం:** హజ్రత్ అబూహురైర (ర) ఇలా ఉల్లేఖించిరి. ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం ఇలా తెల్పిరి. మరియమ్మ కుమారుడైన ఏసు న్యాయబద్ధత గల నిర్ణేతగా, నిష్పక్షపాత నాయకుడిగా మీలో అవతరించనంత వరకు ప్రళయదినం రాదు. (అతడు అవతరించినచో) సిలువను ముక్కలు చేయును, పందులను సంహరించును, జిజియాను రద్దు చేయును. సంపదను పంచిపెట్టగా దానిని తీసుకొనుటకు ఎవ్వరు సాహసించరు.

● عَنْ حُذَيْفَةَ بْنِ يَمَانٍ قَالَ: قَالَ رَسُولُ اللَّهِ صَلَّى اللَّهُ عَلَيْهِ وَسَلَّمَ: إِذَا مَضَتْ أَلْفٌ وَمِائَتَانِ وَأَرْبَعُونَ سَنَةً يَبْعَثُ اللَّهُ الْمَهْدِيَّ (النجم الثاقب، جلد2 صفحہ 209)

**అనువాదం:** హజ్రత్ హుజైఫా బిన్ యమాన్ (ర) ఇలా ఉల్లేఖించిరి. ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం ఇలా తెల్పిరి. 1240 సంవత్సరములు గడిచిన తరువాత అల్లాహ్ తాలా మహ్దిని అవతరింప జేయును.

● أَلَا إِنَّ عِيسَى ابْنَ مَرْيَمَ لَيْسَ بَيْنِي وَبَيْنَهُ نَبِيٌّ وَلَا رَسُولٌ، أَلَا إِنَّهُ خَلِيفَتِي فِي أُمَّتِي مِنْ بَعْدِي، أَلَا إِنَّهُ يَقْتُلُ الدَّجَّالَ وَيَكْسِرُ الصَّلِيبَ وَيَضَعُ الْجِزْيَةَ، وَتَضَعُ الْحَرْبُ أَوْزَارَهَا، أَلَا مَنْ أَدْرَكَهُ فَلْيَقْرَأْ عَلَيْهِ السَّلَامَ - (طبرانی الاوسط والصغیر)

**అనువాదం:** జాగ్రతగా ఉండుము! మరియమ్మ కుమారుడైనా ఏసు (మసీహ్ మౌవూద్) మరియు నా మధ్యలో ఎలాంటి ప్రవక్తగాని, సందేశహరుడు గాని లేడు. జాగ్రతగా వినుము! అతడు నా తరువాత నా సమాజానికి ఉత్తరాధికారిగా వ్యవహరించును. అతడు దజ్జాల్‌ను తప్పక సంహరించును. సిలువను (క్రైస్తవ ధర్మమును) ముక్కలు ముక్కలుగా చేయును. జిజియాను రద్దు చేయును. ఆ కాలంలో మత యుద్ధములు అంత మగును. మరల గుర్తుంచుకొనుము! వారిని దర్శించు భాగ్యము పొందువారు తప్పక నా సలాంలను వారికి అందించుము.

● فَإِذَا رَأَيْتُمُوهُ فَبَايِعُوهُ وَلَوْ حَبْوًا عَلَى الثَّلْجِ فَإِنَّهُ خَلِيفَةُ اللَّهِ الْمَهْدِيُّ -

**అనువాదం:** ఓ ముసల్మానులారా! మీకు వారి ఆగమనంను గూర్చి తెలిసిన వెంటనే మీరు అతని బైఅత్ చేయండి. అందుకై ఒకవేళ మీరు మంచు పర్వతాలను మీ మోకాళ్ళతో దాటి వెళ్లవలసి వచ్చినను వెళ్ళుము. ఎందుకనగా అతడు దేవుని ఖలీఫా మరియు మహ్దిగా అవతరించును.

✡ ✡ ✡

**బలహీన సోదరుల బాధ్యతలను నెరవేర్చుటలో పాలుపంచుకొనుము. ఆచరణ రహిత విశ్వాసులకు మరియు ఆర్థికముగా వెనుకబడిన వారికి చేయుత నివ్వుము. అనారోగ్యులకు వైద్యం చేయించుము. శక్తి వంతులు బలహీనులకు చేయుత నందించ నంత వరకు ఏ సమాజం కూడ పరిపూర్ణ సమాజం అనబడదు.**

## ఉపదేశములు : హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాతు వస్సలాం

గర్వితుడు ఇతరుల పట్ల స్వచ్ఛమైన సానుభూతిని చూపలేడు. తమ సానుభూతిని కేవలం ముసల్మానుల వరకే పరిమితం చేయకుండా ప్రతి ఒక్కరికి చెందునట్లు వ్యవహరించుడు. ఒకవేళ ఒక హైందవుడి పట్ల సానుభూతి చూపనిచో స్వచ్ఛమైన ఇస్లాం బోధనలను వారి వరకు ఎలా చేర్చగలవు?. దేవుడు అందరి సంరక్షకుడు. హాం ముసల్మానుల పట్ల ప్రత్యేక సానుభూతిని కనబర్చుము. పావనులు మరియు నిష్టాపరత గల వారి పట్ల మిక్కిలి ప్రత్యేకతతో సానుభూతిని కనబర్చుము. ప్రపంచము, ధనముపై అమితాసక్తి పెంచుకోకుము. దీని అర్థం వ్యాపారములను వదిలి వేయుమని కాదు, కాని మనస్సు దేవుని ధ్యానంలో, చేతులు పనులలో నిమగ్నం కావలెను. వ్యాపారం చేయకూడదని అల్లాహ్ తాలా నిలవరించడం లేదు, కాని ప్రపంచమునకు ధార్మికంపై ప్రాధాన్యత నిచ్చుటను నిలువరిస్తున్నాడు. కావున నీవు ధర్మమునకే అధిక ప్రాధాన్యతనివ్వుము.

**(మల్ఫూజాత్ సంపుటి 3, పుట 593, ముద్రణ 2003)**

నిస్సహాయ సోదరులకు సహాయం చేస్తూ, వారికి చేయుత నిచ్చుట ఆనవాయితి కావలెను. ఇది ఎంతటి విచారకర విషయం అనబడును. ఇద్దరు సోదరులు ఉన్నప్పుడు ఒకరి ఈత కొట్టడం వచ్చును, రెండవ వాడికి ఈత కొట్టడం రాదు, అలాంటప్పుడు మునిగిపోతున్న రెండవ వాడిని కాపాడడం మొదటి వాడి బాధ్యత కాదా? రెండవ వాడు మునిగిపోకుండా కాపాడడం మొదటి వాడి బాధ్యత. ఈ విషయాన్నే పవిత్ర ఖుర్ఆన్ ఈ విధముగా పేర్కొనెను. **తఅవను అలల్ బిర్రి వ తఖ్వా** (మా ఇయిదా: 3) బలహీన సోదరుల బాధ్యతలను నెరవేర్చుటలో పాలుపంచుకొనుము. ఆచరణ రహిత విశ్వాసులకు మరియు ఆర్థికముగా వెనుకబడిన వారికి చేయుత నివ్వుము. అనారోగ్యులకు వైద్యం చేయించుము. శక్తి వంతులు బలహీనులకు చేయుత నందించ నంత వరకు ఏ సమాజం కూడ పరిపూర్ణ సమాజం అనబడదు. అందుకు సరైన మార్గం వారి బలహీనతలను కప్పి పుచ్చడం. నూతన ముసల్మానుల బలహీనతలను చూసి హేళన చేయకుము అని అనుచర వర్గమునకు బోధించడం జరిగింది. ఎందుకనగా పూర్వంలో మీరు కూడ బలహీనులుగానే ఉండేవారు. అదే విధముగా అనుభవజ్ఞులు అనుభవం లేని వారికి సేవలందించ వలెను. ప్రేమతో, సున్నితత్వంతో వ్యవహరించవలెను. ఒకరు ఇతరులను నాశనం చేయాలని చూచు వారు, నలుగురు కూర్చున్నప్పుడు బలహీన సోదరుని బలహీనతల గూర్చి చర్చించుకొను వారు, వారి లోపాలను ఎత్తి చూపేవారు, పేదవారిని హేళన చేయువారు, తక్కువ చేసి చూసేవారు, ద్వేషించుకునే వారు అందరు కలసి ఒక సమాజం వారిగా ఉండలేరు. కావున ఇలా వ్యవహరించకూడదు.

**(మల్ఫూజాత్ సంపుటి 2, పుట 263, ముద్రణ :2003)**

వాస్తవమేమనగా నాతో నా మిత్రుల వ్యవహారము అవయవాలను పోలినట్లు ఉండును. ఈ విషయం నా రోజువారి కార్యక్రమముల వలన నిరూపించ బడుతుంది. ఉదా॥ ఒక చిన్నపాటి వ్రేలుకు నొప్పి పుట్టినప్పుడు శరీరమంతయు ఆందోళన కరముగా, అస్వస్థతగా ఉంటుంది. సరిగా ఇదే విధముగా నా మిత్రులందరు సౌకర్యవంతముగా, క్షేమముగా ఉండాలని అన్ని వేళల, అన్ని సమయాలలో ఆలోచిస్తూ, విచారిస్తూ ఉంటాను. ఈ సానుభూతి ఈ అవేధన ఏదేని బాధతో గాని, కల్పితముగా గాని చూపడం లేదు. కేవలం ఒక తల్లి, తనకు ఎంత మంది పిల్లలు ఉన్నను తన పిల్లలందరు సౌకర్యంగా, క్షేమముగా ఉండాలని కోరుకుంటుందో అదే విధముగా నేను కేవలం అల్లాహ్ తాలా ప్రీతి కొరకు ఈ బాధను, ఆవేధనను నా మిత్రుల కొరకు నా హృదయంలో అనుభవిస్తున్నాను. వారి పట్ల గల ఈ సానుభూతి ఎంత ఆందోళన కరముగా ఉండుననగా, నా మిత్రులలో ఎవరైన ఒకరు తాను ఏదేని బాధలో చిక్కుకున్నానని లేదా అనారోగ్యమునకు గురి అయ్యానని నాకు ఉత్తరము వ్రాసినచో నా మనసంత ఆవేధన చెందుతూ, భయాన్ని కల్గిస్తుంది. అలా ఆవేధన తోడవుతుంది. క్రమేణా సభ్యుల సంఖ్య పెరిగిన కొలది, ఆవేధన కూడ పెరుగుతుపోతుంది. అప్పుడు ఏ సమయం కూడ నన్ను ఆవేధన, బాధ లేకుండా వదిలివేయదు. ఎందుకనగా ఇంత మంది సభ్యులలో ఎవరో ఒకరు, ఏదో ఒక రకమైన తీవ్ర ఇబ్బందికి గురి అయ్యి ఉంటారు. ఈ విషయం తెలిసినప్పుడు మనస్సు మనస్సులో ఉండకుండా, కలత చెందుతూ విచారణలోకి వెళ్ళిపోవును. ఎంత సమయం ఆవేధనలో గడుస్తుంది అనే విషయాన్ని నేను ఖచ్చితముగా చెప్పలేను. ఎందుకనగా కేవలం అల్లాహ్ తాలా ఉనికి కాకుండా మరే ఉనికి కూడ ఇలాంటి బాధ కరమైన , విచారణకరమైన అంశాల నుండి విముక్తి కల్గించలేదు. అందుకోసమే నేను ఎల్లప్పుడు దుఆలలో నిమగ్నమై ఉంటాను. దుఆలలో అన్నింటి కన్న ముందు నా మిత్రులను అన్ని రకాల బాధల నుండి, ఆపదల నుండి కాపాడమని దుఆ చేయుదును. ఎందుకనగా వారి సమస్యలే నన్ను బాధలలోకి, ఆవేధనలోకి నెట్టి వేస్తుంటాయి. ఏ వ్యక్తికైన, బాధ కల్గినప్పుడు, సమస్య వచ్చినప్పుడు సామూహిక దృకోణంతో అందరి కోసం దుఆ చేయడం జరుగుతుంది. ఫలితముగా అల్లాహ్ తాలా వారికి ఆయా సమస్యల నుండి విముక్తి చేకూర్చును. అల్లాహ్ తాలాతో దుఆ చేయాలనే ఉత్సాహము, తొందర పాటు తనం అధికముగా ఉంటుంది. దుఆలు ఆమోదించబడుతాయని ఎంతో సమ్మకం ఏర్పడుతుంది.

**(మల్ఫూజాత్ సంపుటి 1 పుట 66, ముద్రణ 2003).**

ఒక హదీస్‌లో ఇలా ఒక ఉల్లేఖనం గలదు. ప్రళయ దినమున అల్లాహ్ తాలా తన కొందరు దాసులతో " మీరు చాలా గౌరవప్రదనీయులు, మీ పట్ల నేను చాలా సంతోషంగా ఉన్నాను. ఎందుకనగా నేను చాలా ఆకలితో ఉండగా నీవు నాకు భోజనం వడ్డించావు, నేను నగ్నంగా ఉండగా, నాకు నీవు దుస్తువులు ఇచ్చావు. నేను దప్పికతో ఉండగా, నాకు నీవు దాహం తీర్చావు . నేను అనారోగ్యముతో ఉండగా నన్ను పరామర్శించావు" అని హర్షం వ్యక్తం చేయగా, ఆ దాసుడు ఓ అల్లాహ్ ! నీవు చాలా పవిత్రుడవు. నీవు ఆయా పరిస్థితులలో ఎప్పుడు ఉన్నావు?, మేము నీకు ఎలా సపరిచర్యలు చేశాము అని విన్నవించుకోగా, అప్పుడు అల్లాహ్ తాలా ఇట్లనును: నా ఫలాన దాసుడు ఆయా స్థితులలో ఉండగా నీవు వారి పట్ల ఈ విధముగా వ్యవహరించావు. కావున ఆ వ్యవహారము నాతో వ్యవహరించినట్లు అవుతుంది. ఆ తరవాత మరొక సమాజం వచ్చును. వారితో అల్లాహ్‌తాలా ఈ విధముగా అనును. మీరు నాపట్ల దురుసుగా వ్యవహరించారు. నేను ఆకలితో ఉండగా, మీరు నాకు భోజనం వడ్డించలేదు. నేను దాహంగా ఉండగా, మీరు నీళ్ళు త్రాగించలేదు. నేను నగ్నంగా ఉండగా మీరు నాకు దుస్తువులు ఇవ్వలేదు. నేను అనారోగ్యముగా ఉండగా మీరు నన్ను పరామర్శించుటకు రాలేదు. అప్పుడు ఆ వర్గము వారు ఓ అల్లాహ్! నీవు ఇలాంటి విషయాలకు అతీతుడవు. నీవు అలాంటి పరిస్థితులలో ఎప్పుడు ఉన్నావు? మేము ఎప్పుడు నీతో ఇలా దురుసుగా ప్రవర్తించాము. అందుకు అల్లాహ్ తాలా ఫలాన నా దాసుడు ఆయా స్థితులలో ఉండెను. కాని నీవు అతని పట్ల ఎలాంటి సానుభూతిని, సత్ప్రవర్తనను చూపలేదు. కావున నీవు నా పట్ల కూడ దురుసుగా వ్యవహరించిన వాడవైనావు.

**(మల్ఫూజాత్ సంపుటి 4, పుట 438, ముద్రణ 2003)**

# జుమా ప్రసంగము

నిన్న మార్చి 23వ తేది. జమాఅత్‌లో ఈ రోజునకు చాలా ప్రాముఖ్యత గలదు. ఎందుకనగా హజ్రత్ మిర్జా గులాం అహ్మద్ ఖాదియాని అలైహిస్సలాం ఈ రోజునే అధికారికముగా బైఅత్ ద్వారా జమాఅత్‌ను స్థాపించిరి. అంతేగాకా ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం తెలిపిన మసీహ్ మౌవూద్, మహ్ది మౌవూద్‌ను నేనే అని వారు ఆ సందర్భమును పురస్కరించుకొని ప్రకటించుకొనిరి.

ఈ స్థానము, ఈ గౌరవము కేవలం ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లంను అనుసరించడం మరియు అభిమానించడం వలనే నాకు లభించినది. అందుకే నేను ప్రపంచీయులందరికి నిచ్చు సందేశమేమనగా, ఆ ప్రవక్తను అభిమానించుము, వారిని అనుసరించుము, ఫలితముగా దైవంతో అనుబంధము ఏర్పడును మరియు స్వచ్ఛమైన దైవ ఏకత్వ ఆరాధకులగుదురు. ”

ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం ఈ స్థాయిని, వారితో గల ప్రేమను వారు (అ) సదా బహిర్గత పర్చేవారు. ఈ ప్రేమను, వారి (స) స్థాయిని సదా గుర్తుంచుకోవలెనని వారు (అ) తమ అనుచరులకు కూడ నొక్కి చెప్పిరి. అహ్మదీయులు హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం స్థాయి కంటే ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం స్థాయిని తగ్గిస్తారని ఆరోపణలు చేయువారు క్రూరులు.

“తన కంటూ సర్వ శక్తిమంతుడైన దేవుడు ఒకడున్నాడని ఇంత వరకు తెలియని వాడేంతో దురదృష్టవంతుడు. మన దేవుడే మన స్వర్గము. మన అభిరుచులన్నియు మన దేవునిలోనే యున్నాయి. ఎందుకనగా మేము అతన్ని చూసాము. అతనిలో గల ప్రతి సౌందర్యమును వీక్షించాము. ఈ నిధి ప్రాణమునిచ్చి తీసుకోదలచినను తీసుకోదగినదే. సర్వమును కోల్పోయి కొనుగోలు చేయవలసి వచ్చినను ఈ వజ్రము కొనదగినది. ఓ అభాగ్యులారా! ఈ చెలిమ వైపు పరుగెత్తుము. ఇది మీ దాహమును తీర్చును. ఇది మిమ్ములను రక్షించు జీవిత చెలిమ. నేనేమి చేయగలను? ఈ శుభవార్తను ఎలా హృదయాలలో నాటగలను, మీ కంటూ ఒక దేవుడు ఉన్నాడు అని ప్రజలు వినుటకు నేను ఏ విధముగా సాటింపు చేయవలెను? వినుటకై ప్రజల చెవులు తెరుచుకొనుటకు నేనే ఔషదముతో చికిత్స చేయగలను.”

“ హజ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం గౌరవంపై వ్యతిరేకులు చేయు హేళనల వలన నా హృదయమునకు కల్గినంత బాధ మరే విషయములో కూడ నన్ను ఇంతగా బాధ పెట్టలేదు. హజ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లంనకు వ్యతిరేకముగా వారి హృదయ విషాధకర మాటలు, వారి దూషణలు, శపనార్థముల వలన నా హృదయము చాలా గాయమైనది. దేవునిపై ప్రమాణము! ఒకవేళ నా సంతాన మంతయు, నా సంతానపు సంతానము కూడ, నా మిత్రులందరు, నా సహాయకులందరు నా కన్నుల ముందే హతమార్చబడినను, నా కాళ్లు, చేతులు నరికి వేయబడినను, అంతేగాకా నా కను పాపలను తీసి పారవేసినను, నేను నా ఆశయాలన్నింటి నుండి దూరం చేయబడినను, నేను నా సంతోషములన్నింటిని, నా సౌకర్యములన్నింటి నుండి దూరం చేయబడినను ఈ విషయములన్ని ఆం హజ్రత్ సల్లలాహు అలైహి వసల్లంపై చేయు అపవిత్ర దాడుల కన్న ఎక్కువగా నన్ను బాధించలేవు.

మసీహ్ హస్తముల ద్వారా అల్లాహ్ తాలా విత్తింప జేసిన విత్తనాలు అల్లాహ్ కృపానుసారముగానే పెరుగుచున్నవి. వ్యాపించుచున్నవి. దీని సశ్యశ్యామల కొమ్మలుగా మనము మారదలచినచో అల్లాహ్ తాలతో ప్రేమ, ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లంతో ప్రేమ, తమ కర్మలను ప్రజల పట్ల ఆప్యాయత, కరుణ మన ప్రతి చర్యలో కనిపించునట్లుగా చేసుకోవలెను. అల్లాహ్ తాలా మనందరికి ఈ అవకాశమును కల్గించును గాకా! (ఆమీన్)

**సయ్యిద్నా అమీరుల్ మోమినీన్ హజ్రత్ మిర్జా మస్రూర్ అహ్మద్ ఖలీఫతుల్ మసీహుల్ ఖామిస్ అయ్యదహుల్లాహు తఆలా బినస్రిహిల్ అజీజ్ క్రీ.శ. 24 మార్చి 2017 (24 షహాదత్ 1396 హి.ష) తేదీన మస్జిద్ బైతుల్ ఫుతూహ్, లండన్‌లో ప్రసంగించిన ఖుత్బా జుమా.**

أَشْهَدُ أَنْ لَّا إِلٰهَ إِلَّا اللّٰهُ وَحْدَهٗ لَا شَرِيْكَ لَهٗ وَأَشْهَدُ أَنَّ مُحَمَّدًا عَبْدُهٗ وَرَسُوْلُهٗ
أَمَّا بَعْدُ فَأَعُوْذُ بِاللّٰهِ مِنَ الشَّيْطٰنِ الرَّجِيْمِ ۔ بِسْمِ اللّٰهِ الرَّحْمٰنِ الرَّحِيْمِ
اَلْحَمْدُ لِلّٰهِ رَبِّ الْعٰلَمِيْنَ ۔ اَلرَّحْمٰنِ الرَّحِيْمِ ۔ مٰلِكِ يَوْمِ الدِّيْنِ ۔
إِيَّاكَ نَعْبُدُ وَإِيَّاكَ نَسْتَعِيْنُ ۔ اِهْدِنَا الصِّرَاطَ الْمُسْتَقِيْمَ ۔
صِرَاطَ الَّذِيْنَ أَنْعَمْتَ عَلَيْهِمْ غَيْرِ الْمَغْضُوْبِ عَلَيْهِمْ وَلَا الضَّآلِّيْنَ ۔

నిన్న మార్చి 23వ తేది. జమాఅత్‌లో ఈ రోజునకు చాలా ప్రాముఖ్యత గలదు. ఎందుకనగా హజ్రత్ మిర్జా గులాం అహ్మద్ ఖాదియాని అలైహిస్సలాం ఈ రోజునే అధికారికముగా బైఅత్ ద్వారా జమాఅత్‌ను స్థాపించిరి. అంతేగాకా ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం తెలిపిన మసీహ్ మౌవూద్, మహ్ది మౌవూద్‌ను నేనే అని వారు ఆ సందర్భమును పురస్కరించుకొని ప్రకటించుకొనిరి. తమ అవతరణ లక్ష్యమును గూర్చి తెల్పుచూ వారిట్లనిరి: “దైవ ఏకత్వమును స్థాపించి, ప్రజల హృదయాలలో దైవ ప్రేమను కల్పించుటకు నేను అవతరించాను.”

మరల వారిట్లనిరి: “ భూతలంపై నివసించుచున్న వివిధ ప్రజలను వారు ఐరోపా లేదా ఆసియాకు చెందిన వారైనను సత్య స్వభావమును గల వారిని దైవ ఏకత్వము వైపు ఆకర్షించి, తన దాసులను ఏకైక ధర్మములో చేర్చాలని అల్లాహ్ తాలా ఆశించెను. ఇదే దేవుని లక్ష్యము, దీనిని పూర్తి చేయుటకే నేను ఈ ప్రపంచములో అవతరించాను. కావున మీరు మృదు స్వభావంతో, సద్గుణాలతో, దుఆలతో పట్టుదలతో ఈ లక్ష్యమును నెరవేర్చుటకు ప్రయత్నించుము.’

( అల్ వసియ్యత్ సంచిక, రూహాని ఖజాయిన్ సంపుటి 20, పుట 306-307)

మరొక సందర్భమున వారిట్లనిరి: “ఈ స్థానము, ఈ గౌరవము కేవలం ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లంను అనుసరించడం మరియు అభిమానించడం వల్లనే నాకు లభించినది. అందుకే నేను ప్రపంచీయులందరికి నిచ్చు సందేశమేమనగా, ఆ ప్రవక్తను అభిమానించుము, వారిని అనుసరించుము, ఫలితముగా దైవంతో అనుబంధము ఏర్పడును మరియు స్వచ్ఛమైన దైవ ఏకత్వ ఆరాధకులగుదురు. ”

మరల వారిట్లు తెల్పిరి: “ఆదమ్ సంతానానికి ముహమ్మద్ రసూలుల్లాహ్ తప్ప మరే సందేశహరుడు, సిఫారిసు చేయువాడు లేడు. కనుక ఆ మహా గొప్ప ప్రవక్త పట్ల స్వచ్ఛమైన ప్రేమను కనబర్చుటకు ప్రయత్నించుము. ఇతరులెవరికి అతనిపై ఎలాంటి ఆధిక్యతను కల్పించకుము, ఫలితముగా మీరు దైవ సన్నిధిలో మోక్ష పరులుగా వ్రాయబడుదురు. గుర్తుంచుకోవలసిన విషయమేమనగా, మోక్షమనగా కేవలం మరణించిన తరువాత లభించునదే కాదు, వాస్తవానికి మోక్షం

అనగా ఈ ప్రపంచములోనే తన తేజస్సును బహిర్గతమొనర్చునది. మోక్షపరులెవరు?. దేవుడు నిజమని, అతని మరియు అతని ప్రాణులందరికి మధ్యవర్తి ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం అని, ఆకాశము క్రింద అతనికి సమానులైన ప్రవక్త మరొకరు లేరని, ఖుర్ఆన్ కు సాటిగా మరొక గ్రంథము లేదని, ఈ పవిత్ర ప్రవక్త తప్ప మరొకరికి శాశ్వత జీవితము ప్రసాదించుటకు అల్లాహ్ తాలా ఇష్టపడలేదని విశ్వించూ వారే మోక్షము పొందిన వారు.

( కిష్తియే నూహ్, రూహాని ఖజాయిన్ సంపుటి 19, పుట 13-14)

ఆంహజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం ఈ స్థాయిని, వారితో గల ప్రేమను వారు (అ) సదా బహిర్గత పర్చేవారు. ఈ ప్రేమను, వారి (స) స్థాయిని సదా గుర్తుంచుకోవలెనని వారు (అ) తమ అనుచరులకు కూడ నొక్కి చెప్పిరి. అహ్మదీయులు హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం స్థాయి కంటే ఆంహజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం స్థాయిని తగ్గిస్తారని ఆరోపణలు చేయువారు క్రూరులు. నేడు అల్ జజీరాలో కూడ అహ్మదీయులపై ఈ ఆరోపణలు చేయబడుచున్నవి. ఇలాంటి ఆరోపణలను అహ్మదీయులకు అంటగట్టుచూ వారిని కారాగారాలలో బంధిస్తున్నారు. తుదకు వారు స్త్రీలపై కూడ ఆరోపణలు చేయుచూ వారిపై కూడ వాజ్యములు మోపుచున్నారు. పాలు త్రాపించు పసిపిల్లల తల్లులను కూడ ఎన్నో గంటల దూరం ప్రయాణాలు చేయించి, ఇతర పట్టణాలకు తీసుకవెళ్లి అసత్య వాజ్యములు మోపుచూ వారిని కారాగారములలో బంధిస్తున్నారు. అయినా కూడ అచటి అహ్మదీయ స్త్రీలు, మేము హజ్రత్ మసీహ్ మౌవూద్ (అ) ను విశ్వసించాము. వారిని విశ్వసించిన తరువాతయే మాకు నిజమైన దైవ ఏకత్వము, ఆంహజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం స్థాయి, గౌరవము తెలిసినది. వారి (స) పట్ల స్వచ్ఛమైన ప్రేమాభిమానాలు కల్గినాయి, అలాంటప్పుడు మేమేలా మా విశ్వాసమును వీడగలమని నాకు లేఖలు వ్రాయుచున్నారు.

ఏ విధముగానైతే మనము అల్లాహ్ తాలాతో ఈ అహ్మదీయుల కొరకు సౌలభ్యములను కల్పించాలని దుఆ చేయుచున్నామో, అదే విధముగా అల్లాహ్ తాలా వాగ్దానము మేరకు దైవ ఏకత్వ స్థాపన, ఇస్లాం పునర్ వైభవము కొరకు వచ్చిన ఆంహజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం నిజమైన ప్రేమికున్ని విశ్వసించే అనుగ్రహము ముసల్మానులకు కల్పించాలని అల్లాహ్ తాలాతో దుఆ చేయవలెను. అల్లాహ్ తాలాతో తనకు గల ప్రేమ, దైవ ఏకత్వ స్థాపన కొరకు వారి(అ)లో గల తపన వారి పదాలలో మనకు లభించును.

వారు (అ) అల్లాహ్ తాలాతో ఇట్లనిరి: " పక్షి తన గూటికి ఎగురుకుంటూ వచ్చినట్లు ఎంతో నమ్మకంతో నా ఆత్మ నీవైపు ఎగురుకుంటూ వస్తున్నది. కాని నా ఈ ప్రయాణం నా కొరకు కాకుండా, నా గౌరవం కొరకు కాకుండా ప్రజలు నిన్ను గుర్తించుటకు, నీ పవిత్రమైన మార్గములను అనుసరించుట కొరకు మాత్రమే. అంతేగాకా నీవు పంపిన వానిని తిరస్కరించి సన్మార్గాము నుండి దూరము కాకూడదనే నేను నీ శక్తిని సంకేతములను తిలకించదలచితిని. నీవే నన్ను పంపినావని నేను సాక్ష్యమిస్తున్నాను. నన్ను బలపర్చుటకు అనేక రకాలైన అతి పెద్ద సంకేతాలను కూడ బహిర్గత మొనర్చినావు. తుదకు రమజాన్ మాసంలో భవిష్యవాణి ప్రకారం గ్రహణం పట్టాలని సూర్య చంద్రాదులను కూడ ఆజ్ఞాపించినావు......... నీవే నా దేవుడవని నేను గుర్తెరిగితిని. అందుకే పసివాడు తల్లిని చూసి మురిసిపడినట్లు నీ నామముతో నా ఆత్మ ఎగిసిపడుతుంది. కాని అధికులు నన్ను గుర్తు పట్టలేదు. నన్ను స్వీకరించలేదు. "

(తర్యాకుల్ ఖులూబ్, రూహాని ఖజాయిన్ సంపుటి 15, పుట 511)

ఈ విషయంలో వారికి అల్లాహ్ తాలాతో ప్రేమ గలదని, అతని గొప్పతనమును స్థాపించుటకు గల తపన తెలియడంతో పాటు మానవత్వమును రక్షించుటకు గల అతి వ్యాకులత కూడ కనిపించును. అలా ఎందుకు కాదు. వారే కదా ఈ కాలంలో ఆంహజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం దాసత్వంలో దేవుని ప్రేమను ప్రజల హృదయాలలో స్థిర పర్చుటకు, కేవలం ప్రజల హృదయాలలో స్థిర పర్చడమే కాకుండా స్వయముగా అల్లాహ్ తాలా ప్రేమలో లీనమైపోయారు. అల్లాహ్ తాలా యొక్క ప్రేమ నిప్పు రవ్వలను ఇతరుల హృదయాలలో స్థిరపర్చాలని వారికెంతో తపన యుండేను. దీని గురించి వారిట్లు తెల్పిరి:

"తన కంటూ సర్వ శక్తిమంతుడైన దేవుడు ఒకడున్నాడని ఇంత వరకు తెలియని వాడెంతో దురదృష్టవంతుడు. మన దేవుడే మన స్వర్గము. మన అభిరుచులన్నియు మన దేవునిలోనే యున్నాయి. ఎందుకనగా మేము అతన్ని చూసాము. అతనిలో గల ప్రతి సౌందర్యమును వీక్షించాము. ఈ నిధి ప్రాణమునిచ్చి తీసుకోదలచినను తీసుకోదగినదే. సర్వమును కోల్పోయి కొనుగోలు చేయవలసి వచ్చినను ఈ వజ్రము కొనదగినది. ఓ అభాగ్యులారా! ఈ చెలిమ వైపు పరుగెత్తుము. ఇది మీ దాహమును తీర్చును. ఇది మిమ్ములను రక్షించు జీవిత చెలిమ. నేనేమి చేయగలను? ఈ శుభవార్తను ఎలా హృదయాలలో నాటగలను, మీ కంటూ ఒక దేవుడు ఉన్నాడని ప్రజలు వినుటకు నేను ఏ విధముగా సాటింపు చేయవలెను? వినుటకై ప్రజల చెవులు తెరుచుకొనుటకు నేనే ఔషదముతో చికిత్స చేయగలను."

( కిష్తియే నూహ్ , రూహాని ఖజాయిన్ సంపుటి 19, పుట 21-22)

ఈ పదజాలంలో ఎంత బాధ గలదు?. వాస్తవానికి ప్రతి పదములో బాధాతప్త కోణములు అనేకములు గలవు. ప్రతి పదమునకు అనేక మడతలు గలవు. ప్రతి మడతలో బాధ గలదు. వీటి లోతులోకి ప్రతి ఒక్కరు తమ తమ అవగాహన, వివేకము ప్రకారము వెళ్లవచ్చును. కాని ఎవరైనా కూడ తన శక్తి, సామర్థ్యాలకు అనుగుణముగా ఆ లోతును అవగాహన చేసుకొనుటకు ప్రయత్నించినచో వారు తప్పకుండా ఆధ్యాత్మికతలో అసాధరణమైన ఉన్నత స్థాయిని, అభివృద్ధిని సాధించగల వారగుదురు. మరల దైవారాధన, దైవ ప్రేమను గూర్చి ఉపదేశిస్తూ వారిట్లనిరి:

" మీరు దేవుని వారలైనచో నిశ్చయముగా దేవుడు మీ వాడగును. మీరు నిద్రిస్తున్న సమయమున దేవుడు మీకు రక్షణగా యుండును. శత్రువు పట్ల మీ జ్ఞానం లేకున్నను అతడు కనిపెట్టుకొని యుండును. పైగా శత్రువు ప్రణాళికను విచ్ఛిన్నం చేయును. మీ దేవునిలో ఎన్నెన్ని శక్తులు గలవో మీకింకా తెలియదు. ఒకవేళ మీకు తెలసినచో మీరు ప్రపంచము కొరకు తీవ్రముగా బాధ పడే రోజు ఎన్నడు రాదు. ఒక వ్యక్తి వద్ద ఒక నిధి ఉన్నప్పుడు అందులో నుండి ఒక పైసా ఖర్చు అయినచో అతడు బాధ పడునా? బాధతో రోదిస్తూ తనను తాను నాశనం చేసుకొనునా?, ఒకవేళ మీకు ఆ నిధిని గూర్చి తెలసినచో అనగా దేవుడే మీ అవసరములన్నియు తీర్చుటకు ఎల్లవేళల సిద్ధముగా యున్నాడని తెలసిన తరువాత ప్రపంచం కోసం నీవు ఎందుకు దిగులు చెందుతావు?. దేవుడు ఎంతో విలువైన సంపద. ఆ సంపదను గౌరవించడం నేర్చుకొనుము. నీ ప్రతి అడుగులో అతడు నీకు సహాయమును అందించును. అతని అనుగ్రహం లేనిచో నీ ఉనికియే శూన్యం. నీ ప్రాయసములు, నీ ఆలోచనలు అన్నియు వ్యర్థమే. ...ఇతర జాతులను అనుసరించకుము. అవి కేవలం బాహ్య సామాగ్రిపై ఆధారపడి యున్నవి. ఏ విధముగానైతే పాము మట్టిపై ఆధారపడునో, వారు కూడ బాహ్య సాధనాలపై ఆధారపడి యున్నారు. ఏ విధముగానైతే గ్రద్దలు, కుక్కలు మృత జీవులను భక్షించునో అదే విధముగా వారు కూడ మృత మాంసంను భక్షించుటను ప్రారంభించిరి. వారు దేవుని నుండి చాలా దూరం వెళ్ళిరి. ......"

మరల వారిట్లనిరి: " చివరి క్షణం వరకు సాధనాలను వినియోగించకూడదని నేను నివారించడం లేదు. నేను కేవలం ఇతర జాతుల వలే బాహ్య సాధనాలపైనే పూర్తిగా ఆధారపడుచూ దేవుడిని విస్మరించు టను వ్యతిరేకిస్తున్నాను. ఎందుకనగా బాహ్య సాధనాలను కూడ అతడే సృష్టించాడు. ఒకవేళ మీకు కన్నులు ఉన్నచో ప్రపంచమంతట దేవుడే కనిపించును. ఇతరాత్రమంతయు శూన్యమని తెలియును. "

(కిష్తియే నూహ్, రూహాని ఖజాయిన్ సంపుటి 19, పుట 21-22)

ఈ విధమైన సంబంధమును మనము దేవునితో పొందవలెనని, ఆ అనుబంధమును స్థాపించుకోవలెనని తమను విశ్వసించేవారు ఈ ప్రామాణికాన్ని పొందవలెనని వారు ఆశించేవారు.

నేను ముందుగానే తెల్పినట్లు ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం అనుసరణ, వారితో గల ప్రేమాను రాగము వలన దైవ ఏకత్వ స్థాపన, ఇస్లాం పునరుజ్జీవ కార్యము వారికి లభించినది. ఈ ప్రేమాను రాగ దృశ్యములు మనకు వారి జీవితములో ఎంతగానో కనిపించును. ఇందుకు అనేక సంఘటనలు మనకు వారి జీవితంలో కనిపించును. కొన్ని ఉదాహరణలు ఇక్కడ ప్రస్తావించెదను.

ఒక ఉల్లేఖనను ఒక ఉల్లేకుడు ఈ విధముగా తెలుపెను: ఒకానొక సందర్భమున వారు (అ) ఒంటరిగానే మస్జిద్ ముబారక్‌లో పచార్లు చేయుచుండిరి. లోలోన ఏదో రాగం తీస్తుండిరి. దాంతో పాటు వారి కన్నుల వెంట కన్నీరు కారుచుండెను. అప్పుడు ఆ వ్యక్తి మీరు ఏ విషయంలో బాధ పడుతున్నారని ప్రశ్నించగా, ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం పరమపదించిన సమయంలో హజ్రత్ హస్సాన్ బిన్ సాబిత్ (ర) పలికిన ఈ పద్యమును చదువుచున్నాను.

"నీవే నా కనులకు కనుపాపవు, నీ లోటుతో అవి గ్రుడ్డివైనవి. నీ మరణం తదుపరి ఏవరైన మరణించని, నీ మరణం గూర్చియే నాకు భయం యుండేది."

హజ్రత్ మసీహ్ మౌవూద్ (అ) ఇట్లనిరి: "నేను ఈ పంక్తిని చదువుచున్నప్పుడు నా నోటి నుండి ఈ పదములు వెలువడినచో ఎంత బాగుండేదనే ఆలోచన నాకు కల్గినది. " ఈ పంక్తిని చదువుచున్నప్పుడు వారి కన్నుల వెంట నీరు రావడంను చూసినచో వారి హృదయంలో హుజూర్ (స) పై ఎంత ప్రేమ ఉన్నదో అర్థం చేసుకోవచ్చును. కావున నవూజ్ బిల్లాహ్ వారు (అ) తనను తాను ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం కన్న ఉన్నతముగా భావించుకున్నారని వారి(అ) పై నిందలు వేయువారు, వారికి హజ్రత్ (స) పట్ల గల ప్రేమానురాగాల ఉన్నత స్థాయి వరకు ఏ విధముగా చేరుకోగలరు.

హజ్రత్ మిర్జా బషీర్ అహ్మద్ (ర) గారు వారి (అ) అభిమాన స్థాయిని ఎంత హృదయ విషాదకరముగా చిత్రీకరించిరి. అన్ని రకాల కష్టాలను, ఇబ్బందులను ఎదుర్కొన్న వ్యక్తి, అతనిపై వ్యతిరేకతతో కూడుకున్న ఎన్నో తూఫానులు వచ్చినను, అన్ని రకాల కష్టాలను అధిగమించినను, వారిపై హత్యారోపణ మోపబడినను, సమీపుల, బంధువుల, మిత్రుల మరణంను చూసిన కాని అనుక్షణం వారికి సమీపంలో ఉన్న వారి అనుచరులు ఏనాడు కూడ వారి ముఖంపై ఎలాంటి ఆందోళన ఛాయలను చూడలేదు. కాని రసూలుల్లాహ్ ప్రేమలో మాత్రం వారి కన్నులు సెలయేరులు ప్రవహించడంను మాత్రం వారు చూసేవారు.

( సేకరణ: సీరతే తయ్యిబా హజ్రత్ మిర్జా బషీర్ అహ్మద్ గారు పుట 28-30)

ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం పట్ల వారికి గల ప్రేమాభిమానాల ఉదాహరణలు మనకు వారి రచనలలో, ఉపదేశాలలో అనేకముగా లభించును. ఒకచోట ఇస్లాంకు వ్యతిరేకముగా, ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం గారిని హేళన చేయువారి మాటలను వినగా వారి హృదయంలో కల్గిన భావాలను తెల్పుచూ వారు ఇట్లు వ్రాసిరి: " హజ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం గౌరవంపై వ్యతిరేకులు చేయు హేళనల వలన నా హృదయమునకు కల్గినంత బాధ మరే విషయములో కూడ నన్ను ఇంతగా బాధ పెట్టలేదు. హజ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లంనకు వ్యతిరేకముగా వారి హృదయ విషాధకర మాటలు, వారి దూషణలు, శపనార్థముల వలన నా హృదయము చాలా గాయపడింది. దేవునిపై ప్రమాణము! ఒకవేళ నా సంతాన మంతయు, నా సంతానము యొక్క సంతానము కూడ, నా మిత్రులందరు, నా సహాయకులందరు నా కన్నుల ముందే హతమార్చబడినను, నా కాళ్ళు, చేతులు నరికి వేయబడినను, అంతేగాకా నా కను పాపలను తీసి పారవేసినను, నేను నా ఆశయాలన్నింటి నుండి దూరం చేయబడినను, నేను నా సంతోషములన్నింటిని, నా సౌకర్యములన్నింటి నుండి దూరం చేయబడినను ఈ విషయములన్ని ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లంపై చేయు అపవిత్ర దాడుల కన్న ఎక్కువగా నన్ను బాధించలేవు. ఓ నా పరలోక ప్రభువా! నీవు మాపై నీ దయతో, సహాయ సహకారాలతో కూడిన దృష్టిని కురిపించుము. మమ్ము ఈ విపత్తు నుండి రక్షించుము.

( ఆయినా కమాలాతే ఇస్లాం , రూహాని ఖజాయిన్ సంపుటి 5, పుట 15)

ఇలాంటి భావాలను వ్యక్త పర్చు వ్యక్తి మరెవరైన ఉన్నారా?. ప్రేమాభిమానాలు గలవని ప్రకటనలు చేయు వారు అధికముగా యున్నారు. ప్రవక్తృత్వంను కాపాడు నామముతో, ఖత్మే నబువ్వత్ పేరుతో అల్లరులను సృష్టించువారు, హత్యలు చేస్తూ రక్తపాతంను ప్రవహించువారు అనేకులుగా లభించెదరు. కాని వారు ఏనాడైన ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం స్థాయిని ప్రపంచానికి తెల్పుటకు, ఇస్లాం మరియు పవిత్ర ఖుర్ఆన్ విశిష్టతలను ప్రపంచములో వ్యాపింపజేయుటకు ఏనాడైన కృషి చేసినారా?. వారి ప్రకటనలు కేవలం మాటల వరకే పరిమితం కాకుండా ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం పట్ల వారికి గల ప్రేమాభిమానాలు వారి హృదయం నుండి వారి ఆచరణల నుండి కూడ బహిర్గతమయ్యేవని వారితో అనుబంధము ఉన్నవారు, వారితో అనుబంధము లేనివారు కూడ వారిని గూర్చి సాక్ష్యమిచ్చేవారు. ఈ విషయాలన్ని వివరిస్తూ అమృతసర్ నుండి వెలువడే " వకీల్ " అనే ఒక అహ్మదియేతరుని పత్రిక వారు (అ) పరమ పదించిన తరువాత ఇట్లు ప్రచురించినది. " మిర్జా గారి పరలోక ప్రయాణం వలన వారిని అనుసరించే వారి సన్నిహితులకే గాకుండా వారితో కక్ష పెంచుకున్న వారు, ఇస్లాంను గూర్చి విశృత దృక్పథం గలవారు కూడ వారి ఒక గొప్ప నాయకుడు వారినుండి దూరమైనట్లు భావించుకోసాగిరి. అంతేగాకా ఇస్లాం వ్యతిరేక శక్తులకు భిన్నముగా నిలుస్తూ ఇస్లాం కోసం పోరాడు తత్వం కూడ వారితోనే ముగిసిపోయినది. " మరల ఇట్లు ప్రచురించెను: " మిర్జా గారి లేటరేచర్‌ల ఆవశ్యకత, ప్రాముఖ్యతలను అవి వాటి కర్తవ్యమును పూర్తి చేసి చూపిన తరువాత తప్పక స్వీకరించవలసి వస్తున్నది. ఇకపై రాబోవు కాలంలో ఇస్లాం వ్యతిరేకతను ఎదుర్కొనుటలో మనము మిర్జా గారి రచనల నుండి ప్రయోజనం పొందలేక పోవడమనేది అసాధ్యమే అవుతుంది. "

( సేకరణ: సీరత్ తయ్యిబా హజ్రత్ మిర్జా బషీర్ అహ్మద్ గారు పుట 45-46).

వారి రచనల నుండి ప్రయోజనం పొందకుండా మనము ఇస్లాం వ్యతిరేక శక్తులను ఎదుర్కొవడం అసాధ్యమగును.

ఇదంతయు వారు కేవలం ఇస్లాంను అల్లాహ్ తాలా యొక్క చివరి ధర్మము, మరియు సంపూర్ణమైన, పరిపూర్ణమైన ధర్మమని నిరూపించుట కొరకే చేసిరి. అంతేగాకా వారికి ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం పట్ల గల ప్రేమాభిమానాలు వారి అధికారమును ప్రపంచము స్వీకరించునట్లు చేయుటకై చేసిరి. అత్యున్నత స్థానము కేవలం వారిదేనని ప్రపంచమునకు తెలియజేయుటకై వారు ఈ కార్యమును చేసి చూపిరి. అంతేగాక ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం గారి ధర్మము వంటింది మరొకటి లేదని ప్రపంచములో గల ధర్మములన్నింటిపై బహిర్గతమొనర్చిరి.

ఆరోపణలు చేయువారు వారికి ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం పట్ల గల ప్రేమాభిమానాల ఉదాహరణలను చదువవలెను. వాటిని అర్థం చేసుకొనుటకు ప్రయత్నించవలెను. లేనిచో ఆరోపణలు చేయడం కేవలం మూర్ఖత్వానికి నిదర్శన మనబడును. వారు (అ) ఎల్లప్పుడు ఒక కృతజ్ఞత గల, ఉపకారం గల శిష్యుని వలే నాకు లభించిన ఈ స్థాయి కేవలం ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం గారి అనుగ్రహం వలన, వారి అనుసరణ వలనే లభించినదని ప్రకటించుకునే వారు. కావున ఈ విషయమును తెల్పుచూ వారొక చోట ఇట్లు తెల్పిరి: " నేను దేవునిపై ప్రమాణం చేసి చెబుతున్నాను. అతడు ఏ విధముగానైతే హజ్రత్ ఇబ్రహీం, ఇస్‌హాక్, ఇస్మాయీల్, యాకూబ్, మూసా, మరియు ఈసా ఇబ్నే మరియంతో సంభాషించెనో, ఆ తరువాత మన ప్రవక్త హజ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి

వసల్లంతో కూడ అదే విధముగా వారి కన్న గొప్పగా, విప్పృత స్థాయికి చెందిన సంభాషణలను కొనసాగించెను. అదే విధమైన సంభాషణలను కూడ నాతో కొనసాగించెను. కాని నాకు ఈ అదృష్టం కేవలం ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం గారిని అనుసరించడం వలనే లభించినది. ఒకవేళ నేను ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లంను అనుసరించనిచో, వారి సమాజంనకు చెందని వాడనైనచో నా కర్మలన్నియు ప్రపంచములో గల పర్వతములకు సమానముగా నిలిచినను నాకు ఈ సంభాషణల, సువార్త వాణుల అదృష్టం లభించేది కాదు. "

(తజల్లియాతే ఇలాహి, రూహాని ఖజాయిన్ సంపుటి 20, పుట 411-412)

ఈ విషయాలన్ని విన్న తరువాత కూడ ఎవరైతే హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాంపై ఆరోపణలు చేయుదురో వారు మూర్ఖులు, అవివేకులు, కలహాలు సృష్టించువారగదురు. అంతకు మించి వారిని ఏమి అనలేము. పెద్ద పెద్ద ధర్మ పండితులమని ప్రగల్భాలు పలుకే వారి వ్యవహారం నేడు దేవుని చేతులోనే యున్నది.

హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం అవతరణ ఉద్దేశము ఏకేశ్వరత్వంను స్థిరపర్చి, ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం గారి ఔనత్వమును, స్థాయిని ప్రపంచానికి తెలుపుచూ ప్రపంచీకులందరిని వారి (స) జెండా క్రింద ప్రోగు చేయడంతో పాటు, దేవుని హక్కులను, అతని దాసుల హక్కులను నెరవేర్చుతూ, అల్లాహ్ ప్రాణులపైన కరుణా ప్రభావమును కురిపించుతూ అందుకు అనుగుణముగా వారిని ఆచరించునట్లు చేయడం. అందుకే వారు తమ బైఅత్ ప్రతిజ్ఞలో ఈ విషయాలను రెండు నిబంధనలుగా ప్రత్యక్షముగానే పొందుపర్చిరి.

4వ నిబంధనలో వారు ఇట్లు తెల్పిరి: "సామాన్య ప్రజలను సాధారణముగా, ముసల్మానులను ప్రత్యేకముగా తమ స్వార్థ ప్రయోజనాల దృష్ట్యా ఎలాంటి ఇబ్బందులకు గురి చేయను. నా మాటలతో, నా చేతలతో, మరే విధముగా కూడ. "

మరల 9వ నిబంధనలో "సామాన్య ప్రజల సేవలో కేవలం దైవ ప్రీతి కొరకు నిమగ్నమౌతాము. సాధ్యమైనంత వరకు తమ శక్తి సామర్థ్యములను మానవ సేవా కార్యక్రమాలకు ఖర్చు చేయుదుము".

(ఇజాలే అవ్హాం, రూహాని ఖజాయిన్ సంపుటి 19, పుట 564)

ఆ విధముగా వారు ఇస్లామీయ బోధనలను గూర్చి వివరిస్తూ ఇలా తెల్పిరి: "ధర్మమునకు రెండే ముఖ్య శాఖలు గలవు. ఒకటి దేవున్ని ప్రేమించడం. రెండవది మానవులతో ఎంత ఉత్తమముగా వ్యవహరించ వలెననగా వారి బాధలను తమ బాధలుగా భావించవలెను. వారి కొరకు దుఆ చేయవలెను."

(నసీమే దావత్, రూహాని ఖజాయిన్ సంపుటి 19, పుట 464)

మరల వారిట్లు తెల్పిరి: " ఇస్లాం బోధనల దృష్ట్యా ధర్మమునకు కేవలం రెండు శాఖలే గలవు. లేదా ఈ బోధనలు కేవలం రెండు ముఖ్య భాగాలకే పరిమితమైనవని చెప్పుకోవచ్చును. ప్రథమము: దేవుడు ఒక్కడే అని గుర్తించాలి. ఏ విధముగానైతే నేడు కూడ అతడు ఒక్కడిగానే ఉన్నడో, అతనినే ప్రేమించాలి. అనుచరణకు, ప్రేమకు గల నిబంధనల ప్రకారం అతని స్వచ్ఛమైన ప్రేమలో తన ఉనికిని పూర్తిగా అంకితం చేసుకోవడం. రెండవది: తమ శక్తి సామర్థ్యములు ఉన్నంత వరకు అతని భక్తుల, దాసుల సేవలో నిమగ్నం కావడం. మరియు రా రాజుల నుండి సామాన్య ప్రజల వరకు ఉపకారం చేసిన వారికి కృతజ్ఞతలతో, ఉపకారమునకు పరోపకారములతో సహాయము చేయడం. "

( తోహఫ ఖైసరియా, రూహాని ఖజాయిన్ సంపుటి 12, పుట 281)

ఇవి ఇస్లాం బోధనలు. అల్లాహ్ తాలాను ప్రేమించిన తరువాత, అతని భక్తులతో ఉత్తమముగా వ్యవహరించ వలెను. లేదా ఇలానైన చెప్పవచ్చును. అనగా దేవునిపై గల భక్తి, అభిమానం వలన అతని దాసుల హక్కులను చెల్లించుట వైపు శ్రద్ధ కల్గుతుంది.

ఈ విషయంలో వారి ఆచరణలు, అలవాట్లు ఎలా ఉన్నాయో చూడండి. హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం గారి పరిస్థితి ఈ విషయంలో ఎలా ఉండేది? వారు ఏ విధముగా ఆచరించి చూపారు?. వీటిని గూర్చిన వివరణ ఇస్తూ వారు (అ) ఒకచోట ఇట్లు పలికిరి: " నేను ముస్లింలందరికి, క్రైస్తవులందరికి, హిందువులందరికి, ఆర్యులందరికి తెలుపునదేమనగా ప్రపంచములో నాకు శత్రువులు ఎవ్వరు లేరు. తల్లి తన పిల్లలను ప్రేమించినట్లుగా, అంతకు మించి నేను కూడ మానవులందరిని ప్రేమించెదను. సత్యము కనుమరుగు చేయు అసత్య సిద్ధాంతాలకు నేను శత్రువును. మానవుల పట్ల అభిమానం చూపడం నా ధర్మము. అబద్ధము, అన్యారాధన, దౌర్జన్యము, అన్ని రకాల చెడు కార్యక్రమాలు, అన్యాయము, దుర్గుణాలను వ్యతిరేకించడం నా కర్తవ్యం. "

( అర్బయీన్, రూహాని ఖజాయిన్ సంపుటి 17, పుట 344)

మరల వారు ఈ విషయమును విశదీకరిస్తూ మరోక చోట ఇట్లు తెల్పిరి: "ప్రతి వస్తువు తన స్వభావం రీత్య అట్టి స్వభావపు వస్తువునే ప్రేమిస్తుంది. చివరికి చీమలు కూడ ఒకవేళ స్వార్థం లేనిచో ఈ సిద్ధాంతమునే పాటించును. కావున ఏ వ్యక్తి ఇతరులను అల్లాహ్ వైపు ఆహ్వానించునో అతడు వారిని అందరికన్న అధికముగా ప్రేమించవలెను. అందుకే నేను అందరికన్న ఎక్కువగా మానవులను ప్రేమిస్తాను. కాని వారి దుశ్చర్యలు, అన్ని రకాల దౌర్జన్యాలు, మోసం, ద్రోహం ను వ్యతిరేకిస్తాను. కాని స్వభావ రీత్య నేను ఎవరికి శత్రువును కాదు. అందుకే నా చేతికి చిక్కిన స్వర్గంలో గల అన్ని రకాల అనుగ్రహాలకు, నిధులకు చెందిన తాళం చెవిని ఎంతో అభిమానంతో మానవులకు అందించాలని ఆశిస్తున్నాను. నాకు అనుగ్రహించబడిన నిధి వాస్తవానికి వజ్ర వైదుర్యాలు, వెండి బంగారములతో కూడినది. ఇందులో ఎలాంటి కల్తి లేదు. ఎంతో సునాయసంగా దీనిని సాధించు కోవచ్చును. ఆ పైసలు, రూపాయలు, వజ్ర వైఢుర్యాలపై చక్రవర్తి ముద్ర గలదు. అనగా ఆ ఆకాశ సాక్షాలు కేవలం నా వద్దనే గలవు. మరెవరి వద్ద లేవు. అన్ని ధర్మాలలో కేవలం ఇస్లాం ధర్మమే స్వచ్ఛమైనదని నాకు తెలుపబడినది. అంతేగాకా మార్గదర్శనాలన్నింటిలో పవిత్ర ఖుర్ఆన్ చూపిన మార్గదర్శనమే శ్రేష్టమైనదని, సంపూర్ణమైనదని, మానవ కల్పితాల నుండి పవిత్రమైనదని కూడ నాకు తెలుపబడినది. మరల ప్రవక్తలందరిలో సంపూర్ణ బోధనలు తీసుకవచ్చిన వారు, ఎంతో ఉన్నతమైన, పావనమైన, వివేకవంతమైన విద్యాబుద్ధులు నేర్పినవారు, తన జీవితం ద్వారా మానవ శక్తులను పరిపూర్ణము చేసి ఉత్తమ ఆదర్శవంతముగా నిలిచిన వారు కేవలం హజ్రత్ సయ్యద్నా వ మౌలానా ముహమ్మద్ ముస్తఫా సల్లల్లాహు అలైహి వసల్లం గారేనని నాకు అవగాహన కల్పించడమైనది. నేను అతని వైపు నుండే అవతరించబడిన మసీహ్ మౌవూద్, మహ్దియే మౌవూద్నని మరియు అంతర్గత, బహిర్గత విభేదాలను పరిష్కరించు వాడనని పవిత్రమైన, పావనమైన దైవ సువార్త వాణి ద్వారా నాకు తెలుపబడినది. నాకు పెట్టబడిన ఈ రెండు నామములు అనగా మసీహ్ మౌవూద్, మహ్దియే మౌవూద్ వీటిని కూడ రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం గారే నాకు నామకరణం చేసిరి. అల్లాహ్ తాలా కూడ తన సువార్త వాణిలో నన్ను ఈ నామముతోనే పిలువడం జరిగినది. అంతేగాకా నేటి కాలం కూడ నాకు ఈ నామమే సరైనదని సాక్ష్యమిచ్చినది. "

(అర్బయీన్ 1, రూహాని ఖజాయీన్ సంపుటి 17, పుట 345)

ఈ విషయాలను వారు కేవలం మాట వరసకే వ్రాయలేదు. దేవుని ప్రాణకోటి పట్ల అందరికన్న ఎక్కువ నాకే ప్రేమాభిమానాలు ఉన్నాయని వాగ్దానం చేయలేదు. ఇందుకు అనుగుణముగా వారి ఆచరణలకు చెందిన ఎన్నో ఉదాహరణలు మనకు వారి జీవితంలో కనిపిస్తూనే ఉంటాయి. ఒకవైపు వారు మసీహ్ మౌవూద్నని వాగ్దానం చేయగా, వారి వాగ్దానానికి నిదర్శనముగా అల్లాహ్ తాలా ప్రజల కోసం ఎన్నో నిదర్శనాలను బహిర్గతం చేసాడు. విపత్తు సృష్టించే నిదర్శనాలైనచో వారు ఎంతగానో కలత చెందేవారు. హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం గృహమునకు ప్రక్కనున్న గృహములోనే ఉండే మౌల్వీ అబ్దుల్ కరీం గారు ఇలా తెల్పిరి: ప్లేగ్ వ్యాధి సోకిన రోజులలో అనేకులు ఆ వ్యాధికి గురై మరణం పొందుచుండిరి. ఆ

సమయంలో హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం చేయుచున్న దుఆను విని మౌల్వీ అబ్దుల్ కరీం గారు ఆశ్చర్యచకితులైరి. మౌల్వీ గారిట్లు తెల్పిరి: ఆ దుఆలో వారు ఎంతో బాధతో, ఆవేదనతో దుఆ చేయుచుండిరి. ఆ దుఆను విన్న వారి కాలేయం కూడ కరిగి నీరులా ప్రవహించును. ఒక మహిళ ప్రసవ సమయంలో రోధించునట్లు హుజూర్ (అ) దైవ సన్నిధిలో రోధించసాగిరి. నేను ఎంతో శ్రద్ధతో ఆలకించగా ప్రజలను ప్లేగ్ వ్యాధి నుండి రక్షించమని, ఒకవేళ ప్రజలు ప్లేగ్ వ్యాధితో మరణించినచో నిన్ను ఎవరు ఆరాధించెదరని ఎంతో ఆవేదనతో దుఆ చేయుచుండిరి. "

(సేకరణ: సీరత్తయ్యిబా, హజ్రత్ మిర్జా బషీర్ అహ్మద్ గారు , పుట 54)

కావున ఒక్కసారి గమనించగలరు. భవిష్యవాణి ప్రకారం వ్యతిరేకులపై దేవుని శిక్ష పడుచున్న సమయంలో దానిని దూరం చేయమని దేవుని సన్నిధిలో దుఆ చేయుచున్నారు. ఆ శిక్ష దూరమైనచో వ్యతిరేకులు అధికముగా హేళన చేసేవారు. అంతేగాకా వారి భవిష్యవాణి కూడ బలహీనమైపోయేది. అయినా కూడ మానవజాతి పట్ల వారికి ఉన్న సానుభూతి వేటిని లెక్క చేయలేదు. వారిని ఈ శిక్ష నుండి రక్షించుము, వారు విశ్వసించుటకై మరొక మార్గమును చూపుమని దుఆ చేసేవారు. అంతేగాకా సానుభూతి చూపించ వలసిన సమయంలో వారు సానుభూతి చూపలేదని వారు శత్రువులు కూడా ఏనాడు తప్పుడు సాక్ష్యం ఇవ్వలేదు. ఇందుకు సంబంధించిన అనేక సంఘటనలు మనకు వారి జీవిత కాలంలో లభించును.

మినారతుల్ మసీహ్ నిర్మాణం చెపట్టుచున్న సమయంలో హిందువులు దీని వలన మా గృహాలకు రక్షణ లేకుండా పోతుందని అల్లరి చేస్తూ అడ్డుకోసాగిరి. అందుకు ప్రభుత్వం తరుపున ఒక న్యాయమూర్తి సమీక్షను నిర్వహించడం కోసం వచ్చిరి. హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం మీనారతుల్ మసీహ్‌ని గూర్చి పూర్తి నివేదికను సమర్పించిరి. ఇది కేవలం ఒక చిహ్నంగా మాత్రమే నిర్మించబడుచున్నది. కాంతినిచ్చుటకు దీనిపై వెలుగును ఏర్పాటు చేయబడును. ఈ ప్రాంతము వెలుగుతో నిండి యుండును. రక్షణ లేకుండా ఉండదు. ఒకవేళ వారి గృహాలకు రక్షణ లేనిచో మా గృహాలకు కూడ రక్షణ లేకుండా పోవును. రక్షణ లేకుండా పోవుననునది కేవలం పట్టుదల మాత్రమే. ఇవన్నియు కేవలం వ్యర్థ ప్రాయసాలు. ఆ న్యాయమూర్తితో పాటు ఒక హిందు వ్యక్తి లాలా మలామల్ కూడ ఉండెను. ఇతడు ఇక్కడే ఉంటాడు. మా పొరుగు వాడు. ఈ గ్రామానికి చెందిన వాడే, నేను ఎల్లప్పుడు పొరుగు వారితో, మానవ జాతితో సత్ప్రవర్తనగానే మెలిగాననే విషయం ఇతనికి కూడ తెలుసు. ఈ లాలా మలామల్ మీ వెంటనే ఉన్నాడు. మీరు అతనినే అడిగి చూడండి. ఏదేని సందర్భములో వారు నా సహాయంను అడిగినప్పుడు నేను వారికి సహాయం అందించకుండా ఉన్న సందర్భం ఏదైనా ఉన్నదా? లేకా నా నుండి వారికి ఏ విధమైన ప్రయోజనం చేరుతున్నదని తెలిసిన సమయంలో వారికి చేరు ప్రయోజనంలో ఏమైన తక్కువ ప్రయోజనం చేరినదా?. మరల వారినే అడగండి, నాకు నష్టము కల్గించే సమయం వారికి లభించినప్పుడు వారు నాకు నష్టము కల్గించకుండా ఏసమయంలోనైనా యున్నారా? వారు ఎల్లప్పుడు నాకు నష్టము కల్గించేవారు. నేను ఎల్లప్పుడు వారికి ప్రయోజనం చేకూర్చేవాడిని. ఆ సమయంలో లాలా మలామల్ న్యాయమూర్తితోనే ఉండిరి. కాని వారు హుజూర్ మాటలను ఖండించే ధైర్యం చేయలేక పోయిరి. పైగా సిగ్గుతో తల దించుకొనిరి.

(సేకరణ : సీరత్ తయ్యబా హజ్రత్ మిర్జా బషీర్ అహ్మద్ పుట 61-63)

హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం నష్టము కల్గించేవారికి కూడ ప్రయోజనం చేకూర్చేవారని తెలుపుటకు ఈ సంఘటణలే ఉదాహరణ. మౌల్వీ ముహమ్మద్ హుస్సేన్ బటాల్వీ హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాంను తీవ్ర స్థాయిలో వ్యతిరేకిస్తూ వారిపై అవిశ్వాసపు ఫత్వా జారి చేయించెను. పైగా వారిని నవూజ్ బిల్లాహ్ దజ్జాల్ మరియు మార్గభ్రష్టుడని కూడ ప్రకటించిరి. దేశమంతట వారికి వ్యతిరేకముగా వ్యతిరేకతను, శత్రుత్వమును సృష్టించెను. కాని వాజ్యములో న్యాయవాది అతని కుటుంబ విషయాలను గూర్చి ఎప్పుడు ప్రశ్నించ దలచిన కూడ వారు (అ) ఎంతో కఠినముగా నివారించేవారు. న్యాయవాది ఫజల్ దీన్ గారు అహ్మదీయేతరులు, వారు ఇట్లనేవారు. మిర్జా గారు చిత్రమైన వ్యక్తిత్వం గలవారు. చిత్రమైన సుగుణాలను కలవారు. ఒక వ్యక్తి వారి గౌరవంపైనే గాకుండా వారి ప్రాణముపై దాడి చేస్తాడు, అందుకు సమాధానంగా అతని సాక్ష్యమును బలహీన పర్చుటకు కొన్ని ప్రశ్నలు అడగదలచినచో నేను ఇలాంటి ప్రశ్నలు అడుగుటకు అనుమతించనని వారు (అ) వెంటనే అడ్డుకొనేవారు. ఈ ముహమ్మద్ హుస్సేన్ బటాల్వీని గూర్చియే హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ఒక అరబి పంక్తిలో ఇలా వ్రాసిరి.

అనగా నీవు ఆ అభిమాన వృక్షమును నీ చేతులతోనే నరికివేసావు. దేనినైతే నేను యవ్వనంలో నా హృదయంలో నాటుకున్నానో. అయినా కూడ నా హృదయం ఏ సమయంలో కూడ నీ పై ప్రేమను కురిపించుటలో పిసినారి తనంను చూపదు.

(సేకరణ: సీరత్ తయ్యబా హజ్రత్ మిర్జా బషీర్ అహ్మద్ గారు పుట 57-59)

ఇవి కొన్ని ఉదాహరణలు మాత్రమే, వాస్తవానికి వారి ఈ కార్యమును అంతమొందించుటకు అనేక మంది ముసల్మాను పండితులు ప్రయత్నాలు చేసిరి. పేరుగాంచిన అనేక మంది ఉలమాలు వారిని వ్యతిరేకించిరి. వారిపై అవిశ్వాసపు ముద్రను వేసిరి. నేటికి కూడ వేస్తూనే పోతున్నారు. ఫలితముగా ప్రపంచములో ఉన్న అనేక దేశాలలో ప్రత్యేకించి ముస్లిం దేశాలలో మనకు వ్యతిరేకత ఎదురవుచున్నది. ఈ వ్యతిరేకతల కాలంలో కూడ మనము వ్యతిరేకత చూపు వారికి సమాధానం ఇచ్చే సమయంలో సుగుణాలనే ప్రదర్శించడానికి హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం బోధనలే కారణం. చట్టంను కూడ మనము ఏనాడు చేతిలోకి తీసుకోము. నేటి కాలపు న్యాయ నిర్ణేత, న్యాయ ప్రధాత, మసీహ్ మరియు మహ్ది కేవలం హజ్రత్ మిర్జాగులాం అహ్మద్ ఖాదియాన్ గారేననే విషయం వారికి అర్థమైనచో ఎంత బాగుండును. ఇస్లాం ప్రచారం, ఏకేశ్వరత్వపు పతిష్టత, ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం స్వచ్ఛమైన అధికారము ప్రజల హృదయాలలో, నేలపై గాకుండా, ప్రజల హృదయాలలో స్థాపించు బాధ్యత కేవలం హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ద్వారనే సాధ్యమగును. వారి (అ) సమాజం ద్వారనే సాధ్యమగును. అంతేగాని ఖడ్గముతో, తుపాకులతో, బలంతో, ఉగ్ర కార్యకలాపాలతో, ఇస్లాం నామమున అమాయకులను హతమార్చడం వలన సాధ్యము కాదు. యూరప్‌లో జరుగుచున్న సంఘటనలు ఇస్లాం నామముపై కొందరు వ్యక్తులు, కొన్ని వర్గాల వారు చేయుచున్నారు. ఇక్కడ లండన్‌లో కూడ రెండురోజుల క్రితం చాలా క్రూరంగా ప్రాణాలు తీసారు. దారిన వెళ్ళే వారిపై అతి దారుణంగా కారును ఎక్కించారు. ఒక పోలిస్ అధికారిని హతమార్చిరి. ఇందుకు గల కారణం పేరుగాంచిన ఉలమాలు ప్రజల హృదయాలలో అందమైన ఇస్లాం బోధనలను స్థిరపర్చకుండా, ఇలాంటి దుర్మార్గపు, దౌర్జన్యపరమైన ఆలోచనలను స్థిరపర్చారు.

నేను ముందుగా తెల్పినట్లు, పదే పదే సూచించినట్లు ఇలాంటి పరిస్థితులలో ఇస్లాం యొక్క అందమైన బోధనలను ప్రపంచము ముందుకు తీసుక రావలసిన బాధ్యత నేడు అహ్మదీయులపైనే గలదు. అహ్మదీయులకు వ్యతిరేకముగా చేయుచున్న కార్యక్రమాలు అహ్మదీయులను ఏమి చేయలేవు. హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాంను అల్లాహ్ తాలాయే పంపెను. వారికి విజయము చేకూర్చుట కొరకే వారిని అవతరింపజేసిరి. వారి ద్వారనే నేడు ఇస్లాం వ్యాపించవలసి యున్నది. అందుకే నేడు మనమే ఈ ఇస్లాంను వ్యాపింపజేయాలి. రక్త పాతంను ప్రవహించుచున్న వారి చర్యలను, అమాయకులను హతమార్చే సంఘటనలను మనము అన్నిచోట్ల కఠినముగా ఖండించవలెను. అందుకు వ్యతిరేకముగా మనము నినాదించాలి. ప్రభావితుల పట్ల సానుభూతి చూపడం కూడ మన బాధ్యతయే.

హజ్రత్ అఖ్దస్ మసీహ్ మౌవూద్ (అ) ఇట్లు తెల్పిరి: ఓ

ప్రజలారా! ఆలకించండి. ఇది భూమ్యాకాశములను సృష్టించిన వాని భవిష్యవాణి, అతడే ఈ జమాఅత్‌ను ప్రపంచమంతట వ్యాపింపజేయును. నిదర్శనాల రూపకముగా, ఆధార రూపముగా ఇతర ధర్మాలన్నింటిపై ఇదియే ఆధికత్యను కల్గి యుండును. ఆ రోజులు తప్పక వచ్చును. అవి సమీపంలోనే ఉన్నాయి. ప్రపంచములో కేవలం ఈ ఒక్క ధర్మమే యుండును. గౌరవముగా దీనినే గుర్తించెదరు. అల్లాహ్ తాలా ఈ జమాఅత్‌లో , ఈ పరంపరలో అత్యున్నత స్థాయికి చెందిన అనుగ్రహములను శుభములను కల్గించును. దీనిని అంతమొందించాలని ప్రయత్నించే ప్రతి ఒక్కరిని అతడు నాశనం చేయును. ఈ ఆధిక్యత శాశ్వతముగా యుండును. ప్రళయకాలం వరకు ఉండును. ఒకవేళ మీరు నా పట్ల హేళన చేసినచో దాని వలన నాకు ఎలాంటి నష్టము వాటిల్లదు. మసీహ్ మౌవూద్‌తో కూడ హేళన చేయవలసి యున్నది. ఈ విషయంను గూర్చి అల్లాహ్ తాలా ఈ విధముగా తెల్పినాడు. **యా హస్రతన్ అలల్ ఇబాది మా యాతిహిం మిన్ రసూలిన్ ఇల్లా కాను బిహి యస్తాజీవూన్** (యాసీన్ :31). ప్రతి అవతారుడు హేళన చేయబడుననే నిదర్శనం అల్లాహ్ వైపు నుండి నిర్ధారించబడినది. కాని అందుకు భిన్నముగా ఒక వ్యక్తి ఆకాశం నుండి క్రిందికి దిగినప్పుడు, అతని వెంట దేవదూతలు ఉన్నప్పుడు. ఎవరు వారిని హేళన చేయుదురు. ఈ ఆధారముతో ప్రతి వివేకవంతుడు మసీహ్ ఆకాశం నుండి వచ్చుటనేది కేవలం బూటకమేనని అర్థం చేసుకోవచ్చును. నేడు జీవించి యున్న ప్రతి వ్యతిరేకుడు తప్పక మరణించును. వారిలో ఎవరు కూడ మరియమ్మ కుమారుడైన ఏసును ఆకాశం నుండి దిగి వచ్చుటను చూడలేరు. వారి సంతానం, వారి సంతానపు సంతానం కూడ మరణించును. అయినా కూడా వారు మరియమ్మ కుమారుడైన ఏసును ఆకాశం నుండి దిగి వచ్చుటను చూడలేరు. అప్పుడు దేవుడు వారి హృదయాలలో భయమును పుట్టించును. క్రైస్తవ ధర్మము విజయము పొందు కాలం కూడ గడిచిపోయినది. ప్రపంచము మరో రూపంలోకి మారినది. కాని మరియమ్మ కుమారుడు ఏసు మాత్రం ఇంకా ఆకాశం నుండి దిగి రాలేదు. అప్పుడు వివేక వంతులు వారి అభిమతాన్ని విడిచిపెట్టెదరు. నేటి నుండి మూడవ శతాబ్దం పూర్తి గాక ముందే ఏసు కోసం ఎదురు చూసే ముస్లింలు, క్రైస్తవులు, నమ్మకం కోల్పోయి, మనోవేదనకు గురి అయ్యి, ఈ అసత్య అభిమతమును విడనాడెదరు. అప్పుడు ప్రపంచములో ఒకే ధర్మము ఉండును. ఒక మార్గదర్శకుడు ఉండును. నేను కేవలం విత్తానాలను చల్లడానికే వచ్చాను. కావున నా హస్తము ద్వారా అవి విత్తబడినవి. నేడు అవి మొలకెత్తును. పెరుగును, పెద్దవగును. వాటిని అడ్డుకునేవారు ఎవరు ఉండరు. ”

( తజ్కరతుష్షాహాదతైన్, రూహాని ఖజాయిన్ సంపుటి 20, పుట 66-67)

మసీహ్ హస్తముల ద్వారా అల్లాహ్ తాలా విత్తింప జేసిన విత్తనాలు అల్లాహ్ కృపానుసారముగానే పెరుగుచున్నవి. వ్యాపించుచున్నవి. దీని సశ్యశ్యామల కొమ్మలుగా మనము మారదలచినచో అల్లాహ్ తాలతో ప్రేమ, ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లంతో ప్రేమ, తమ కర్మలను ప్రజల పట్ల ఆప్యాయత, కరుణ మన ప్రతి చర్యలో కనిపించునట్లుగా చేసుకోవలెను. అల్లాహ్ తాలా మనందరికి ఈ అవకాశమును కల్గించును గాకా! (ఆమీన్)

✡ ✡ ✡

ప్రొ॥ ముహమ్మద్ సలీమ్
9949356387
9949146660
Love for All Hatred for None
మస్రూర్ హోటల్
టీ, టిఫిన్, మీల్స్, చికెన్ బిర్యాని, ఫాస్టు ఫుడ్ లభించును.
నాయుడు పెట్రోల్ పంపు, ఖమ్మం రోడ్, వరంగల్, తెలంగాణ
అన్ని కంపెనీల సెల్ రిచార్జ్‌లు చేయబడును.

## హజ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం పైగల అభిమానంతో హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం రచించిన పద్యం.

وہ پیشوا ہمارا جس سے ہے نُور سارا
نام اُس کا ہے محمد دلبر مرا یہی ہے
سب پاک ہیں پیمبر اِک دوسرے سے بہتر
لیک از خدائے برتر خیرالوریٰ یہی ہے
پہلوں سے خوب تر ہے خوبی میں اِک قمر ہے
اُس پر ہر اک نظر ہے بدرالدجیٰ یہی ہے
پہلے تو رہ میں ہارے پار اِس نے ہیں اُتارے
مَیں جاؤں اِس کے وارے بس ناخدا یہی ہے
پردے جو تھے ہٹائے اندر کی رہ دکھائے
دِل یار سے ملائے وہ آشنا یہی ہے
وہ یارِ لامکانی وہ دلبرِ نہانی
دیکھا ہے ہم نے اُس سے بس رہنما یہی ہے
وہ آج شاہِ دیں ہے وہ تاجِ مرسلیں ہے
وہ طیب و امیں ہے اُس کی ثنا یہی ہے
اُس نُور پر فدا ہوں اُس کا ہی مَیں ہوا ہوں
وہ ہے مَیں چیز کیا ہوں بس فیصلہ یہی ہے
وہ دلبرِ یگانہ علموں کا ہے خزانہ
باقی ہے سب فسانہ سچ بے خطا یہی ہے
سب ہم نے اُس سے پایا شاہد ہے تُو خدایا
وہ جس نے حق دکھایا وہ مہ لقا یہی ہے

❀❀❀

## హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం సత్యమునకు ఒక గొప్ప నిదర్శనము

وَلَوْ تَقَوَّلَ عَلَيْنَا بَعْضَ الْأَقَاوِيلِ. لَأَخَذْنَا مِنْهُ بِالْيَمِينِ. ثُمَّ لَقَطَعْنَا مِنْهُ الْوَتِينَ.

అనగా కొన్ని విషయములను అతడు (ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం) మా వైపు అంటగట్టి యుండినచో మేమతినిని తప్పక కుడి చేతితో బంధించువారము. తరువాత నిశ్చయముగా మేము అతని మెడనరమును కోసివేయువారము. (అల్‌హాఖ్ఖహ్:45-47)

అహ్మదియ్య జమాఅత్ వ్యవస్థాపకులైన హజ్రత్ అఖ్దస్ మిర్జా గులాం అహ్మద్ ఖాదియాని మసీహ్ మౌవూద్ మహ్దీ మాహూద్ అలైహిస్సలాం ఇస్లాం సత్యము, ఆంహజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లంతో తన ఆధ్యాత్మిక బంధము గురించి అనేక సార్లు అల్లాహ్ తఆలా ప్రమాణము చేయుచు నేను అల్లాహ్ తఆలా తరపున అవతరించితినని చెప్పినారు. ఇటువంటి ఎన్నో ఉపదేశములను సమకూర్చి ఒక పుస్తకము

**“అల్లాహ్ ప్రమాణము”**

పేరిట ప్రచురించబడినది. ఈ పుస్తకమును పొందుటకు ఔత్సాహికులు క్రింది చిరునామా/ఇ మెయిల్ ద్వారా సంప్రదించి ఉచితముగా పొందగలరు.

email: javidashu123@gmail.com
Mobile:98663 58609,75693 58609
Postal Address: Muhammad Javed Ahmad
H.No. 3-4-772, Opp: C.C.Shroff Hospital
BARKATPURA, KACHIGUDA, 500 027

## హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం జీవిత చరిత్ర.

## (హజ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం కోసం హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం గారి త్యాగ స్ఫూర్తి.)

**ఉపన్యాసకులు: సుల్తాన్ అహ్మద్ జఫర్ గారు, నాజిం ఇర్షాద్ వఖ్ఫే జదీద్, ఖాదియాన్.**

بِسۡمِ اللّٰہِ الرَّحۡمٰنِ الرَّحِیۡمِ

హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం గారి పావనమైన జీవితంలో వెలుగొందు ప్రత్యేకమైన అంశం హజ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వస్సలాం గారి స్వభావమునకు చెందిన సులక్షణాల పట్ల అత్యంత ప్రేమాభిమానలు అనగా హజ్రత్ మసీహ్ మౌవూద్ (అ) నైజంలో అల్లాహ్ తాలా పై గల అభిమానం తరువాత, వారి ప్రియతమ నాయకుడి అభిమానమే ఇస్లాం చరిత్రలో మరొకరు కనిపించని స్థాయిలో ఒదిగి పోయినది. అంతే గాక వారి (అ) కి వారి ప్రియతమ నాయకుడు, ప్రవక్తలందరికి అధిపతి, దేవుని ప్రేమ స్వరూపుడు. హజ్రత్ అఖ్దస్ ముహమ్మద్ ముస్తఫా (స) గారి పట్ల త్యాగస్ఫూర్తిని, స్థాయిని చేరుకొనునంతగా అభిమానం కల్గియుండిరి.

మరొక విధముగా తెలుప దలచినచో ఆ మహ ప్రవక్త కోసం తన సర్వస్వంను అర్పించుటయే తన జీవిత లక్ష్యముగా భావించుకొనిరి. నిజమైన అభిమానమునకు కావలసిన అర్హతలన్నియు వారి (అ)లో గలవు. ఆ మహ ప్రవక్త అభిమానముతో వారి (అ) ప్రతి వెంట్రుక ముడిపడి యున్నది. లేదా ప్రవక్తల పట్ల అభిమానం, త్యాగ స్ఫూర్తిలో వారి(అ) పరిపూర్ణ ప్రావీణ్యత లభించినదని చెప్పుకోవచ్చును. ఇంతటి ప్రావీణ్యత నేటి వరకు ఏ ఒక్కరికీ కూడ లభించ లేదు, ఇకపై కూడ మరెవరికీ లభించదు. ఈ ప్రేమాభిమానాలు, ఆకాంక్ష వారి (అ) బాల్యం నుండి వారి అణువణువులో గలదు. వారు (అ) ఇట్లు తెలిపిరిః-

అనగాః- ఓ రసూలుల్లాహ్ః- నేను పాలు త్రాగు వయస్సు నుండి నా అణువణువులో నీ అభిమానం ఒదిగి యున్నది. (ఆయినా కమాలాతే ఇస్లాం పుట;27)

అందువలనే యుక్త వయస్సు ఆరంభములోనే సత్య స్వప్నం ద్వారా వారికి తమ ప్రియతమ నాయకుడు, సృష్టికారకుడు హజ్రత్ ముహమ్మద్ (స) గారిని దర్శించుకునే భాగ్యము లభించినది. ఆ దర్శనభాగ్యం తరువాత జీవితపు చివరి క్షణం వరకు ప్రవక్తగారి అభిమానంలో లీనమై వారు జీవితంను గడిపిరి. (సీరతుల్ మహ్ది సంపుటి; పుట 550, రివాయత్ సంఖ్య 572) ప్రవక్త గారి ఆస్థానంలో ప్రథమ ప్రవేశంను గూర్చి అత్యంత అద్భుతముగా వర్ణించుతూ వారు (అ) ఇట్లు తెల్పిరిః-

యుక్త వయస్సు ప్రారంభ సమయంలో ఒక రాత్రి స్వప్నంను చూసాను. ఆ స్వప్నంలో నేను ఒక విలాసవంతమైన భవనంలో యున్నాను. అది చాలా పరిశుభ్రముగా, అందముగా యున్నది. ఆ భవనములో హజ్రత్ ముహమ్మద్ (స) గారిని గూర్చి చర్చించు కోసాగిరి. అచట ఉన్న జనులతో హుజుర్ గారు ఎక్కడు న్నారని నేను ప్రశ్నించితిని. వారు ఒక గది వైపు సంజ్ఞ చేసిరి. నేను ఇతరులతో కలసి ఆ గదిలోకి ప్రవేశించితిని. నేను హుజుర్ (స) గారి సన్నిదికి చేరుకోగానే హుజుర్ (స) గారు నన్ను చూసి చాలా ఆనందించిరి. వారి అంద చందాలు, వారి మృదుత్వము, వారి ప్రేమా, ఆప్యాయతలో కూడిన చూపులు నేటి వరకు నాకు గుర్తున్నవి. వాటిని నేను ఏన్నడు మర్చిపోలేను, వారి ప్రేమ నన్ను ఆకర్షించినది. వారి అందమైన రూపురేఖలు నన్ను వారి అభిమానిగా మార్చి వేసినవి. (ఆయినా కమాలితే ఇస్లాం, 546)

పాఠకులారా!. ఈ దర్శనంలో దైవ ప్రవక్త ముహమ్మద్-ఎ-అరబీ (స) తేజోవంతమైన ముఖము వారి (అ) ని ఎంతగా ఆకర్షించి నదనగా వారు (అ) శాశ్వతముగా హుజూర్ గారికి అంకితమైపోయిరి. వారు (అ) తమ ప్రపంచమునే మరచి పోయిరి కాని, ఇంత వైభవోపేతమైన ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం వెలుగును మరచి పోలేక పోయిరి. వారి (స) స్పర్శలన్నింటిని చివరికి వారి హృదయము, మేథస్సును కూడ వారి ప్రియతమ నాయకుడి ఇష్టాను సారమే మలిచివేసిరి. అంతేగాకా తమ కంటూ ప్రత్యేకతయే లేనట్లుగా మహ ప్రవక్త పట్ల విధేయతను ప్రదర్శించిరి. తమ ప్రియతమ నాయకుడిని అనుసరించగా కలుగు శుభములను గూర్చి వారు (అ) ఇట్లు తెల్పిరిః-

" అల్లాహ్ తాలా హజ్రత్ ఇబ్రాహీం (అ), ఇస్హక్ (అ), ఇస్మాయిల్ (అ), యాఖూబ్ (అ), యూసుఫ్ (అ), మూసా (అ), మరియమ్మ కుమారుడైనా ఏసుక్రీస్తుతో సంభాషించినట్లు, సంబోధించినట్లుగానే మన మహ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం గారితో కూడ సంభాషించినాడని, సంబోధించినాడని, మరియు వారిపై అత్యంత తేజోవంతమైన, పావనమైన వాణి అవతరించినదని, అదే విధముగా నాకు కూడ ఆ విధమైన సంభాషణ, సంబోధన భాగ్యమును కూడ కల్గింపజేసినారని, కాని నాకు ఈ భాగ్యము కేవలం హజ్రత్ ముహమ్మద్ సలల్లాహు అలైహి వసల్లం అనుసరణ వలనే లభించినదని నేను ప్రమాణ పూర్వకముగా తెల్పుచున్నాను. ఒక వేళ నేను హజ్రత్ ముహమ్మద్ సలల్లాహు అలైహి వసల్లం సమాజమునకు చెందిన వాడిని కానిచో, నా సత్కార్యములన్ని పర్వతములకు సమనాముగా యున్నా కూడా నాకు ఆ సంభాషణ, సంబోధన భాగ్యము లభించి యుండేది కాదు.

(తజల్లియాతే ఇలాహీ, రూహాని ఖజాయిన్ సంపుటి 20, పుట 411-412)

మేము సర్వమునంతయు వారి నుండే పొందితిమి. ఇందుకు నీవే సాక్ష్యం దేవుడా!

ఆ సత్యమును ప్రదర్శించినది కేవలం ఈ దర్శన భాగ్యము మాత్రమే.

మరల ఇట్లనిరిః-

"నేను ఏ ఉపాధ్యాయుని నామమును ఎరుగను - ఎందుకనగా నేను కేవలం ముహమ్మద్ ముస్తఫా (స) గారి పాఠశాలలోనే విద్యను అభ్యసించాను."

అదే విధముగా తమ ప్రియతమ నాయకుడి వైభవమును కీర్తించుతూ వారు (అ) ఎంతో ఘనముగా ఇట్లు తెల్పిరిః-

నా తల, ముహమ్మద్ (స) గారి కాలి దూళికై అర్పితమైనది.

నా హృదయము ఎల్లప్పుడు ముహమ్మద్ (స)కే అంకితమై యుండును.

ప్రవక్త (స) తల నీలాల సాక్షిగా చెబుతున్నా, నేను ముహమ్మద్ (స) యొక్క తేజోవంతమైన ముఖంపై అర్పితుడనైనాను. ఈ మార్గంలో నన్ను హతమార్చినా, కాల్చి వేసినా కూడ నేను వారి ఆస్థానం నుండి వెనుదిరగను.

మొత్తానికి హజ్రత్ ముహమ్మద్ (స) ప్రేమలో వారు (అ) పూర్తిగా లీనమైపోయారు. ప్రపంచము నాగూర్చి ఏమి అనుకుంటుంది?. నా గూర్చి ప్రజలుఏ విధముగా సంభాషించు కుంటున్నారనే చింతన కూడ వారికి ఏమాత్రం ఉండేది కాదు. కేవలం వారికి, వారి నాయకుని పట్ల స్వచ్చమైన ప్రేమ ధ్యాస మాత్రమే ఉండేది.

దేవుని తరువాత ఒకవేళ నేను ఎవరినైన ఆరాదిస్తున్నచో అది కేవలం రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లంగారినే.

అలా చేయడం ఒకవేళ అవిశ్వాసమైనచో ప్రపంచములో నాకన్న పెద్ద అవిశ్వాసుడు మరెవ్వరు లేరని నేను తెలుపుచున్నాను.

దేవునిపై గల ప్రేమ తరువాత నేను హజ్రత్ ముహమ్మద్ (స) ప్రేమలో లీనమైనాను. ఒక వేళ ఎవరి దృష్టిలోనైన ఈ విషయం అవిశ్వాసమైనచో దేవుని పై ప్రమాణం చేసి తెలుపుచున్నాను, ప్రపంచములో అందరికన్న పెద్ద అవిశ్వాసున్ని నేనే.

వాస్తవమేమనగా ప్రేమాభిమానాలు గల ప్రపంచంలో ఇది చాలా అరుదైన పంక్తి.

**అభిమానాలు, త్యాగములు, స్ఫూర్తిల, ఆధారముః-**

ప్రియ పాఠకులారా! ప్రేమ, కస్తూరి సువాసన ఆ రెండు ఎంత దాచినా దాగవు. అన్ని చోట్ల వాటిని గూర్చి చర్చలు జరుగుతూనే ఉంటాయి. హజ్రత్ మసీహ్ మౌవూద్ (అ) హృదయములో తమ నాయకుడు హజ్రత్ ముమమ్మద్ అరబి సల్లల్లాహు అలైహి వసల్లం కోసం తమ ప్రాణాలను కూడ త్యాగం చేయుటకు సిద్ధపడునంత అభిమానం యుండెను. ఇందుకు ప్రపంచమే ఒక సాక్ష్యం. దైవదూతలు కూడ ఇందుకు సాక్ష్యమిచ్చిరి. తమ కుటుంబ సభ్యులు బంధుమిత్రులు, ఇతరులందరు కూడ ఈ విషయాన్ని అంగీకరించిరి. ఇదే ఆ ప్రేమాభిమానానికి చెరగని గుర్తింపు. అందువలనే అల్లాహ్ తాలా వారికి ఈ కాలపు మార్గదర్శకత్వపు బాధ్యతలను అప్పగించెను. అందుకే వారు ఇలా తెల్పిరిః-

"ఒక సారి నాపై దైవ వాణి అవతరించినది. దానికర్థం ఏమిటనగా దైవదూతలు అన్వేషణలో ఉన్నారు. అనగా ధార్మిక పునరుద్ధరణ కోసం దైవాదేశముతో ఉత్తేజంలో ఉన్నారు. కాని ఆ కార్య నిర్వహణ కోసం సరైన వ్యక్తిని పొందలేక పోతున్నారు. అందుకే వారు అన్వేషించ సాగిరి. ఆ అన్వేషణలోనే నేను ఒక స్వప్నములో ఈ విధముగా చూసాను, కొందరు ఒక శ్రద్ధాలుడి కోసం అన్వేషించ సాగిరి. వారిలో ఒక వ్యక్తి నా ముందుకు వచ్చి నా వైపు సంజ్ఞ చేయుచు "హాజ రజులున్ యుహిబ్బు రసూలుల్లాహ్" అనగా ఈ వ్యక్తి రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం పట్ల అమితమైన అభిమానమును కల్గియున్నాడని తెల్పెను. ఈ పదము యొక్క భావం ఏమనగా ఈ కార్యనిర్వహణ కోసం రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం పట్ల ప్రేమను కల్గియుండుట అనివార్యము. కావున ఆ అర్హత ఈ వ్యక్తిలో గలదు.

(బరాహీనే అహ్మదియ్య భాగం 4, రూహాని ఖజాయిన్;598)

ఇతరుల సాక్ష్యం కోసం బాబు ముహమ్మద్ ఉస్మాన్ లఖ్నవి గారి ప్రసంగాన్ని ప్రవేశ పెట్టుచున్నాను. వారు 1918 సం॥లో ఖాదియాన్ వచ్చి ఒక హైందవ వ్యక్తి లాలా బడామల్, లేదా బహుశా లాలా మలామల్‌ను కలిసిరి, వీరిరువురి పేర్లు హజ్రత్ మసీహ్ మౌవూద్ (అ) రచనలలో మనకు అనేక మార్లు తారస పడుతుంటాయి. మీరు హజ్రత్ మసీహ్ మౌవూద్ (అ)ను బాల్యం నుండి చూసినారు కావున వారి వ్యవహారశైలి ఎలా యుండెను? అని ప్రశ్నించిరి. అందుకు వారు సమాధానముగా,

"నేటి వరకు తమ ప్రవక్త పట్ల ఇంత అభిమానం కల్గియున్నా ఏ ముస్లిం వ్యక్తిని నేను చూడలేదు"

(సీరతుల్ మహ్దీ భాగం 3, పుట 19)

అదే విధముగా హజ్రత్ మసీహ్ మౌవూద్ (అ) మొదటి భార్య సంతానము వలన కల్గిన కుమారులలో ప్రథమ కుమారుడు, ఖాన్ బహదూర్ అనే బిరుదును పొందిన క్రీ॥శ॥ మిర్జా సుల్తాన్ అహమ్మద్ గారు. డిప్టి కమిషనర్ అధికారం నుండి పదవి విరమణ పొంది, ప్రపంచములో తన కంటూ గొప్ప ప్రాముఖ్యతను సాధించుకొనిరి. వారు హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహి వసల్లం గారి జీవితంలో వారిని విశ్వసించకున్నను, రెండవ ఖలీఫా గారి కాలంలో బైఅత్ చేసి అహ్మదియ్యత్‌ను స్వీకరించిరి.

హజ్రత్ బషీర్ అహ్మద్ యం.ఏ (ర) గారు ఇట్లు తెల్పిరిః- వారు అహ్మదీయేతరులుగా ఉన్న రోజులలో హజ్రత్ మసీహ్ మౌవూద్ (అ) గారి సులక్షణాలను, వారి అలవాట్లను గూర్చి తెలుసుకోవాలనే కుతూహలం నాలో కల్గినందున, నేను వారిని ప్రశ్నించగా, అందుకువారు ఇలా సమాధానమిచ్చిరిః-

"నేను ప్రత్యేకించి నాన్న గారిలో (హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహి వసల్లం గారిలో) చూసిన విషయము ఏమనగా హజ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం గారికి వ్యతిరేకముగా చిన్న మాటను కూడ సహించే వారు కాదు. ఒక వేళ ఎవరైన హజ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం గారికి వ్యతిరేకముగా చిన్న మాట అనినను వారి (అ) ముఖం ఎరుపుగా మారేది. కోపం వలన కన్నులు బెదిరింపుగా చూసేవి. వెంటనే అక్కడి నుండి వారు వెళ్ళిపోయె వారు.(మరల ఇట్లనిరి) హజ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం గారిని, నాన్న గారు చాలా అభిమానించేవారు, ఇలాంటి ప్రేమను నేను మరోకరిలో చూడలేదు. ఇలా మిర్జా సుల్తాన్ అహ్మద్ గారు ఈ మాటనే పదేపదే ఉచ్చరించేవారు"

(సీరాత్-ఎ- తయ్యిబా పుట 34, హజ్రత్ మిర్జా బషీర్ అహ్మద్ గారు.)

అదే విధముగా హజ్రత్ మిర్జా బషీర్ అహ్మద్ గారు స్వయముగా ఇలా తెల్పిరిః- "నేను ఒకరోజు తప్పకుండా మరణించ వలసినదే, ఆ ఆకాశ చక్రవర్తిపై మనస్ఫూర్తిగా ప్రమాణం చేస్తు తెల్పునదేమనగా హజ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం గూర్చి చర్చించు నప్పుడు, వారి (స) నామమును ఉచ్చరించు వేళలలో హజ్రత్ మసీహ్ మౌవూద్ (అ) కన్నుల వెంట నీరు ధారలుగా కారక పోవడమను, నేను ఏన్నడు చూడలేదు. వారి (అ) హృదయము, మేథస్సు శరీరమంతయు హజ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం ప్రేమలో మునిగి పోయినది."

పాఠకులారా! హజ్రత్ మౌలాన గులాం రసూల్ రాజీకి గారు, హజ్రత్ ముహమ్మద్ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం పట్ల మిర్జాగులాం అహ్మద్ గారికి గల ప్రేమాభిమానలను వీక్షించే అహ్మదీయ్యత్‌ను స్వీకరించిరి. వారికి హజ్రత్ మౌల్వీ ఇమామోద్దీన్ (ర) గారి సన్నిధిలో హజ్రత్ మసీహ్ మౌవూద్ సలల్లాహు (అ) రచనలలో ఒకటైన ఆయినా కమాలాతే ఇస్లాం, మరియు ఆ రచనలలో గల కొన్ని పద్యాల పుటలు లభించగా వాటిని చూసి వారు ఇట్లు తెల్పిరి.ః-

"నేను పద్యాల పుటలు చదవడం ప్రారంభించగానే అందులో ఈ పద్యమును వచ్చినది."

ముహమ్మద్ సలల్లాహు అలైహి వసల్లం ఉనికిలో అద్భుత తేజస్సు గలదు.

ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం ఉనికియే అద్భుత వజ్రవైఢూర్యం.

నేను ఈ పద్యమును ప్రారంభము నుండి చివరి వరకు శ్రద్ధతో చదివాను. ఫలితముగా నాలో ఏర్పడిన భావతత్వం వలన నా కన్నుల వెంట నాకు తెలియకుండానే కన్నీటి ధారలు ప్రవహించసాగెను. నేను చివరి పంక్తికి,

"వాస్తవానికి మహత్యములు నేడు బహిర్గతము కాకున్నను -ముహమ్మద్ (స) శిష్యుడి ద్వారా అవి నేడు బహిర్గతమగును."

వరకు చేరుకోగానే ఇంతటి అద్భుత మహత్యమును ప్రదర్శించు ఆ మహా పురుషుని సాన్నిహిత్యం లభించినచో ఎంత భాగ్యుండనో అని హృదయములో ఆ కాంక్ష మెదలయ్యెను. ఆ తరువాత నేను ఆ పద్యమును పూర్తిగా చదివి ఆ పుటను త్రిప్పి చూడగా హజ్రత్ మసీహ్ మౌవూద్ (అ) గారి మరో పద్యపు లేఖనమును పొందినాను.

నలువైపుల నా దృష్టిని కేంద్రీకరించి చూసాను.- హజ్రత్ ముహమ్మద్ (స) వంటి ధర్మమును, నేను ఎక్కడ చూడలేదు.

ఈ పద్యమును కూడ చదువుచూ,

''అవిశ్వాసుడు, మొసగాడు, కపటుడు, అని నాకు నామకరణం చేసారు.

సమాజ చింతనలో ఎన్నో పేర్లు పెట్టబడ్డాయి నాకు.''

నేను ఈ పంక్తి వరకు చేరుకోగానే హ్జ్రత్ మసీహ్ మౌవూద్ (అ) నామము అవిశ్వాసుడు మొసగాడు, కపటుడు అని పిలుచూ వారిపై నా హృదయములో చాల కోపం కల్గినది. మౌల్వీ ఇమామోద్దీన్ (ర) గృహము నుండి బయటికి వచ్చినచో ఆ మహాపురుషున్ని గూర్చి తెలుసుకోవలనే తపన నాలో కల్గుచుండెను. అందుకే వారి రాక కోసం ఎదురు చూస్తున్నాను. మౌల్వీ గారు ప్రాంగణంలోకి రాగానే ఈ పద్యాలు ఏ మహా పురుషునివి. వారు ఏ యుగానికి చెందినవారని నేను ప్రశ్నించగా, మౌల్వీ గారు (ర) ఈ వ్యక్తి పేరు మౌల్వీ గులాం అహ్మద్. వారు తానే మసీహ్ మరియు మహ్దీ నని కూడ వాగ్దనం చేసినారని, గుర్దాస్‌పూర్ జిల్లా ఖాదియాన్ గ్రామములో నేటికి యున్నారని సమాధానం ఇచ్చిరి. ఆ సమాధానం వినినా వెంటనే హ్జ్రత్ మసీహ్ మౌవూద్ (అ)గారి కోసం నా నోటి నుండి వచ్చిన మొదటి పదం,''

''ప్రపంచ మొత్తములో వీరిని మించిన ముహమ్మద్ ప్రవక్త అభిమాని మరొకరు లేకపోవచ్చును.''

(హయాతె ఖుదూసి పుట 16-18)

ప్రియ పాఠకులారా! హ్జ్రత్ మసీహ్ మౌవూద్ (అ) అనుచర వర్గంలో ఒకరు ముహమ్మద్ అబ్దుల్లాహ్ గారు ఉండేవారు, వారు ఉన్నత చదువులు చదువక పోయినను, సమయస్ఫూర్తితో సమాధానం ఇచ్చే వారి లక్షణం వలన వారిని ఆచార్యులని పిలుచుకొనే వారు. వారు చాలా స్వచ్ఛత గలవారు. కాని కోపము, ఉద్రేకముల సమయంలో అప్పుడప్పుడు వారు తమ సమతుల్యతను పోగొట్టుకునే వారు. ఒకసారి హ్జ్రత్ మసీహ్ మౌవూద్ (అ) గారి సమావేశ మందిరంలో ఒక అనుచరుడు ఫలాన చోట, ఫలాన వ్యతిరేకుడు హుజూర్ గారిని ఉద్దేశించి చాలా చులకనగా మాట్లడినాడు, దూషించినాడని, తెల్పగా ఈ ఆచార్యుల వారు చాలా ఉద్రేకమునకు లోనై, ఒకవేళ అక్కడ నేను ఉన్నచో అతని తలను పగల కొట్టె వాడినని సమాధాన మిచ్చిరి. అందుకు హ్జ్రత్ మసీహ్ మౌవూద్ (అ) అలా చేయకూడదని, మనము సహనం, ఓర్పు రెండింటినీ ప్రదర్శించాలని వారికి నచ్చజెప్పిరి. అందుకు ఆ ఆచార్యుల వారు కోపంలో ఉన్నందున ఆవేశంతో ఇలా అనిరి. వా! మీ నాయకున్ని (హ్జ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లంను) ఎవరైన ఏమైన అన్నచో వెంటనే వారిని ముబాహిల కోసం ఆహ్వానించి, వారిని నరకమునకు పంపుతారు. కాని మేము మాత్రం మా గురువుని ఎవరైన, ఏమైన అన్నచో సహనం వహించలా?.

పాఠకులారా! ఆచార్యుల వారు ఇక్కడ దురసుగా వ్యవహరించారు. హ్జ్రత్ మసీహ్ మౌవూద్ (అ) ను మించి సహనం పాటించిన వారు ఈ ప్రపంచములో ఎవరున్నారు?, ఎక్కడున్నారు?, అయినా కూడ ఈ చిన్న వాక్యము ద్వారా హ్జ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లంపై హ్జ్రత్ మసీహ్ మౌవూద్ (అ) గారికి గల అభిమానం బహిర్గతమవుతుంది. ఇందుకు ఉదా॥ ఈ ప్రపంచములో మరెక్కడా మనకు లభించదు.

పాఠకులారా! హ్జ్రత్ ముహమ్మద్ (స) గారి పట్ల హ్జ్రత్ మసీహ్ మౌవూద్ (అ) ఎంతో పౌరుషం ఉండేది. చూపరులకు పదునైన ఖడ్గంలా కనిపించేది. ఈ క్రమంలో ఒక వాక్యము వినిపించెదను. ఇది ఒక ముస్లిమేతర ధార్మిక నాయకుడిని వాక్యం. అతడు ఆ కాలంలో ఎంతో, ధైర్యంగా హ్జ్రత్ ముహమ్మద్ (స) కు వ్యతిరేకముగా దూషణలు చేసేవారు. అతని నాలుక వారి (స) కు వ్యతిరేకముగా కత్తెర వలె పని చేసేది. ఒకసారి హ్జ్రత్ మసీహ్ మౌవూద్ (అ) రైలు కోసం ఎదురు చూస్తూ స్టేషన్‌లో కూర్చుండిరి. ఆ వ్యక్తి వారి వద్దకు వచ్చి వారి (అ) కి సలాము చేసెను. అతని సలాంకు హుజూర్ (అ) ఎలాంటి సమాధాన మివ్వకుండా తమ దృష్టిని మరొక వైపు త్రిప్పుకొనిరి. అతడు రెండవసారి రెండవ వైపుకు తిరిగి సలాం చేసెను. అయినా కూడ హుజూర్ (అ)గారు మౌనం పాటించిరి. అందుకు ఆ ముస్లిమేతర ధార్మిక పండితుడు నిశబ్దంగా వెనుదిరిగి వెళ్ళి పోయెను. అక్కడ వున్న అనుచరులలో ఒకరు బహుశా హుజూర్ గారు అతని సలామును వినలేదు కావచ్చునని భావించి, హుజూర్ సన్నిధికి వెళ్ళి, హుజూర్ ఫలాన వ్యక్తి మీకు సలాములు తెల్పినాడు అని విన్నవించెను. ఆ అనుచరుడి నోటి వెంట ఆ పదాలు వినగానే

''మన ప్రవక్తను దూషించుచూ, నాకు సలాములు తెల్పుచున్నాడా,''

అని హుజూర్ (అ) ఆవేశంతో సమాధాన మిచ్చిరి.

గౌరవనీయులైన పాఠకులారా! హుజూర్ గారికి ఎంతో మంది హిందువులు, సిక్కులు, మొ॥ వారు మిత్రులు గలరు. వారందరితో ఎంతో అన్యోన్యతతో మెలిగే వారు. కాని ఒకసారి పౌరుషం చూపవలసిన సమయం వచ్చినప్పుడు వారు తప్పకుండా పౌరుషంను ప్రదర్శించేవారు.

హ్జ్రత్ మిర్జా బషీర్ అహ్మద్ (ర) గారు, హుజూర్ గారికి ప్రవక్త (స) పట్ల గల పౌరుషంను గూర్చి వివరించుచూ ఒక వాక్యమును ఇలా వినిపించిరి.

''రెండవ ఖలీఫా గారు మాకు ఇలా వినిపించే వారు. డిసెంబర్ 1907వ సం॥లో ఆర్యులు వచూవలి లాహౌర్‌లో జల్సా ఏర్పాటు చేసారు. ఆ జల్సాకు ఇతర ధర్మాల వారిని ఆహ్వానించిరి. వారి ఆహ్వానాన్ని స్వీకరించి హ్జ్రత్ మసీహ్ మౌవూద్ (అ) ఒక ఉపన్యాసంను వ్రాసి, హ్జ్రత్ మౌల్వీ హకీం నూరోద్దీన్ (ర) గారి పర్యవేక్షణలో కొంతమంది జమాఅత్ సభ్యులను ఆ జల్సాలో పాల్గొనుటకు పంపిరి. కాని ఆర్యులు నిబంధనలను ఉల్లంఘిస్తూ వారి ఉపన్యాసములో హ్జ్రత్ ముహమ్మద్ (స) ని దూషించు పదములను చాలా కఠినముగా ఉపయోగించిరి. ఆ కార్యక్రమము గూర్చి హ్జ్రత్ మసీహ్ మౌవూద్ (అ) కు సమాచారం అందగానే వారు (అ) మన జమాఅత్ సభ్యులు ఆ సమావేశం నుండి ఎందుకు లేచి బయటకు రాలేదని వారిపై ఆక్రోషంను ప్రదర్శించిరి. అంతే గాకా హ్జ్రత్ ముహమ్మద్ (స) ను దూషించు సమావేశంలో ఒక ముస్లిం వ్యక్తి కూర్చొని ఉండడం అత్యంత అల్పమైన విశ్వాసి లక్షణమన్ని కూడ తెల్పిరి. ఆ సందర్భములో వారి (అ) ముఖము ఎర్రగా మారినది. అంతేగాకా మన సభ్యులు ధార్మిక పౌరుషంను ప్రదర్శించలేదని, ఆర్యులు దూషించడం ప్రారంభించిన వెంటనే అక్కడి నుండి రావలసినదని వారు (అ) చాలా కోపగ్రస్థులైరి.''

(సీరతుల్ మహ్దీ, భాగము1, ఉల్లేఖనం సంఖ్య 196)

ప్రియ పాఠకులారా! ఆ సమావేశంలో ఆర్యులు ఇస్లాం ధర్మముపై, ఇస్లాం ధర్మస్థాపకులైన హ్జ్రత్ ముహమ్మద్ (స) పవిత్ర జీవితంపై చేసిన ఆరోపణలకు హ్జ్రత్ మసీహ్ మౌవూద్ (అ) తమ రచనలో ఒకటైనా చష్మామాఆరుఫత్ పుస్తకంలో కూలంకుశంగా సమాధానాలను వ్రాసిరి. అదే విధముగా హ్జ్రత్ ఖాతమున్నబియ్యీన్ సల్లల్లాహు అలైహి వసల్లం గారి అనుగ్రహం మరియు ఇస్లాం ధర్మము సజీవ ధర్మమని విజ్ఞాన, వివేక ఆధారాలతోనే గాకా, తమ ఉనికిని కూడ అందుకు ఆధారముగా చూపిరి.

ఇస్లాం ధర్మము సజీవ మైనదని, తెల్పుచు వారు (అ) ఇతర ధర్మాల వారిని పోటికి ఆహ్వానించుచూ ఇట్లు తెల్పిరి.:-

ఈ భూమిపై ఇస్లాం ధర్మము ఎంత పవిత్రమైనదనగా, దాని సత్యతను నిరూపించుటకు ఒకవేళ అవిశ్వాసులందరు ఒకవైపు ఉండి, మరోవైపు నేను ఒక్కడినే ఉంటూ, మా దైవ ఆస్థానంలో ఏదేని అద్భుతంను ప్రదర్శించమని ప్రార్థించినచో అతడు తప్పకుండా నా ప్రార్థనను ఆలకించి నాకు సహాయమును అందించునని నేను నిశ్చయముగా తెల్పుచున్నాను. కాని గుర్తుంచుకోవలసిన మరో విషయం ఏమిటనగా ఆ సహాయం నేను వారందరి కన్నా ఉత్తముడైనందునే కాకుండా కేవలం నేను మనస్పూర్తిగా హ్జ్రత్ ముహమ్మద్ (స) ను విశ్వాసించిన కారణం చేతనే లభించును.''

(చష్మా-ఎ-మాఆరుఫత్-పుట 324)

అదే విధముగా 1893 వ సం॥ లో అమృతసర్ పట్టణ సమీపంలో గల జండియాల అనే ప్రాంతంలో క్రైస్తవులతో (జంగే ముఖద్దస్) పవిత్ర యుద్ధం నామముతో చర్చా సమావేశం నిర్వహించబడినది. డాక్టర్ మార్టన్ క్లర్క్ హజ్రత్ మసీహ్ మౌవూద్ (అ) మరియు వారి (అ) అనుచరులను తేనేటి విందుకు ఆహ్వానించగా, హజ్రత్ మసీహ్ మౌవూద్ (అ) కేవలం అతడు హజ్రత్ ముహమ్మద్ (స) ను దూషించి నందున మరియు వారి (స) ని అసత్యపు ప్రవక్తగా (నవూజ్ బిల్లాహ్) భావించినందున ఆ తేనేటి విందును నిరాకరించిరి. ఆ ఆహ్వానంను వారు (అ) ఇష్టపడకుండిరి. అంతే గాక వారి తప్పుడు సిద్ధాంతాలను ఖండించే విషయములో కాకుండా మరే సందర్భములో కూడ వారితో కూర్చోవడానికి మన మనస్సు అంగికరించ కూడదని తెల్పిరి.

(సీరత్ మసీహ్ మౌవూద్ (అ) సేకరణ యాకుబ్ అలీ ఇర్ఫాని గారు 272)

ప్రవక్త పట్ల గల పౌరుషమునకు చెందిన మరోక సంఘటనను వినుము.ః-

వారి (అ) పినతల్లి (మిర్జా గులాం హైదర్ గారి భార్య) గారి నోటి నుండి ప్రవక్త సల్లల్లాహ్ (అ) ను గౌరవించుటలో చిన్న తప్పిదము జరిగినది. అందుకు వారికి తమ పినతల్లి పట్ల గల గౌరవ మర్యాదలు, ప్రేమ పూర్వక భావాలు ఉన్నా కూడ, వారి (అ) కి ఆ సంభాషణ వలన చాలా బాధ కల్గినది, ఫలితముగా వారు భుజించుచున్న భోజనంను వీడి వారి ఇంటి నుండి బయటకు వచ్చిరి. ఆ తరువాత వారి ఇంటికి వెళ్ళడమే మానివేసిరి.

(సీరత్ మసీహ్ మౌవూద్, సంపుటి 2, పుట 270)

అల్లాహ్! అల్లాహ్! తమ ప్రియతమ గురువు కోసం ఎంతటి పౌరుషం, ఎంతటి ఉన్నత్తమైన ఆదర్శమును, సులక్షణాలను ప్రదర్శించుటకు ధైర్యం చూపిరి.

గౌరవనీయులైన పాఠకులారా! హజ్రత్ మసీహ్ మౌవూద్ (అ) అవతరించిన కాలంలో ఇస్లాం ధర్మము ఇతర ధార్మికులతో ఎంతో అవమానము, ఎన్నో ఆరోపణలను ఎదుర్కొను చుండెను. ప్రత్యేకించి క్రైస్తవ పాద్రీలు హజ్రత్ ముహమ్మద్ (స) పవిత్ర జీవనంపై హృదయ విషాదకర మాటలతో దాడులు చేయసాగిరి. వారి అవమానాలతో, వారి హేళనలతో, వారి దుష్పదాలతో విసుగు, కలత చెందిన వారు (అ) ఇట్లు హెచ్చరించిరి.

"ఆ వ్యతిరేకులు మన ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం గారి పావనమైన జీవితం, వారి సులక్షణాలపై చేసే హేళన, దుస్సంభాషణలు నా హృదయాన్ని గాయపర్చినాయి. దేవుని పై ప్రమాణం చేసి చెబుతున్నాను. నా సంతానమంతయు మరియు వారి సంతానము, వారి సంతానపు సంతానము, నా మిత్రులు, నా సహాయకులు, నా సన్నిహితులు నా కన్నుల ముందు హతమార్చబడినను లేదా నా చేతులు, కాళ్ళు నరకి వేసినను, నా ఆకాంక్షలన్ని నానుండి దూరం చేసినను నాకు ఎలాంటి బాధ కలుగదు కాని, మన ప్రవక్త హజ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం గారిపై అపవిత్ర దాడులు చేసినచో వాటి కన్న అధికముగా బాధ కల్గును. "

(అనువాదము: అరబీ ఆయినా కమాలాతే ఇస్లాం, రూహాని ఖజాయిన్ సంపుటి5, పుట 15)

ప్రియమైన పాఠకులారా! హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం తమ ప్రియతమ నాయకుడి అనుసరణలో ఎంతగా లీనమైనారో మనకు ఈ విషయము ద్వారా తెలియును. వారి(అ) జీవితంలోని ప్రతి అడుగులో, ప్రతి కదలికలో వారి(అ) గురువు గారి అనుసరణకు చెందిన ఆనవాళ్ళు మనకు అధికముగా లభించును. ఈ అంశంలో నేను ముందుగా హజ్రత్ డా॥ మీర్ ముహమ్మద్ ఇస్మాయిల్ (ర) గారి ఒక ప్రమాణ పూర్వక అంశంను మీకు వినిపించెదను. వారు ఇట్లు తెల్పిరి:

''నేను దేవునిపై ప్రమాణం చేసి తెల్పునది ఏమనగా.........హజ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లంను గూర్చి హజ్రత్ ఆయిషా (ర) " కానా ఖుల్‌ఖుహు ఖుర్‌ఆన్" అని సత్యమును పలికినట్లు, నేను హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం గారిని గూర్చి "కానా ఖుల్‌ఖుహు హుబ్బు ముహమ్మదిన్ వ ఇత్తిబాయిహి అలైహిస్సలాం అని నిశ్చయముగా తెలుపెదను"

(సీరతుల్ మహ్ది, ఉల్లేఖన సంఖ్య 975)

అనగా ఏ విధముగానైతే హజ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం గారి సులక్షణాలు పవిత్ర ఖుర్‌ఆన్ ఆదేశాలకు అనుగుణముగా యుండెనో, అదే విధముగా హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం సులక్షణాలు కూడ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం ప్రేమకు మరియు అనుసరణకు, సంపూర్ణ విధేయతకు అనుకూలముగా యున్నవి.

ఒక వాజ్యము విషయంలో హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం కొన్ని రోజులు గుర్దాస్‌పూర్‌లో బస చేసిరి. వేసవి కాలం అయినందున రాత్రి వేళలో కూడ వేడి ప్రభావం అధికముగా యుండెను. హుజూర్ (అ) గారు రాత్రి వేళలో విశ్రాంతితో నిద్రించుటకు అనుచరులు హుజూర్ (అ) గారి కోసం భవనంపై మంచమును వేసి యుంచిరి. కాని ఆ భవనమునకు చుట్టు రక్షణ గోడలు లేనందున హుజూర్ గారు అచట నిద్రించుటకు సుముఖత చూపలేదు. పైగా రక్షణ గోడలు లేని భవనంపై నిద్రించకూడదని హజ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం ఉపదేశించినట్లు మీకు తెలియదా? అని తమ అనుచరులను కూడ మందలించి, ఆ రాత్రి క్రింది గదిలోనే నిద్రించిరి. (సీరతే తయ్యిబా, పుట 109)

అదే విధముగా హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ఒక రోజు తమ గదిలో నిద్రించుచుండిరి. ఆ రోజే ఇతర ప్రాంతాల నుండి వచ్చిన అతిథులు కూడ వారి (అ)తో అదే గదిలో నిద్రించుచుండిరి. రాత్రి వేళలో ఎవరో ఒకరు వచ్చి హుజూర్ (అ) గారి కోసం తలుపు తట్టగా, అచట నిద్రించుచున్న అతిథులలో ఒకరు మేల్కొని తలుపులు తెరుచుటకు లేచుచుండెను. వారిని చూసి హుజూర్ (అ) గారు " ఆగండి. మీరు అతిథులు, అతిథులను గౌరవించాలని హజ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం గారు ఉపదేశించిరి," అని తెలుపుచూ వారే స్వయముగా వెళ్ళి తలుపులు తెరిచిరి.

(సీరతే తయ్యిబా, పుట 110)

గౌరవ నీయులైనా పాఠకులారా! హజ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం గారి నడవడిని ఆదర్శముగా తీసుకొని హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం తమ జీవితమును గడిపిరి. అంతేగాకా తమ అనుచర వర్గమును కూడ వారి (స) అడుగుజాడలోనే నడువ వలెనని ఆదేశించిరి. ప్రత్యేకించి పురుషుల నుద్దేశించి వారు (అ) ఇలా హితోపదేశం చేసిరి.

"పురుషులు తమ స్త్రీలకు గృహ పనులలో సహాయమును అందించవలెను. ఇది కూడ ఒక సత్కార్యమే. ఎందుకనగా హజ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం గారు కూడ తమ స్త్రీలకు ఇంటి పనులలో సహాయము అందించేవారు. "

( సీరతుల్ మహ్ది, సంపుటి5, పుట318)

వారి అనుచరులలో ఒకరు మిర్జా దీన్ ముహమ్మద్ గారు ఇలా తెల్పిరి: హుజూర్ (అ) గారు నన్ను ఫజర్ నమాజ్ కోసం మేల్కొల్పుటకై తమ చేతి వ్రేళ్లను నీటిలో ముంచి ఆ నీటి బిందువులను నా ముఖంపై చల్లేవారు. ఒకరోజు నేను హుజూర్ మీరు నన్ను పిలిచినచో నేను మేల్కొంటాను కదా? అని విన్నవించగా,

" మన ప్రియ ప్రవక్త హజ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం గారు ఈ విధానాన్నే అనుసరించేవారు"

అని ఆ సత్య దాసుడు సమాధాన మిచ్చిరి.

(సీరతుల్ మహ్ది సంపుటి3, పుట 20)

పాఠకులారా! సంఘటనలన్నియు ప్రజల మధ్యనే జరిగినవి కాని, మానవుని అసలైన రూపం అతని ఏకాంత సమయంలో బహిర్గత మవుతుందని కొందరు భావిస్తుంటారు. ఏకాంతములో ఎలాంటి నాటకములు ప్రదర్శించలేరు, ఈ వాస్తవాన్ని తెల్పుచూ హజ్రత్ సాహెబ్జాదా మిర్జా బషీర్ అహ్మద్ (ర) ఇలా తెల్పిరి.

"హజ్రత్ మసీహ్ మౌవూద్ (అ)కు హజ్రత్ ముహమ్మద్ (స) తో ఉన్న ప్రేమ కేవలం వ్రాత పూర్వకమైనది, ప్రదర్శించుట వరకే పరమితమైన ప్రేమ కాదు, వారి (అ) సంభాషణలు, ఆచరణ, కదలికలు, నిశ్చల స్థితిలోను ఆ ప్రేమ సజీవమైనదిగా, బలమైనదిగా, మనకు దర్శనమిచ్చును. ఒకసారి వారు ఏకాంతములో ఉన్న సమయంలో హజ్రత్ ముహమ్మద్ (స) ఆస్థానంలో హస్సాన్ బిన్ సాబిత్ (ర) గారి పద్య పంక్తిని పదే పదే పఠిస్తుండిరి. అంతేగాక వెను వెంటనే వారి కన్నులలో నుండి కన్నీరు ధారలు కారుచుండెను,"

(తారీకే అహ్మదియ్యత్ సంపుటి2, పుట 577-578)

ప్రియ పాఠకులారా! ఇచట ఒక నిమిషం నిలబడి ఆలోచించండి. ఒకరి మిత్రుడు లేదా బంధువు మరణించినచో ఆ బాధను సమయం అనే ఔషధం నెమ్మది నెమ్మదిగా మాయం చేస్తుంది. కాని ఈ అభిమానిని ఒక్కసారి చూడండి, తమ ప్రియుడు పరమపదించి 1300సం॥ లైనను, వారి మరణపు స్మరణ గుర్తుకు రాగానే ఆ ఉద్వేకములో ఒక తూఫాన్ అల వచ్చినట్లు వారిలో ఉద్వేగం నిండుతుంది. అంతేగాక ఒక అనుచరుడు 1400సం॥ పూర్వం వ్రాసిన ఒక పంక్తిని నేటికి పఠించుచూ ఈ పంక్తి నా నోటి నుండి వచ్చినచో ఎంత బాగుండునో! అని ఆవేదనతో రోధించడం జరుగుతుంది. వాస్తవ మేమనగా, హజ్రత్ ముహమ్మద్ సల్లల్లాము అలైహి వసల్లం కోసం మరణించుటకు కూడ వెనుకడాని తత్వం వారిది.

పాఠకులారా! ప్రేమాభిమానపు అర్థమును పదాలలోకి తీసుకరాలేము, వర్ణించలేము. ఇది ఎంత సున్నితమైన అంశమనగా, దానిని అర్థం చేయించలేము, ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ప్రియ శిష్యుడు హజ్రత్ మసీహ్ మౌవూద్ (అ) ఇట్లు తెల్పిరి.

నా ఈ విరహ వేదనను, విరహ వేదనను అనుభవించు వారె అర్థం చేసుకొందురు. నా ప్రపంచమును వారు తెలుసుకొందురు. ప్రేమను ఎవరు అంచన వేయలేరు.

హుజూర్ (అ)గారికి హజ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం గారి పై గల అభిమానమును, ప్రేమను ఎవరు అంచన వెయలేరు, హజ్రత్ మున్షి జఫర్ అహ్మద్ కపుర్తల గారి ప్రత్యక్ష సాక్ష్యమేమనగా, ఒకసారి అనుకోకుండా హుజూర్ (అ) గారికి విపరితమైన తలనొప్పి వచ్చెను ఫలితముగా వారి చేతులు, కాళ్ళు మంచువలే చల్లగా మారిపోయెను, నేను తలపై చేయి వేసీ చూడగా వారి నరాలు బలహీనతగా కనిపించెను, అప్పుడు హుజూర్ గారు ఈ విధముగా తెల్పిరి. ఇస్లాం పై చేయబడిన ఆరోపణలలో నీకు గుర్తున్నా ఏదైన ఆరోపణను తెలుపుము. ఆ ఆరోపణనకు సమాధానం వ్రాసినచో నాలో ఉత్సాహం పెరుగును, ఆ ఉత్సాహం వలన నా శరీరం సాధారణ స్థాయికి చేరుకొనునని వారు (అ) తెల్పిరి. అందుకు నేను హుజూర్ నాకు ఈ సమయంలో ఏ ఆరోపణ కూడ గుర్తుకు రావటం లేదని సమాధానం ఇచ్చాను. ఆ తదుపరి వారి (అ) ఒకవేళ నీకు హజ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లంను పొగుడ్తూ వ్రాసిన పద్యాలలో ఏదైన పద్యము గుర్తున్నచో చదివి వినిపించమని అడిగిరి. అందుకు నేను బరాహీనే అహ్మదియ్యాలో గల " ఏ ఖుదా, ఏ చారయే ఆజర్మా" పద్యమును మధుర స్వరంతో చదివి వినిపించగా, వారు (అ) పడుకొని ఆ పద్యమును ఆలకించ సాగిరి. కొంత సమయంలోనే వారి (అ) శరీరంలో ఉష్ణోగ్రత హెచ్చించడం ప్రారంభమయ్యెను. ఇంతలోనే నాకు ఒక ఆరోపణ గుర్తుకొచ్చినది. నేను ఆ ఆరోపణను వినిపించగానే హుజూర్ (అ) ఉద్రేకముతో లేచి కూర్చొనిరి. ఉపన్యాస రూపంలో వారు (అ) ఆ ఆరోపణలను ఖండిస్తూ సమాధానం నిచ్చిరి. ఆ ఉపన్యాసం వినుటకు అనేకులు వారి వద్దకు చేరిరి. ఇలా హుజూర్ (అ) గారి తల నొప్పి మాయమయ్యేను.

( అస్ హాబే అహ్మద్, సంపుటి 4, పుట 95-96)

అదే విధముగా మిర్జా బషీర్ అహ్మద్ (ర) ఇట్లు తెల్పిరి:

" ఒకసారి మోహర్రము మాసములో హుజూర్ (అ) గారు తమ తోటలో మంచంపై విశ్రాంతి తీసుకొనుచూ, మా సోదరి ముబారకా బేగం, మా సోదరుడు కీ॥శే॥ ముబారక్ అహ్మద్ వారివురు మా అందరిలో చిన్నవారైనందున మోహర్రము కథను వినిపించెదను రండి అని, హుజూర్ (అ) గారు వారిద్దరిని తమ వద్దకు పిలుచుకొనిరి. వారు సమీపంనకు చేరగానే హుజూర్ (అ) గారు ఎంతో విషాదకరముగా హజ్రత్ ఇమాం హుస్సేన్ (ర) గారి అమర గాథను వినిపించిరి. వారు (అ) ఆ గాథను వినిపిస్తూ, కన్నీరు మున్నీరైనారు. ఆ విషాధ కథనాన్ని వినిపించిన తరువాత హుజూర్ (అ) ఎంతో బాధతో

"ఆ దుష్ట యజీద్లు మన మహా ప్రవక్త (స) మనువడిపై ఈ విధముగా దౌర్జన్యము చేసిరి. కాని అల్లాహ్ తాలా ఆ దుర్మార్గులను అతి తొందరలో శిక్షించును"

అని శపించిరి. ఆ సమయంలో వారు చాలా ఆవేదనకు లోనైనారు. తమ ప్రియతమ నాయకుడి సహృదయుడి వీరమరణ గాథ వారి(అ) మదిలో అశాంతిని నెలకొల్పెను. హజ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం గారిపై గల అభిమానం వలనే వారి (అ)కి ఇంతగా బాధ కల్గినది.

(జల్సా సాలానా ఉపన్యాసము రబ్వా 1960, హజ్రత్ సయ్యదా నవాబ్ ముబారకా బేగం)

మరోచోట వారు (అ) ఇలా తమ అభిప్రాయమును వ్యక్తపర్చిరి.

హజ్రత్ ముహమ్మద్ (స) సౌందర్యముపై, నా హృదయము, ఆత్మ అర్పితము. నేను హుజూర్ సల్లల్లాహు అలైహి వసల్లం గారి కుటుంబీకుల పాదాల దూళిపై కూడ అర్పితుడనైనాను.

పాఠకులారా! వాస్తవానికి హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం గారి రచనలన్నియు, అవి పద్యా భాగంలో గాని, గద్య భాగంలో గాని, ఉర్దూ, ఫార్సి మరియు అరబీ మొ॥ భాషలలో గాని, వాటిలో కేవలం హజ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లంపై గల ప్రేమాభిమానాలు, గౌరవ మర్యాదలు, త్యాగ స్ఫూర్తి, అంకిత భావాలతో మాత్రమే నిండియున్నాయి. వాటిలో నుండి రెండు ఉపదేశాలను మీ ముందు చదివి వినిపించెదను.

హుజూర్(అ) ఇలా తెల్పిరి: "అతి శ్రేష్టమైన తేజస్సు మానవుడికి ఇవ్వబడినది, అనగా సంపూర్ణ మానవుడికి. ఆ తేజస్సు దేవదూతలలో లేదు, నక్షత్రాలలో లేదు, చంద్రునిలో లేదు, సూర్యునిలో లేదు, భూ మండలంపై గల నదులలో లేదు, సముద్రాలలో లేదు, ముత్యాలలో లేదు, పగడాలలో లేదు, వజ్ర వైఢుర్యాలలో లేదు, మొత్తానికి ఆ తేజస్సు భూమ్యాకాశాలలో గల ఏ వస్తువులలోను లేదు. కేవలం మానవునిలోనే గలదు. అనగా, సంపూర్ణ మానవునిలో. సంపూర్ణత ఆరంభము, అంతము, ఉన్నత స్థాయి, శ్రేష్ఠమైన స్థాయి గల వారు కేవలం మన ప్రియతమ ప్రవక్త, ప్రవక్తల నాయకుడు, జీవన కారకుడు హజ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం మాత్రమే. "

(ఆయినా కమాలాతే ఇస్లాం)

"హజ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లంను ప్రవక్తల నాయకుడిగా, (ఖాతమున్నబియీన్గా) విశ్వసించనంత వరకు, మనో వాంఛనల నుండి దూరము ఉండనంత వరకు, తమ సంభాషణల, ఆచరణల ద్వారా హుజూర్ (స) ఖాతమున్నబియ్యీన్గా నిరూపించ నంత వరకు మీరు స్వచ్ఛమైన ముస్లిం, హజ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం గారిని అనుసరించు వారు కాజాలరని నిశ్చయముగా గుర్తుంచుకోగలరు. ......... హజ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం గారి శాశ్వత ప్రవక్తృత్వమును ప్రపంచములో

స్థిరపర్చుటకు, అసత్య ప్రవక్తృత్వములను అంతమొందించుటకు అల్లాహ్ తాలా నా హృదయములో ఈ ఉద్రేకమును రేపెను. అంతేగాకా హజ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం ప్రవక్తృత్వమును, గౌరవమును మరల స్థిరపర్చుట కోసమే అల్లాహ్ తాలా ఈ జమాఅత్‌ను సృష్టించెను.

(మల్ఫూజాత్ సంపుటి 2, పుట 64)

మరల మన ప్రవక్త (స) ను పొగుడుచూ తమ అరబీ పద్యములో ఈ విధముగా వ్రాసిరి.

"ఓ నా ప్రవక్తా! నీవు ప్రేమా మార్గం ద్వారా నా హృదయములో, నా మేధస్సులో, నా ఆత్మలో ప్రవేశించావు. ఓ నా ప్రవక్త! నా ఆత్మ ఏనాడో నీ అధీనములోనికి చేరినది. కావున నా శరీరము నీ వద్ద విహరించుటకు తపన పడుచున్నది. నాకు విహరించు భాగ్యము లభించినచో ఎంత బాగుండునో!.

మరల వారు ఇట్లు తెల్పిరి:

ఓ నా ప్రవక్తా ! నేను తప్పక మరణించెదను, కాని నా హృదయములో గల నీ ప్రేమకు ఎన్నడు మరణం లేదు. నా సమాధి నుండి కూడ నీ ప్రేమాభిమానాల సంభాషణలే వినిపిస్తుంటాయి.

ప్రియ శ్రోతలారా! హజ్రత్ మసీహ్ మౌవూద్ (అ) హృదయములో ప్రవక్త (స) గారి కోసం తమను తాము అర్పితం చేసుకోవాలనే తపన ఉండేది. దానిని వారు (అ) ఈ విధముగా వివరించిరిః-

" నా ప్రాణము, నా దేహం అన్ని ముహమ్మద్ (స) మార్గంలో అర్పించడమైనవి. ఇదే నా హృదయాకాంక్ష. నా ఆకాంక్ష నెరవేరినచో ఎంత భాగుండెనో!."

మరల వారు ఇట్లు తెల్పిరి:

ఓ నా ప్రవక్తా! ఒకవేళ, మీ వీధిలో మీ అభిమానుల తలలు నరికి వేయబడుచున్నచో, అందరికన్న ముందర నేనే మీ అభిమానినని అని ఎలుగెత్తి ప్రకటించెదను.

(ఆయినా కమాలాతే ఇస్లాం)

అంకిత స్వభావపు ఈ స్ఫూర్తి, కేవలం బాహ్యముగానే కాకుండా, వారి జీవితంలో అనుక్షణం, వారి నైజపు అణువణువు, వారి హృదయపు ప్రతీ కోణం ముహమ్మద్ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ప్రేమలో లీనమై పోయినది. వారి ధర్మ సేవలో తమ జీవితము నంతయు అర్పించిరి. ఇస్లాంను సజీవ పర్చుటకు, దాని వైభవమును ప్రపంచమునందు చాటుటకు వారు (అ) ఎంతో ఆవేదనతో ప్రార్థనలు చేసిరి. జీవితమంతయు ఇస్లాం వ్యతిరేకులతో రచనల ద్వారా ఆధ్యాత్మికముగా ధర్మ యుద్ధం చేసిరి. వారు (అ) ప్రతి చోట ఇస్లాం వ్యతిరేకులను ఓడించిరి. వారిని నిస్సహాయకులుగా, నిష్ప్రయోజకులుగా మిగిల్చిరి.

రూహాని ఖజాయిన్ లాంటి అద్భుత రచనలను వారు తమ జ్ఞాపకముగా విడిచి వెళ్ళిరి. వారు (అ) చేసిన ఇస్లాం సేవలకు, త్యాగాలకు ఆ రచనలు నిలువెత్తు నిదర్శనాలు. అన్యులు కూడ వారి రచనలను ఎలుగెత్తి చాటిరి. అంతేగాకా వారిని ఇస్లాం యొక్క విజయవంతమైన సైన్యాధిపతిగా కూడ కీర్తించిరి. వాస్తవానికి ఇస్లాం సేవలో విజయము సాధించుటకు, ఇస్లాం వైభవమును ప్రపంచములో చాటి చెప్పుటలో గల ముఖ్య కారణం హజ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం పట్ల గల స్వచ్ఛమైన అభిమానము. ఈ స్ఫూర్తి కోసమే వారు అనేక రకాల బాధలను ఎదుర్కొన్నారు. దుర్భాషలను సహించారు. వారి(అ) పై అవిశ్వాసపు ముద్ర కూడ పడినది. అయినా కూడ ముహమ్మద్ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం నామము చెరిగిపోకుండా, పూర్వం కన్నా అధిక వైభవముతో ప్రజ్వరిల్లునట్లు చేస్తూ, వారు తమ అంకిత భావమును చెరిగిపోకుండా కాపాడుకొనిరి.

ప్రియ పాఠకులారా! హజ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం గారి పట్ల హజ్రత్ మసీహ్ మౌవూద్(అ)కు గల అంకిత భావం ఈ క్రింద పేర్కొనబడిన వారి ప్రయత్నముల ద్వారా కూడ తెలుస్తుంది. వారు తమ మరణమునకు కొన్ని రోజుల ముందే "పైఘామే సులహ్" శాంతి సందేశపు నామముతో ఒక పుస్తకమును రచించిరి. ఆ రచనలలో హిందు ముస్లింల మధ్యగల సంఘర్షణ, విద్వేషమునకు మూల కారణం ధార్మిక విభేదాలని నిశ్చయించిరి. అంతేగాకా అన్ని ధర్మాల పండితులను, అవతారులను గౌరవించుటయే ఇస్లాం బోధనల సారాంశమని కూడ వారు (అ) తెలియజేసిరి. ఫలితముగా వివిధ ధర్మాల వారి మధ్య సంధి కుదుర్చుటకు వారు (అ) తమ అభిప్రాయమును ఈ విధముగా వ్యక్త పర్చిరి.

"ఒకవేళ హిందువులు, ఆర్యులు మహా ప్రవక్త హజ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం గారిని దైవ ప్రవక్తగా స్వీకరిస్తూ, ఇక ముందు వారిని వ్యతిరేకించకుండా, దుర్భాషలాడకుండా ఉండుటకు సిద్ధముగా ఉన్నచో అహ్మదీయులమైన మేము ఎల్లప్పుడు వేదాలను, ఉపనిషత్తులను, వారి పండితులను గౌరవిస్తూ, వారి పట్ల ప్రేమాభిమానాలతో వ్యవహరించు కొందుమని అందరి కన్న ముందు ఆ ఒప్పంద పత్రముపై సంతకము చేయుటకు నేను సిద్ధముగా ఉన్నాను. ఒకవేళ అలా ఆచరించని యెడల మేము మూడు లక్షల రూపాయలను జరిమానగా హిందువులకు చెల్లించెదమని తెల్పుచున్నాను. కావున హిందువులు స్వచ్ఛందముగా సంధిని కోరుచున్నచో వారు కూడ ఈ విధముగా ఒప్పంద పత్రముపై సంతకాలు చేసి ఇవ్వవలెను. ఆ ఒప్పంద పత్రములో వ్రాయబడు అంశం ఈ విధముగా ఉండవలెను. మేము హజ్రత్ ముహమ్మద్ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం గారి ప్రవక్తృత్వమును అంగీకరించెదము, మరియు వారి(స)ని దేవుని సత్య ప్రవక్తగా విశ్వసించెదము. ఇకపై వారిని గౌరవముగా పిలుచుకొందుము. మీరు గౌరవించినట్లే గౌరవించెదము. ఒకవేళ ఒప్పందము ప్రకారం నడుచుకొనని యెడల మేము కూడ మూడు లక్షల రూపాయలను అహ్మదీయులకు జరిమానగా చెల్లించెదము.

(పైఘామే సులహ్, పుట 25)

ప్రియ పాఠకులారా! ఇది ఎంతో అత్యంత వైభవోపేతమైన సంధి. ఈ సంధి నిబంధనలను అనుసరించినచో ధార్మిక అల్లరులు అంతమగును. హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం హృదయములో హజ్రత్ ముహమ్మద్ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం పట్ల గల అభిమానమే ఈ అరుదైన సంధికి ప్రేరేపించిన అంశం. ఈ స్వచ్ఛమైన సంధి మార్గమును ప్రపంచము ముందు ప్రవేశపెట్టినా కూడ హజ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం ను దూషించు వారిని హజ్రత్ మసీహ్ మౌవూద్ (అ) ఇలా హెచ్చరించిరి.

" దైవ భీతిని వీడి, మా గౌరవనీయులైన ప్రవక్త హజ్రత్ ముహమ్మద్ ముస్తఫా సల్లల్లాహు అలైహి వసల్లం గారి పట్ల దుర్భాషలాడి, నిందలు వేసి, వారిని చెడుగా చిత్రీకరించిన వారితో మేము ఎలా సంధిని కుదుర్చుకో గలము?. మేము భూ సొరంగాలలో దాగిన పాములతో, పొదల చాటున దాగినతోడేళ్ళతో సంధిని కుదుర్చుకుంటాము గాని, మా పంచ ప్రాణాలకు, మా తల్లి దండ్రులకు సమానులైన మా ప్రవక్తపై అపవిత్ర దాడులు చేయువారితో మేము సంధిని కుదుర్చుకోలేమని నిశ్చయముగా తెలుపుచున్నాను. దేవుడు మా అందరికి ఇస్లాంలో మరణ మిచ్చును గాకా! మా విశ్వాసం వృధా అయ్యే ఏ కార్యమును మేము ఆచరించము.

(రూహాని ఖజాయిన్ సంపుటి 23, పుట 459)

وآخر دعوانا ان الحمد لله رب العلمين

# హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం జీవిత చరిత్ర – సమన్వయం, సహనశీలత కోణంలో

(ఉపన్యాసం: మౌలాన హమీద్ కౌసర్ గారు, నాజిర్ దావతే ఇలల్లాహ్ మర్కజీయ, ఖాదియాన్)

وَاِذْ قَالَ عِيْسَى ابْنُ مَرْيَمَ يٰبَنِيْٓ
اِسْرَآءِيْلَ اِنِّيْ رَسُوْلُ اللّٰهِ اِلَيْكُمْ مُّصَدِّقًا
لِّمَا بَيْنَ يَدَيَّ مِنَ التَّوْرٰىةِ وَمُبَشِّرًۢا
بِرَسُوْلٍ يَّاْتِيْ مِنْۢ بَعْدِي اسْمُهٗٓ اَحْمَدُ ؕ فَلَمَّا
جَآءَهُمْ بِالْبَيِّنٰتِ قَالُوْا هٰذَا سِحْرٌ مُّبِيْنٌ

(అస్సఫ్ :7)

گالیاں سُن کر دعا دو پا کے دکھ آرام دو
کبر کی عادت جو دیکھو تم دکھاؤ انکسار
گالیاں سُن کے دعا دیتا ہوں ان لوگوں کو
رحم ہے جوش میں اور غیظ گھٹایا ہم نے

గౌరవనీయులైన పాఠకులకు అస్సలాము అలైకుం వరహ్మతుల్లాహి వబరకాతహు. నేను " హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం జీవిత చరిత్ర– సమన్వయం, సహనశీలత కోణంలో" అనే అంశంపై ఉపన్యసించుచున్నాను.

మీరు ఆలకించిన ఈ సూక్తిని గురించి హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ఇలా తెల్పిరి. " వ ముభష్షిరన్ బిరసూలిన్ యాతి మిమ్ బఅది ఇస్ముహు అహ్మద్ లో చివరి కాలంలో ఆс హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం ప్రతినిధి ఒకరు అవతరించెదరు అనే సంకేతము గలదు. ఒకరకముగా అతడు హుజూర్ సల్లల్లాహు అలైహి వసల్లం హస్తము వలె ఉండును. అతని పేరు ఆకాశంలో అహ్మద్ అని లిఖించబడింది. అతడు హజ్రత్ మసీహ్ మౌవూద్ రూపంలో శాంతియుతంగా ధర్మమును వ్యాపింపజేయును. "

(అర్బయీన్ భాగం 3, రూహానీ ఖజాయిన్ సంపుటి 17, పుట 421)

నేటి కాలంలో ఇస్లాం ధర్మమును శాంతియుత మార్గంలో ప్రకాశింపజేస్తూ ప్రపంచం ముందు ప్రవేశ పెట్టుటకు అల్లాహ్ తాలా హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాంను పంపెను. కాని కష్టతరమైన విషయమేమనగా ప్రపంచీకులలో అధికులు శాంతియుత ధర్మమైన ఇస్లాంను మరియు దాని వేవేకవంతమైన బోధనలు స్వీకరించుటకు సిద్ధముగా లేరు. అధికులు బాహ్యముగానే కఠిన వైఖరిని ప్రదర్శిస్తూ హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం మరియు వారి జమాఅత్ సభ్యులకు కష్ట, నష్టాలు కల్గిస్తూనే ఉన్నారు. హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ఆ బాధలన్నింటిని ఎంతో సహనంతో, ఓర్పుతో భరిస్తూ వచ్చిరి. హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం మరియు వారి వ్యతిరేకులను ఈ ఉదాహరణ ద్వారా వర్ణించవచ్చును. ఒక తల్లి తన కుమారుని స్వస్థత కోసం, ఆరోగ్యం కోసం అతనికి చేదు మందును త్రాపిస్తుంది. కాని ఆ బాలుడు ఆ మందును త్రాగుటకు సముఖతను చూపడు. అంతేగాకా అతడే స్వయముగా తన తల్లిని తన చేతులతో, కాళ్ళతో తన్నుతూ, గిచ్చుతుంటాడు. కాని అవగాహన కల్గిన తల్లి తన కుమారుని చేష్టలను ఎంతో సహనంతో ఓర్పుతో భరిస్తుంది. ఆపై ఆ మందు త్రాగనంత వరకు ఆ బాలుడిని వదిలిపెట్టదు. ఈ స్థితిని హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ఈ విధముగా తెల్పినారు.

" నేను అవతార పురుషున్ని కావున నాకు సాధ్యమైనంత వరకు ముసల్మానులలో పేర్కొనిపోయిన చెడులను దూరం చేస్తూ, సులక్షణాలను, గాంభీర్యమును, సృజనాత్మకతను అలవర్చుతూ, వారిని సన్మార్గము, న్యాయబద్ధమైన మార్గము వైపు ఆహ్వానించెదను. అంతేగాకా నేను ముస్లింలందరికి, క్రైస్తవులకు, హైందవులకు, ఆర్యులకు తెల్పు విషయమేమనగా, ప్రపంచములో నాకంటు శత్రువులెవరు లేరు. నేను మానవజాతిని ఎంతగా ప్రేమిస్తున్నాననగా, ఒక తల్లి తన బిడ్డను ప్రేమించినంతగా, అంతకు మించి కూడ. నేను కేవలం సత్యమును హత్యచేయుచున్న చెడు సిద్ధాంతాలకు శత్రువును. మానవుల పట్ల సానుభూతి కనబర్చడం నా విధ్యుక్తధర్మం. అసత్యము, అన్యారాధన, దౌర్జన్యం, అన్యాయము, అన్ని రకాల చెడులను, చెడు లక్షణాలను వదిలించడం నా సిద్ధాంతం."

(అర్బయీన్ భాగం 1, రూహానీ ఖజాయిన్ సంపుటి 17, పుట 344)

పాఠకులారా! హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం సత్యాన్ని హత్య చేయుచున్నటు వంటిఈ చెడు సిద్ధాంతాలను ప్రపంచీకుల ముందు ప్రవేశపెట్టి వాటిని రద్దుచేయడం, సవరించడం ప్రారంభించగానే వారికి ఎన్నో రకాల కష్టనష్టాలను ఎదుర్కొవలసి వచ్చింది. వాటిని తట్టుకొనుటకు వారు ఎంతో ధైర్యమును, ఓర్పును, సమన్వయము వంటి సిద్ధాంతాలతో ఉత్తమమైన ఆదర్శమును చూపెను. వాటిలో నుండి కొన్ని ఉదాహరణలను నేనిప్పుడు మీ ముందు ప్రవేశపెట్టెదను.

పాఠకులారా! ఏప్రిల్ 1893వ సం॥నకు చెందిన సంఘటన ఇది. అమృత్‌సర్‌కు సమీపంలో గల జండియాల పట్టణములో గల క్రైస్తవమత పెద్ద డాక్టర్ హెన్రి మార్టన్ క్లార్క్ క్రైస్తవమతమునకు ప్రాతినిధ్యం వహిస్తూ ముసల్మానులను లిఖితపూర్వక చర్చలకు రావలసిందిగా ప్రకటన పూర్వకముగా చాలెంజ్ చేసెను. అంతేగాకా జండియాల ముసల్మానులు తమ ఉలమాలను ఈ చర్చలలో పాల్గొనునట్లు చేసి సత్యధర్మమును గూర్చి అన్వేషించగలరని, లేనిచో వారు శాశ్వతముగా మౌనం వహించగలరని ప్రకటన కూడ చేసిరి. హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ఆ లిఖితపూర్వక చాలెంజ్‌ను స్వీకరించిరి. మే 22, 1893 నుండి జూన్ 5, 1893 వరకు అనగా 15 వరకు ఈ వాగ్వివాదములు అమృతసర్‌లో కొనసాగెను. అల్లాహ్ తాలా కృప వలన హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాంకు ఈ వాగ్వివాదములలో విజయం చేకూరింది. కాని ఈ విజయము క్రైస్తవుల హృదయాలలో ఈర్ష్య, అసూయకు దారి తీసింది. 4 సంవత్సరముల వరకు వారికి ప్రతికారం తీసుకునే అవకాశమే లభించలేదు. కాని 1897లో డాక్టర్ మార్టన్ క్లార్క్ మరియు అతని అనుయాయులు హజ్రత్ మిర్జా గులాం అహ్మద్ (అలైహిస్సలాం) గారు అబ్దుల్ హమీద్ అనే వ్యక్తిని మార్టన్ క్లార్క్‌ను హతమార్చమని ఖాదియాన్ నుండి అమృతసర్‌కు పంపినాడనే ఒక అసత్య మరియు నిరాధార వ్యాజ్యమును

మోపడమైనది. ఈ వ్యాజ్యముకు చెందిన వాదోపవాదనలు గుర్దాస్‌పూర్ జిల్లా న్యాయస్థానములో జరుగుచున్నవి, కాని ఆ న్యాయస్థానానికి బటాలలో నివాసముంటున్న ఆంగ్లేయ జిల్లా న్యాయధికారి కేప్టన్ డగ్లస్‌యే అధికారి. వరసగా 10 రోజుల వరకు ఈ వ్యాజ్యము కొనసాగింది. ఈ వ్యాజ్యమును క్షుణ్ణముగా పరిశీలించిన పిదప ఆగస్టు 20, 1897లో కేప్టనన డగ్లస్ జిల్లా న్యాయాధికారి హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాంను నిరపరాధియని తీర్మానిస్తూ వ్యాజ్యమును కొట్టివేసెను. ఆపై వారి(అ)ని ఉద్దేశిస్తూ ఇలా సంభాషించిరి:

"డాక్టర్ హెన్రి క్లార్క్‌పై అవరాధ వ్యాజ్యమును వేయదలుచుకున్నారా? ఒకవేళ మీరు వ్యాజ్యము వేయదలుచుకున్నచో మీకు చట్టపరముగా హక్కు కల్పించబడును." అందుకు హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం క్షణం ఆలోచించకుండా " నేను ఎలాంటి వ్యాజ్యమును వేయదలుచుకోలేదు. నా వ్యాజ్యము దేవుని వద్ద కొనసాగును."

(సీరత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం రచయిత యాకూబ్ అలి ఇర్ఫాన్ గారు.)

పాఠకులారా! ఈ ఘటన చోటు చేసుకున్న సందర్భానికి సుమారుగా 1300 సంవత్సరాలకు పూర్వము కూడ ఇలాంటి సంఘటనయే పవిత్రమైన మక్కా పట్టణంలో చోటు చేసుకుంది. ఆ సమయంలో హజ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం ఎదురుగా వారి (స) ప్రాణ శత్రువులు నిలబడి ఉండిరి. వారి దౌర్జన్యములు ప్రపంచ మొత్తానికి తెలుసు. ఆ సమయంలో గల చట్టాలు వారకి ప్రతీకారం తీర్చుకునే అవకాశమును కల్పిస్తున్నాయి. కాని హుజూర్ సల్లల్లాహు అలైహి వసల్లం మాత్రం లా తస్‌రీబ అలైకుముల్ యౌమ్ (నేడు మీపై ఎలాంటి ప్రతీకార చర్యలు తీసుకొనబడవు, మీరు స్వతంత్రులు) అని ప్రకటించారు. పూర్తిగా ఆ విధముగానే నేటి కాలములో కూడ హజ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం రెండవ అవతరణకు ప్రతి రూపం (హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ) కూడ తన ప్రాణ శత్రువును నీపై నేను ఎలాంటి వ్యాజ్యమును మోపలేను, నా వ్యాజ్యము దేవుని వద్ద కొనసాగునని ప్రకటించిరి. ఏ ఓర్పు, సహనం, సంయమనం, ధైర్యంను హజ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం ప్రదర్శించిరో వాటినే వారి శిష్యుడు కూడ వారి అడుగుజాడలో నడుస్తూ ప్రదర్శించెను.

పాఠకులారా! హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం హజ్రత్ ముహమ్మద్ సల్లల్లాము అలైహి వసల్లం భవిష్యవాణిని బాహ్యముగా పూర్తి చేయుటకు ఖాదియాన్‌లో మస్జిద్ అక్సా మరియు మినారతుల్ మసీహ్‌ని నిర్మించుటకు మార్చి 13, 1903న ఒక ఇటుకపై దుఆ చేసి వాటి శంకుస్థాపన చేసిరి. మినారతుల్ మసీహ్ నిర్మాణంను గూర్చి ఖాదియాన్‌కు చెందిన వారి (అ) వ్యతిరేకులకు తెలియగానే వారు అధికారులకు పిర్యాధు చేసిరి. అంతేగాకా మినారతుల్ మసీహ్‌ను అడ్డుకొనుటకు తమ శాయశక్తుల ప్రయత్నించిరి. తదణుగుణముగా వాస్తవాన్ని గ్రహించుటకు, పర్యవేక్షణ చేయుటకు మే8, 1903న బటాల తహసిల్దార్‌ను ఖాదియాన్‌కు పంపడం జరిగింది. మస్జిద్ ముబారక్‌ను అంటిపెట్టుకొని ఉన్న బైతుల్ ఫికర్ అనే గదిలో హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం తహసిల్దార్‌ను కలుసుకొనిరి. ఆ సమయంలో పిర్యాధు చేయువారు కూడ వెంట ఉన్నారు. హుజూర్ అలైహిస్సలాం వారికి మినారతుల్ మసీహ్‌ని నిర్మించుటకు గల కారణంను, ఉద్దేశమును తహసిల్దార్‌కు తెలియజేసిరి. పిర్యాధు చేసినవారిలో బుఢామిల్ గారు కూడ అక్కడే ఉండెను. హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం తహసిల్దార్‌ను ఉద్దేశిస్తూ ఇలా సంభాషించిరి. పిర్యాధు చేసిన బుఢామిల్ గారు నన్ను బాల్యం నుండే గమనిస్తున్నారు. కావున బాల్యం నుండి నేటి వరకు వారికి ప్రయోజనం చేకూర్చు అవకాశం లభించిన ప్రతిసారి నేను వారికి ప్రయోజనం చేకూర్చకుండా ఎప్పుడైనా ఉన్నానా?. అదే విధముగా వారికి నాకు నష్టము కల్గించు సమయం ఎదురైనప్పుడు వారు నాకు నష్టం చేకూర్చకుండా ఉన్నారా? అని మీరు వారినే స్వయముగా అడిగి తెలుసుకొండి, ఉల్లేఖించువారు ఇలా ఉల్లేఖించిరి. బుఢామిల్ గారు సిగ్గుతో తల వంచుకొని కూర్చున్నారు గాని ఒక్కమాట కూడ పలుకలేదు.

పాఠకులారా!, ఈ ఘటన ద్వార కూడ హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం అంచంచల ధైర్యం, సంయమనంను గూర్చి మనకు తెలుస్తుంది. బాల్యం నుండి యుక్త వయస్సు వరకు, యుక్త వయస్సు నుండి వృద్ధాప్యం వరకు సుమారుగా 50 సంవత్సరాలు అవకాశం లభించిన ప్రతిసారి ఏదో ఒక రకముగా బుఢామిల్ సమస్యలను సృష్టిస్తూనే ఉన్నారు. అయినా కూడ బుఢామిల్ ఎలా వ్యవహరిస్తున్నారు అని చూడకుండానే హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం వారికి ప్రతిసారి లాభం చేకూర్చుటకు ప్రయత్నించేవారు. అంతేగాకా వారు జమాఅత్ సభ్యులకు బోధించిన బోధనలను స్వయముగా ఆచరించి చూపినారు.

گالیاں سن کر دعا دو پا کے دکھ آرام دو

హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం మరల ఇలా తెల్పిరి. మానవజాతి పట్ల సానుభూతి చూపడమే నా సిద్ధాంతం. ఒకవేళ మనలోని ఒక వ్యక్తి తన పొరుగువాడైన హైందవుని గృహము అగ్నికి ఆహుతి అవడంను చూస్తూ, ఆ మంటలను ఆర్పుటలో అతనికి సహకరించుటకు వెళ్ళనిచో అతడు నా సమాజీకుడు కాదని నేను నిశ్చయముగా తెల్పుచున్నాను. అదే విధముగా నా శిష్యులలో ఎవరైన ఒకరు ఒక క్రైస్తవున్ని హత్య చేయుచుండగా చూస్తూ కూడ అతనిని కాపాడుటకు వెళ్ళనిచో అతడు నాశిష్యులలోని వాడు కాదని నేను వాస్తవమును తెల్పుచున్నాను.

(సిరాజే మునీర్, రూహాని ఖజాయిన్ , సంపుటి 12, పుట 28)

పాఠకులారా! హజ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లంను వ్యతిరేకించుటలో వారి పిన తండ్రి అబులాహబ్ మరియు ఇతర సమీప బంధువుమిత్రులు ముందంజలో ఉండేవారు. ఆదే విధముగా హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాంను వ్యతిరేకించుటలో మరియు వారిని కష్టపెట్టుటలో వారి పిన తండ్రి కుమారులు ఇమామొద్దీన్ మరియు మిర్జా నిజామొద్దీన్ ముందంజలో ఉండేవారు. కొన్ని సార్లు దుష్టులను కూడ ఇలాంటి పనులకు నియమించేవారు. వారు రాత్రింభవళ్ళు హుజూర్ (అ)ను దూషించేవారు. వారు దూషించి, దూషించి అలసిపోయి, గొంతు ఎండిపోయి కూర్చున్నపుడు హుజూర్ (అ) హజ్రత్ ఉమ్ముల్ మోమినీన్ (ర) గారితో వారికి అహారం పంపించమని తెలిపేవారు. (హజ్రత్ రసూల్ బీబీ భర్త హాఫిజ్ హామిద్ అలి) గారు హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాంతో ఇలాంటి దుష్టులకు ఏమి ఇవ్వకూడదని విన్నవించుకోగా, హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ఇట్లు సమాధానం ఇచ్చేవారు. "ఒకవేళ ఎవరైన చెడు తలపెట్టినచో దానిని దేవుడు ఎరుగును. మనం వారిని ఏమి అనకూడదు."

(సీరతుల్ మహ్దీ భాగం 4, పుట 103, ఉల్లేఖన సంఖ్య 1130)

ఆ ఇద్దరు సోదరులు అనగా మిర్జా ఇమామొద్దీన్‌మరియు మిర్జా నిజామొద్దీన్ గార్లు జనవరి5, 1900వ సంవత్సరమున హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం మరియు వారి అనుచరులకు ఇబ్బంది కల్గించుటకు మస్జిద్ ముబారక్ క్రింది నుండి వెళ్ళే చిన్నటి దారిని

ఇటుకలతో గోడను నిర్మించి మూసివేసిరి. దాని వలన హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం అతిథులకు మరియు అనుచరులకు మస్జిద్ ముబారక్ వెళ్ళుటకు చాలా దూరం నుండి తిరిగి రావలసి వచ్చేది. ఆ దారి కూడ సరైనది కాదు. గుంతలమయమైనది. అందుకు హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం తన అనుచరులను మిర్జా ఇమామొద్దిన్ వద్దకు పంపించి ఈ దారిని మూసివేయకుమని, దీని వలన అతిథులకు ఇబ్బందులు ఎదురవుచున్నాయని, ఒకవేళ భూమి కావలసి ఉన్నచో నా భూమిలో నీకు నచ్చిన ప్రాంతాన్ని ఆక్రమించుకోమ్మని ప్రేమతో నచ్చజెప్పుటకు పంపిరి. మిర్జా ఇమామొద్దిన్ ఈ విషయమును వినడంతోనే ఆగ్రహం చెందెను. అతడు ( హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ) స్వయముగా ఎందుకు రాలేదు. మీరు ఎవరో నాకు తెలియదు. ఆ తరువాత ఇలా అనెను. దైవవాణి అవతరించడం ప్రారంభమైననాటి నుండి అతనికి ఏమైనదో అర్థం కావడం లేదు?.

అక్కడి నుండి ఎలాంటి స్పందన రానందున జిల్లా ముఖ్యాధికారి అయినా డిప్టి కమిష్నర్ గారికి తమ బాధలను విన్నవించుకొని, తమ సమస్యల పరిష్కారానికి తగిన మార్గం చూపమని వేడుకొనుటకు ఒక బృందంను పంపిరి. కాని డి.సి వ్యవహారశైలి కూడ ప్రతికూలముగానే ఉండెను. నలువైపుల నుండి ఈ సమస్యకు పరిష్కారం లభించు మార్గాలు మూసుకపోగా చివరికి వారు గుర్దాస్‌పూర్ జిల్లా న్యాయస్థానంలో వ్యాజ్యమును అప్పీల్ చేసిరి. తేది ఆగస్టు 12, 1901నాడు ఈ వ్యాజ్యము తుది తీర్పు హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం పక్షంలో వెలువడెను. అంతేగాకా జిల్లా న్యాయమూర్తి గారు మిర్జా ఇమామొద్దిన్‌పై వ్యాజ్యపు ఖర్చులను చెల్లించుమని ఆదేశించడమే కాకుండా 100 రూపాయల జరిమాన కూడ విధించెను.

హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం న్యాయవాది హుజూర్ గారిని సంప్రదించకుండానే ఖర్చుల చెల్లింపు ఆదేశాలను తీసుకొని చట్టపరమైన చర్యలు తీసుకోవడం ప్రారంభించెను. ఆ సమయంలో హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం గుర్దాస్‌పూర్‌లో ఉండిరి. వారు ఖాదియాన్‌లో లేని సమయంలో ఇద్దరు ప్రభుత్వ అధికారులు ఖాదియాన్‌కు వచ్చిరి. మిర్జా ఇమామొద్దిన్ వ్యాజ్యపు మధ్య కాలంలోనే మృతి చెందెను. మిర్జా నిజామొద్దిన్ గారు ఒక్కరే సజీవంగా ఉండిరి. కాని అతడు చేసిన దౌర్జన్యముల వలన అతని స్థితి ఎంతగా దిగజారినదనగా అతని వద్ద జిల్లా న్యాయస్థానము చెల్లించమని ఆదేశించిన ఖర్చులకు సరిపడ డబ్బు (144) నూట నలభైనాలుగు రూపాయల, (5) ఐదు అణాల, (7) ఏడు పైసలు లేకుండెను. తన వద్ద ఏమి లేనందున మిర్జా నిజామొద్దిన్ హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం సన్నిధికి చేరి నేను ఆ డబ్బును చెల్లించలేను కావున క్షమించమని కోరెను.

ఖాదియాన్ నుండి 20 కిలో మీటర్ల దూరంలో గుర్దాస్‌పూర్‌లో ఉన్న హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాంకు ఈ విషయం తెలియగానే వారు ఇట్లనిరి. ఒకవేళ నేను ఈ సమయంలోనే నా వ్యక్తులను ఖాదియాన్‌కు పంపనిచో ఆ ఖర్చును మేము క్షమించామని వారికి తెలుపనిచో నాకు రాత్రివేళ నిద్ర పట్టదు. అంతేగాకా నా అనుమతి లేకుండా ఖర్చు చెల్లింపు కోసం ఆదేశాలు జారిచేసిన విషయం జరిగిందని, అందుకు క్షమాపణలు కోరుచున్నట్లు కూడ సందేశం పంపిరి.

హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం తమ స్థితిని గూర్చి ఈ విధముగా తెల్పిరి. నేను దేవుని ప్రమాణపూర్తిగా తెల్పుచున్నాను ఒకవేళ ఏ వ్యక్తి అయినా నన్ను వేల సార్లు మోసగాడు, అసత్యవంతుడని ప్రచారం చేసిన, నన్ను వ్యతిరేకించుటకు అన్ని రకాలుగా ప్రయత్నించి చివరికి నాతో సంధి చేసుకోనుటకు ముందుకు వచ్చినచో అతడు నన్ను ఎన్ని విధాలుగా దూషించినాడు, ఎన్ని విధాలుగా నన్ను వ్యతిరేకించాడు అనే ఆలోచనలే నా మనస్సులో కలుగవు, కలుగలేవు కూడ. (అతనితో నేను సంధి చేసుకొందును.)

(మల్ఫూజాత్ సంపుటి 9, పుట 74, ఎడిషన్ 1985, ప్రచురణ ఇంగ్లాండ్)

పాఠకులారా! జనవరి 28, 1903న ఒక అహ్మదియ్య వ్యతిరేకుడు మౌల్వీ కరీం దీన్ హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం పై ఒక వ్యాజ్యము వేసెను. ఈ వ్యాజ్యము గుర్దాస్‌పూర్ జిల్లా మొదటి జిల్లా న్యాయస్థానపు న్యాయమూర్తి చందూలాల్ ఆధ్వర్యంలో కొనసాగుచున్నది. ఇతడు జమాఅత్‌ను గూర్చి అసూయను కల్గి ఉన్నాడు. వ్యాజ్యము వాదోపవాదములు జరుగుచున్న సమయంలో ఇతని ప్రవర్తన హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాంతో విభిన్నముగా ఉండేది. వారు (అ) ఆ దుష్ప్రవర్తనను ఎంతో ఓర్పుతో భరించేవారు. ఒకరోజు హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం సాక్షము చెప్పవలసి ఉండెను. ఆరోజు హుజూర్ గారి వాదనలను వినుటకు, హుజూర్ గారిని చూచుటకు అధిక సంఖ్యలో ప్రజలు గుమి కూడిరి. ఫలితముగా చందులాల్ ప్రాంగణములోనే న్యాయశాఖను నిర్వహించెను. ఆ సందర్భమున అతడు హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాంను ఈ విధముగా ప్రశ్నించెను. మీరు సంకేతములు కూడ చూపిస్తారని వాగ్దానము చేసినారా?. అందుకు హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ఎంతో ధైర్యంతో , గంభీరత్వముతో అవును అని సమాధాన మిచ్చిరి. మరి కొద్ది క్షణాల తరువాత మరల ఇట్లనిరి. మీరు ఏ సంకేతమును చూపించమని కోరిన నేను ఇక్కడే చూపించెదను. ఈ సమాధానంను విని న్యాయమూర్తి గడ్డ కట్టుకపోయిన వాని వలే నిలబడిపోయెను. అంత బిగ్గరగా ప్రకటన చేయడం వలన ప్రజలకు ఒక మంచి ప్రభావం ఏర్పడింది. మరొక సందర్భములో న్యాయమూర్తి హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాంను ఇన్ని ముహీనున్ మన్ అరాద ఇహానతక అని దేవుడు స్వయముగా నీకు తెల్పినాడా? అని ప్రశ్నించెను. అందుకు హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ఇట్లు సమాధాన మిచ్చిరి. ఇది దేవుని వాక్కు. అతడు నాతో ఈ వాగ్దానము చేసెను. అల్లాహ్ తాలా నన్ను ఉద్దేశిస్తూ " నిన్ను అవమాన పర్చుటకు ఆలోచించు వాడిని నేను అవమానపర్చేదను" అని తెల్పినాడు. మరల న్యాయమూర్తి నిన్ను అవమాన పర్చినవాడు అవమానించబడునా?. హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ఖచ్చితముగా అని సమాధాన మిచ్చిరి. అందుకు న్యాయమూర్తి: ఒకవేళ నేను అవమాన పర్చినచో?. హుజూర్ ఎంతో గంభీరత్వముతో: ఎవరైన ఒకటే. న్యాయమూర్తి రెండు మూడ నాలుగు సార్లు ఇలాగే ప్రశ్నించెను. హుజూర్ అలైహిస్సలాం పదే పదే ఒకే సమాధానంను ఇచ్చిరి. వారు ఎవరైనా సరే. ఆ తరువాత న్యాయమూర్తి మౌనం వహించిరి.

న్యాయమూర్తి లాల చందూలాల్ మౌనం వహించాడు గాని, హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాంతో వాగ్దానం చేసిన ఆ దైవం మాత్రం తాను అత్యంత న్యాయనిర్ణేతననే విషయమును చందూలాల్‌కు చూపించెను. ప్రభుత్వం కొన్ని కారణాల వలన చందూలాల్‌ను క్రింది న్యాయస్థానమునకు నియమిస్తూ అతనిని ముల్తాన్‌కు బదిలి చేసింది. కొంత కాలం తరువాత అతడు పదవి విరమణ పొంది పెన్షన్ (భవిష్యనిధి) తీసుకొని లుధియానకు వచ్చెను. అక్కడ అతని పరిస్థితి చాలా దీనంగా మారింది. చివరికి అతడు మేధోశక్తిని కోల్పోయి ఈ ప్రపంచము నుండే వెళ్లిపోయెను.

قدرت سے اپنی ذات کا دیتا ہے حق ثبوت
اُس بے نشاں کی چہرہ نمائی یہی تو ہے

పాఠకులారా! హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం దైవాదేశం ప్రకారం మార్చి 23, 1889న అహ్మదియ్య ముస్లిం జమాఅత్ స్థాపన పంజాబ్ లోని ప్రముఖ పట్టణమైన లుధియానాలో చేపట్టెను. ఆ పట్టణములో వారి వ్యతిరేకతను గూర్చి ఒక దైవాంశసంభోదికుడైనా గులాబ్ షా గారు ఏసు అనగా హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ఈ పట్టణమునకు వచ్చెదరు, వారిని అనేకులు వ్యతిరేకించెదరని భవిష్యవాణి చేసిరి. కావున చివరికి వారు చెప్పినట్లే జరిగినది. హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం మూడు, నాలుగు సార్లు లుధియానా పట్టణమును సందర్శించిరి. ప్రతిసారి అక్కడి మౌల్వీలు తీవ్ర వ్యతిరేకతను ప్రదర్శించిరి. అయినా కూడ హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ఎంతో ధైర్యంతో, సంయమనం పాటిస్తూ ఎంతో ఆదర్శవంతమైన నడవడికను ప్రదర్శించిరి. అల్లాహ్ తాలా కూడ వారి సహనానికి ప్రతిఫలంను అందించెను.

ఎందరో వ్యతిరేకులు, శత్రువులు హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం వద్దకు వచ్చి చర్చలు చేస్తూనే గొడువ పడేవారు, సంకటమొందేవారు. కొందరు పరిక్షించుటకు, మరి కొందరు కేవలం హుజూర్‌ను సందర్శించుటకు వచ్చేవారు. ఒకరోజు వ్యతిరేకులు 5గురు వ్యక్తులకు మాయమాటలు చెప్పి హుజూర్ గారి వద్దకు పంపుచూ ఇట్లనిరి. ఆ ఇంట్లో ఒక వ్యక్తి ఉన్నాడు. అతడు ప్రవక్తలందరిని దూషిస్తున్నాడు. పవిత్ర ఖుర్‌ఆన్ మరియు రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లంను విశ్వసించడం లేదు. దాంతో ఆ 5గురు వ్యక్తులు ఎంతో ఆగ్రహంతో ఒక్కసారి హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం బస చేస్తున్న ఇంట్లోకి చొచ్చుకొని వెళ్ళిరి. ఆ సమయంలో ఒక అహ్మది హజ్రత్ అఖ్దస్‌తో ఈ సూక్తి భావంను గూర్చి అడిగితెలుసుకో సాగిరి. హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ఆ సూక్తికి ఎంతటి అద్భుతమైన భావంను తెల్పినారనగా ఆ వ్యతిరేకులు ఆ అర్థంను వినుచూ చాలా సేపు మౌనంగా దాచుకొనిరి. హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం నిశబ్దమైన తరువాత దాడి చేయుటకు వచ్చిన ఆ 5గురు వ్యక్తులు హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాంతో చేతులు కలిపిరి. ఆ తరువాత హుజూర్ గారి శుభప్రదమైన హస్తమును ముద్దు పెట్టుకొనిరి. మీతో శత్రుత్వంను పెంచుకొనువారు, వ్యతిరేకులు మమ్ములను మోసం చేశారు. మిమ్ము అవిశ్వాసుల అనేవారే నిశ్చయముగా అవిశ్వాసులు. ఒకవేళ మీలాంటి వారు ముస్లింలు అనబడనిచో మరేవరు కూడ ముస్లింలు అని పిలిపించుటకు అర్హులు కారు. ఆ తరువాత వారు బయటకు రాగానే వారిని పంపించిన వ్యతిరేకులు మరల మిర్జా గారు మాంత్రికుడు అని వారికి తెలిపిరి. అతని వద్దకు వెళ్ళినవారు అతని వారైపోతారు కావున ఎవరు కూడ వారి వద్దకు వెళ్ళకూడదని ప్రచారం చేయసాగిరి.

(తారిఖే అహ్మదియ్యత్, సంపుటి 1, పుట 394. తజ్‌కిరతుల్ మహ్దీ సంపుటి 1, పుట 104-105)

లుధియానలోనే ఒక అహ్మదియేతరుడు దారిలో నిలబడి గట్టిగా మిర్జా సాహెబ్ అవిశ్వాసుడు, అతనిని ఎవరైన హతమార్చినచో అతడు నేరుగా స్వర్గమునకు ప్రవేశించునని ఉపన్యసించసాగెను. ఒక పల్లెటూరు నిరక్ష్యరాసుడు ఒక కర్ర సహాయంతో నిలబడి అతని ఉపన్యాసంను వినుచుండెను. ఆ ఉపన్యాసం అతనిని ప్రభావితం చేసెను. నిశబ్దముగా హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం బస చేయు స్థావరమును తెలుసుకొని అక్కడికి చేరుకొనెను. ఆ సమయంలో హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం బయటి వరండాలో కూర్చొని ఉపన్యసించుచుండిరి. కొందరు అహ్మదీయులు మరి కొందరు అహ్మదియేతరులు ఈ ఉపన్యాసమును శ్రద్ధగా ఆలకించసాగిరి. ఆ పల్లెటూరు వ్యక్తి కూడ తన కర్రను బుజము మీద పెట్టుకొని ఆ వరండాలోకి ప్రవేశించెను. గోడకు నిలబడి హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాంను హత్య చేయుటకు తగిన అవకాశం కోసం ఎదురు చూడసాగెను. హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం అతని వైపు ఎలాంటి శ్రద్ధ చూపలేదు. తమ ఉపన్యాసమును కొనసాగించుచుండిరి. అతడు కూడ శ్రద్ధగా వినసాగెను. కొన్ని క్షణాల తరువాత ఆ ఉపన్యాసం అతని హృదయంపై మంచి ప్రభావంను చూపసాగెను. ఫలితముగా భుజముపై గల కర్ర నేలమీదికి చేరెను. ఆ తరువాత అతడు కూడ స్వయముగా ఉపన్యాసం ఆలకించుటకు నేలపై కుర్చొనెను. అలా ఉపన్యాసం మొత్తం వినెను. హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం తమ ఉపన్యాసంను ముగించిన వెంటనే అక్కడ కూర్చొని ఉన్న వారిలో ఒకరు నిలబడి హుజూర్ గారి వాగ్దాన ప్రకటన నాకు పూర్తిగా అర్థమైనదని కావున నేను హుజూర్ గారిని సత్యవంతులని విశ్వసిస్తూ, వారి శిష్యులలో చేరుచున్నానని ప్రకటించెను. అంతలోనే ఆ పల్లెటూరు వ్యక్తి నిలబడి నేను ఒక వ్యతిరేకుడి ప్రకటనకు ప్రభావితుడినై మిమ్ము హతమార్చుటకు వచ్చాను. కాని మీ ఉపన్యాసం నాకు ఎంతగానో నచ్చింది. మీరు చెప్పిన విషయాలను విన్న తరువాత ఆ అహ్మదియేతరుడు చెప్పిన విషయంలో కేవలం శత్రుత్వం మాత్రమే నిండి ఉన్నదని నేను గ్రహించాను. నిస్సందేహముగా మీరు సత్యవంతులు, నేను కూడ నేటి నుండి మీ శిష్యులలో చేరుతున్నాను అని తెలుపెను. హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం అతడి బైఅత్‌ను స్వీకరించిరి.

(జికరే హబీబ్, కూర్పు హజ్రత్ ముఫ్తి ముహమ్మద్ సాధిక్ గారు, పుట 14)

హజ్రత్ ముస్లిహ్ మౌవూద్ రజియల్లాహు అనుహ్ కూడ జమాఅత్ ప్రతి సభ్యున్ని వ్యతిరేకుల వ్యతిరేకత పట్ల సహనం, ఓర్పును, సంయమనంను పాటిస్తుండాలని తెల్పుచూ ఇలా హితబోధ చేసిరి.

వారిలో నుండే అభిమానపు చుక్కలు రాలడంను మీరు చూస్తుంటారు.
కష్టదు:ఖాల మబ్బులు ఒకవేళ కమ్ముకున్నచో కమ్ముకోనివ్వుము.
బంగారం మంటలో వేసినప్పుడు పూర్తి స్వచ్ఛతతో బయటపడును.
మరి తిట్లకు ఎందుకు భయపడుతారు, హృదయాలు మండుచున్నచో మండనివ్వుము."

పాఠకులారా! ప్రళయకాలపు చిహ్నమును గూర్చి తెల్పుచూ అల్లాహ్ తాలా మరిము హజ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం ప్లేగ్ వ్యాధిని గూర్చి భవిష్యవాణి చేసెను. అంతేగాకా మరి కొన్ని భవిష్యవాణిలను చూసినచో హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం, ఇమాం మహ్దీ అవతరణ సమయంలో వారి సత్యనిరూపణ కోసం అల్లాహ్ తాలా రమజాన్ మాసంలో సూర్యచంద్ర గ్రహణాలను ఏర్పాటు చేయుననే విషయం కూడ తెలియుచున్నది. ఆ విధముగా నిర్ణయిత కాలంలో ఆ సూర్యచంద్రలకు గ్రహణాలు ఏర్పడెను. తద్వారా హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం సత్యత ప్రకాశించే సూర్యుని వలే బహిర్గతమైనది. అల్లాహ్ తాలా ఈ విషయమును పవిత్ర ఖుర్‌ఆన్‌లో ఈ విధముగా ప్రస్తావించెను.

وَإِذَا وَقَعَ الْقَوْلُ عَلَيْهِمْ
أَخْرَجْنَا لَهُمْ دَابَّةً مِّنَ الْأَرْضِ تُكَلِّمُهُمْ

(అన్నమల్ : 83) అనగా వారి నిర్ణయిత గడువు రాగానే మేము వారి కోసం భూమిలో నుండి ఒక జీవమును బయటకు

తెచ్చెదము, అది వారిని కొరికివేయును.

సూర్య చంద్ర గ్రహణాల తరువాత అల్లాహ్ తాలా హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాంతో ఈ చిహ్నము బహిర్గతమైన తరువాత కూడ ప్రజలు నిన్ను స్వీకరించనిచో వారిపై ఒక భయంకర వినాశనం అవతరించునని చెప్పెను.

ఈ భవిష్యవాణిని పూర్తి చేయుటకు ఒక వ్యాధి ప్రబలినచో బాగుండునని వారి హృదయంలో ఒక కోరిక కలుగెను. తరువాత వారు తమ ఒక అరబి పద్యంలో తమ కోరికను తెలుపుచూ ఈ విధముగా వ్రాసిరి. ఈ పద్యం 1894వ సంవత్సరములో ప్రచురించబడింది.


فَلَمَّا طَغَى الْفِسْقُ الْمُبِيْدُ بِسَيْلِهِ
تَمَنَّيْتُ لَوْ كَانَ الْوَبَاءُ لِمُتَبِّرُ
فَإِنَّ هَلَاكَ النَّاسِ عِنْدَ أُولِي النُّهَى
أَحَبُّ وَ أَوْلَى مِنْ ضَلَالٍ يُدَمِّرُ

అనగా నాశనంను సృష్టించు ఒక అరాచకం తూఫాన్ వలే వ్యాపించగా, ఇలాంటి సమయంలో ప్రజలకు గుణపాఠం నేర్పు ఒక వ్యాధి ప్రభలినచో బాగుండుననే కోరిక నా మదిలో కల్గింది. ఎందుకనగా సమాజం అరాచకానికి బానిస అయ్యే బదులు నాశనమైనచో బాగుండునని వివేకవంతుల ఆలోచనలు గలవు. ఈ భవిష్యవాణి పూర్తి అయినది. ప్లేగ్ వ్యాధి భారతదేశములో ప్రత్యేకించి పంజాబ్‌లో విపరీతముగా వ్యాపించింది. ఫలితముగా ప్రజలు పురుగుల వలే మరణించసాగిరి. ఆ తరువాత పరిస్థితులను చూసి తల్లడిల్లుచున్న హృదయంతో ఆ ప్లేగ్ వ్యాధి అంతమొందుటకు దుఆ చేసిరి. హజ్రత్ మౌల్వి అబ్దుల్‌కరీం సాహెబ్ సియాల్కొట్ గారు ఇలా తెల్పిరి. పంజాబ్ రాష్ట్రంలో ప్లేగా వ్యాధి వ్యాపిస్తున్న సమయంలో ఒక్క రోజులోనే వేల మంది మృతి చెందేవారు. ఆ సమయంలో హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ఈ విధముగా దుఆ చేయడంను నేను చూశాను, ఓ భగవంతుడా! ఈ ప్రజలు ప్లేగ్ వ్యాధితో నాశనమైనచో ఈ ప్రపంచములో నిన్ను ఆరాధించువారు ఎవరుంటారు?.

పాఠకులారా! ఒకవేళ ఏవరైన ప్రపంచీకులు లైనచో ఈ విషయం పట్ల హర్షం వ్యక్తం చేసేవారు. అంతేగాకా మీరు నన్ను తిరస్కరించారు కావున అందుకే ఈ ప్లేగ్ వ్యాధికి గురి అయ్యి నాశనమైపోయారని ప్రజలలో గొప్పగా చెప్పుకునేవారు. కాని దేవుని ఈ మసీహ్ మౌవూద్ సంయమనం, సమతూల్యతను చూడండి, వ్యతిరేకలు నాశనమవడంను కూడ వారు భరించలేకపోయిరి. అందుకే వారి కోసం ఇలా దుఆ చేసిరి. ఓ అల్లాహ్! ప్రజలను ప్లేగ్ వ్యాధి నుండి రక్షించుము. వారికి మార్గదర్శనము చూపుము, ఫలితముగా వారు నిన్ను ఆరాధించు వారగుదరు. " అల్లాహ్ తాలా వారి దుఆలను స్వీకరించి చివరికి ఆ ప్లేగ్ వ్యాధిని నామరూపాలు లేకుండా చేసెను.

ఇంతకు ముందే డాక్టర్ హేన్రి మార్టన్ క్లర్క్ వేసిన వ్యాజ్యమును గూర్చి మనము విన్నాము. ఆ వ్యాజ్యములో ఒక సంఘటన మిగిలిపోయింది. అదే మనగా అహలే హదీస్ వర్గంనకు చెందిన ముహమ్మద్ హుస్సేన్ బటాల్వి హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం పట్ల తీవ్ర శతృత్వమును ప్రదర్శించసాగెను. అందుకని అతడు క్రైస్తవులకు వారి అనుచరులకు సహాయం అందించుటకు న్యాయస్థానం చేరెను. ఎన్ని అసత్య కథనాలను, ఆరోపణలను ఒక వ్యక్తికి అంటగట్టవచ్చునో అన్నింటిని అతడు హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాంకు అంటగట్టెను. కాని హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం న్యాయవాది ఫజల్ దీన్ గారు ముహమ్మద్ ఉస్సేన్ బటాల్వీని క్షమించమని కోరుతూ ఎలాంటి ప్రశ్నలు సందించెననగా, వాటి ద్వారా అతని వ్యక్తిత్వం, అలవాట్లు, నడవడిక అన్ని బయటపడేవి. కాని హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం తమ కుర్చిలో నుండి లేచి ఫజల్ దీన్ గారి నోటిని తమ చేతితో మూసివేసి నేను ఇలాంటి ప్రశ్నలు అడుగమని నీకు చెప్పలేదు, పైగా ఇలాంటి ప్రశ్నలు అడుగుటకు నేను నీకు అనుమతిని ఇవ్వలేను అని అడ్డుకొనిరి. ఈ చర్యను చూపి సభికులందరు ఆశ్చర్యమును వ్యక్తపర్చిరి. ఒకవేళ న్యాయస్థానం నీకు అనుమతి ఇచ్చినచో, నీ వ్యక్తిగతంగా అతనిని ఈ ప్రశ్నలు అడుగుము అందుకు నాకు ఎలాంటి అభ్యంతరం లేదని తెల్పిరి. సాధరణముగా డిప్టి కమిష్నర్ గారు ఆ విషయంలో ఆసక్తి కనబర్చిరి. అందుకని వారు తమ ఒక న్యాయ ప్రతిని గులాం హైదర్ ఖాన్‌ను పై విషయంను గూర్చి అడిగి తెలుసుకొనిరి. అందుకు వారు తెలియదని సమాధానం ఇచ్చిరి. మధ్యాహ్న భోజన సమయంలో రాజా గులాం హైదర్ ఖాన్ గారు షేక్ రహ్మతుల్లాహ్ గారి మధ్యవర్తిత్వం ద్వారా హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాంను పై విషయంనుగూర్చి వివరణ కోరిరి. అందుకు హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ఇట్లు తెల్పిరి. మౌల్వీ ముహమ్మద్ హుస్సేన్ బటాల్వీ గారి తండ్రి గారు వ్రాసిన ఒక ఉత్తరం నా వద్ద గలదు. అందులో కొన్ని వివాహ బంధాల ప్రస్తావన తరువాత, మౌల్వీ ముహమ్మద్ హుస్సేన్ దుశ్చర్యలను గూర్చిన కొన్ని విషయాలు గలవు. అవి ఎంతో హీనమైనవి. అందుకే నేను వాటిని గూర్చి న్యాయస్థానంలో చర్చిండం సబబు కాదని భావించాను.

పాఠకులారా! మీకు కూడ గుర్తున్న విషయమేమనగా హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం అల్లాహ్ తాలాతో అనుమతి పొందిన తరువాత " మసీహ్ మౌవూద్ " అనే ప్రకటన చేసిరి. ఆ సమయంలో హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాంను వ్యతిరేకించి, వారికి వ్యతిరేకముగా అవిశ్వాస తీర్పును జారి చేయించి, తన తోటి మౌల్వీలతో ఆ ఫత్వాపై సంతకాలు పెట్టించిన వారిలో మౌల్వీ ముహమ్మద్ హుస్సేన్ బటాల్వీయే అందరికన్న ప్రథముడు. ప్రజలను హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాంకు వ్యతిరేకముగా రెచ్చగొట్టెను. ఆ వ్యతిరేకుల వ్యతిరేకతను, బాధలను భరించికూడ, అతని అసత్య గౌరవం మంట కలిసే సమయం న్యాయస్థానంలో ఆసన్నమైనప్పుడు వారు (అ) తమ న్యాయవాదిని మీరు ఇలాంటి ప్రశ్నలు అడుగకూడదని అడ్డుకొనిరి. అంతేగాకా అతని వ్యవహారమును అల్లాహ్ తాలాకు అప్పగించెను.





పాఠకులారా! హ్జ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం 117 సంవత్సరాల పూర్వము డిసంబర్ 29, 1900సం॥ న అహ్మదియ్యత్ వ్యతిరేకుల ఉద్దేశిస్తూ ఇలా ఉపన్యసించిరి. " ఈ దైవకార్యమును మానవుడు అడ్డుకోగలడా?,ఎవరికైన బలం ఉన్నచో అడ్డుకొని చూపండి. ప్రవక్తలకు వ్యతిరేకముగా చేయునట్టి అన్ని రకాల అటంకములను, అవరోధములను , కుట్రలను, పన్నాగాలను చేసిచూడుము. చివరి శక్తి వరకు ప్రయత్నించుము.మరణం సంభవించునంతగా శాపనార్థములను పెట్టుము. ఆ తరువాత ఏపాటి నష్టమును కల్గించారో ఒక్కసారి చూసుకొండి.

(అర్బ్ఈన్ భాగం 4, రూహాని ఖజాయిన్ సంపుటి 17, పుట 473)

ఓ అహ్మదియ్యత్ వ్యతిరేకులారా! గత 117 సంవత్సరాలుగా జమాఅత్ అహ్మదియ్యను నాశనం చేయుటకు మీరు ఎంచుకోని మార్గమంటూ లేదు. ముందుగా మౌల్వీలు, ఆ తరువాత సంస్థలు, ఆ తరువాత అసెంబ్లీలు, ఆ తరువాత ఇస్లాం ప్రపంచ దేశాలు కూడ అవిశ్వాస తీర్మాణమును జారి చేసినవి. అహ్మదీయులను నాశనం చేయుటకు కుట్రలు చేశాయి. పూర్తి స్థాయిలో ప్రయత్నించారు. దేవుని సాక్షిగా మీరు నిజం చెప్పండి. మీరు అహ్మదియ్యత్‌ను అంతమొందించుటలో సఫలీకృతులైనారా?. లేకా మీ కుట్రలు, కుతంత్రాలు జరిగినా కూడా జమాఅత్ అహ్మదియ్య ఒక స్థాయి నుండి మరోక స్థాయికి అభివృద్ధి చెందుతూ ముందుకు వెళ్ళడం లేదా?. మీ ప్రయత్నాలన్ని విఫలం చెందలేదా?. మీరు మీ చివరి శక్తి వరకు ప్రయత్నం చేసి ఓడిపోయారు. అల్లాహ్ తాలా తన వాగ్దానము ప్రకారం కతబల్లాహు ల అగ్లిబన్న అనా వరసులిహి (ముజాదిలా: 22) (నేను నా ప్రవక్తలే విజయము పొందెదమని అల్లాహ్ తాలా లిఖించెను.) ప్రకారం హ్జ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం విజయం సాధించిరి. మరియు వారి జమాఅత్ ధార్మికపరంగా, ఆధ్యాత్మిక పరంగా, సులక్షణాల పరంగా ప్రపంచముపై విజయము సాధిస్తూనే ఉన్నది.

హ్జ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం మరల ఇట్లనిరి. "వ్యతిరేకులు అనవసరంగా తమను తాము నాశనం చేసుకొనుచున్నారు. వారి చేతుల ద్వారా తొలిగించబడే మొక్కను నేను కాదు. ఒకవేళ వారి తరువాత తరాల వారు, ముందు తరాల వారు, వారి సజీవికులు, వారి మృతులు అందరు ఏకమై నా చావు కోసం దుఆ చేసినను అల్లాహ్ తాలా వారి దుఆలను శాపనార్థాలుగా మార్చి వారి ముఖంపైనే త్రిప్పుకొట్టును. ఒక్కసారి చూడండి. కొన్ని వందల మంది వివేకులు మీ నుండి బయటకు వచ్చి మా జమాఅత్‌లో చేరుతున్నారు. ఆకాశంపై ఒక ఉత్సాహం ఉరుకలేస్తుంది. దేవదూతలు సజ్జనుల హృదయాలను ఈ జమాఅత్ వైపు మళ్ళించుచున్నారు. "

(అర్బ్ఈన్ భాగం 4, రూహాని ఖజాయిన్ సంపుటి 17, పుట 473)

అల్లాహ్ తాలాతో చివరిగా చేయు దుఆ ఏమనగ, అల్లాహ్ తాలా జమాఅత్ సభ్యులందరిని హ్జ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ఆదర్శవంతమైన మార్గంలో నడిపించుగాకా!, (ఆమీన్).

صدق سے میری طرف آؤ اسی میں خیر ہے
ہیں درندے ہر طرف میں عافیت کا ہوں حصار

SEELIN®
TYRE SAFETY SYSTEM
R. Subba Rao
Telengana Distributor
Mob : 9949412352
9492707352
Prevent Punctures For Tyres with Tubes and Tubeless
RS TRADERS
Office : Flat No G-5, Manikanta Paradise
Dwarakanagar, Boduppi, Rangareddy, Telangana - 500 092
E-mail: seelinhyd@gmail.com website: www.seelin.in

## హ్జ్రత్ మసీహ్ మౌవూద్ (అ)రూపంను వీక్షిస్తూ...

### గౌ॥ మౌలాన జఫర్ ముహమ్మద్ జఫర్ గారు.

عکسِ جمیل و صورتِ زیبا و باوقار
پڑتی ہیں کیوں نگاہیں میری تجھ پہ بار بار

دنیا میں ہم نے دیکھے بہت خوبرو مگر
صورت تیری ہے صنعتِ صانع کا شاہکار

تیری جبیں پہ حُسنِ ازل کی تجلیاں
طلعت سے تیری نورِ صداقت ہے آشکار

دنیا سے بے نیاز نگاہیں جُھکی جُھکی
غضِ بصر کے حُسن کی تفسیر شاندار

آقا تری دُعاؤں سے وہ دن قریب ہیں
تیری جھکی نگاہوں کو ہے جن کا انتظار

اسلام غالب آئے گا دنیا میں عنقریب
دجال کو ہے آج تلاش رہ فرار

اب ساعتِ ہلاکتِ باطل قریب ہے
یاجوج بے قرار ہے ماجوج بے قرار

مغرب کے بت کدوں میں قیامت ہوئی بپا
تثلیث ہوتی جاتی ہے توحید کا شکار

(روزنامہ الفضل 25 جولائی 1979، صفحہ 2)

☆ ☆ ☆

"ఒక సారి దైవికముగా ఇట్లు జరిగెను. దురూద్ షరీఫ్ చదువుట అనగా ఆంహ్జ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లంపై దురూద్ పంపుటలో ఒక కాలము వరకు నాకు చాలా ఆసక్తి యుండెను. ఎందుకనగా దైవ మార్గములు చాలా సూక్ష్మమైనవి. అవి నబీ కరీం సల్లం మాధ్యస్థము లేనిదే లభించవని నాకు నమ్మకముండెను. అల్లాహ్ కూడ ఇట్లు నుడివెను. "وَابْتَغُوْا اِلَيْهِ الْوَسِيْلَةَ" అప్పుడొక సుదీర్ఘ కాలము తర్వాత నేను స్వప్నములో ఇట్లు చూచితిని. ఇద్దరు కుండలు మోయువారు అనగా ఒకడు లోపటి దారి నుండి మరొకడు బయటి దారి నుండి నా ఇంట్లో ప్రవేశించిరి. వారి భుజాలపై జ్యోతి కుండలున్నవి. వారిట్లను చుండిరి. "هٰذَا بِمَا صَلَّيْتَ عَلٰى مُحَمَّدٍ""

(హఖీఖతుల్ వహీ, హాషియా పుట 128, రూహాని ఖజాయిన్ సంపుటి 22 పుట 131 హాషియా)

### ఇహపరలోకములో క్షేమమును యాచించు దుఆ

హ్జ్రత్ మూసా అలైహిస్సలాం తమ జాతి కొరకు ఈ దుఆ చేసిరి.

وَاكْتُبْ لَنَا فِي هٰذِهِ الدُّنْيَا حَسَنَةً وَّفِي الْآخِرَةِ إِنَّا هُدْنَا إِلَيْكَ

మా కొరకు ప్రపంచములో కూడ, పరలోకములో కూడ పుణ్యమును వ్రాయుము. నిశ్చయముగా మేము నీ వద్దకు (క్షమాపణ కోరుచు) వచ్చిన వారము. (అల్ ఆరాఫ్:157)

దుఆలు కోరుచు: సేఠ్ ముహమ్మద్ బషీరుద్దీన్ జమాఅత్ మాజీ రాష్ట్రాధ్యక్షులు ఆం.ప్ర. మరియు కుటుంబీకులు: హైద్రాబాదాద్

# హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ఘన కార్యములు

**(పవిత్ర ఖుర్‌ఆన్‌ను గూర్చి గల తప్పుడు ఆలోచనలను దూరం చేయడం కోణంలో)**

ఉపన్యాసము: హజ్రత్ ముస్లిహ్ మౌవూద్ రజియల్లాహు అన్హు.

హుజూర్ గారు ఆలె ఇమ్రాన్ అధ్యాయము యొక్క 191వ సూక్తి నుండి 196 వ సూక్తి వరకు పఠించి, ఈ విధముగా తెలిపిరి. ఈ రోజు మీ ముందు నేను ప్రస్తావించే అంశం, నేను పఠించిన ఈ సూక్తులలో గలదు.

ఈ అంశం జమాఅత్‌తో ఎంతగా ముడిబడి యున్నదనగా, దానిని జీవన్మరణ పోరాటముగా చెప్పుకోవచ్చును. ఈ అంశంను నేను తెల్పినట్లుగా జమాఅత్ సభ్యులు అవగాహన చేసుకున్నచో దేవుని కృపానుసారం ప్రచారంలో మనకు చాలా మేలు కలుగును.

హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ఏ కార్యమును సాధించినాడని మేము వారిని విశ్వసించాలని ప్రశ్నించేవారితో మేము తెల్పునది ఏమనగా కేవలం హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం గారే అవతార పురుషులు, ప్రవక్తలు కారు. వారి అలైహిస్సలాం కన్న ముందు కొన్ని వేల మంది అవతార పురుషులు ఈ ప్రపంచములోకి వచ్చారు.

ప్రవక్తలందరి జీవితమును మనము కూలంకుశంగా పరిశీలించినచో ప్రాపంచికముగా మనకు కనిపించని ఎన్నో అతి సూక్ష్మమైన ఆధ్యాత్మిక ప్రభావాలను వారు ఈ ప్రపంచములో వదిలి వెళ్లినట్లు మనకు ఆనవాళ్ళు లభించును. కాని క్షుణ్ణముగా వివేకంతో పరిశీలించినచో వారు ఒక గొప్ప ఆధ్యాత్మిక ఫలితమును చేకూర్చు నిదర్శనమును వదిలి వెళ్ళినారని అర్థమవుతుంది.

కావున ఫలాన ప్రవక్త ఆరంభకాలంలో ఏ కార్యమును చక్కబెట్టెనని ప్రశ్నించడం చాలా సున్నితమైన అంశం. విశ్వాసులు చాలా క్షుణ్ణముగా ఈ విషయాలపై అవగాహనను పెంచుకోవాలి. ఒకవేళ ఒక ప్రవక్త ఆరంభ సమయంలో ఒక వ్యక్తికి ప్రాపంచిక నిదర్శనము లభించనందున అతడు ఆ ప్రవక్తను తిరస్కరించినచో, అతి పెద్ద మార్పు, విప్లవం కనిపించని పక్షంలో అతడు ప్రవక్తలందరిని విశ్వసించడం వీడాలి. ఎందుకనగా ఒకవేళ అతని ప్రామణికము సరైనదే అయినచో గత ప్రవక్తలను కూడ వారు పరిశీలించాలి. ఆ విధముగా వారిని కూడ వారు వదిలి వేయవలెను. కాని ముసల్మానులు ప్రవక్తలు సత్యవంతులని విశ్వసించెదరు, కావున ప్రవక్తల జీవితంను పరిశీలించి నప్పుడు అతి సూక్ష్మముగా పరిశీలించవలెను.

ఇప్పుడు హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం కార్యములను నేను మీ ముందు ప్రస్తావించెదను. కాని వీటికన్న ముందు గుర్తుంచుకోవలసిన మరో విషయము ఏమిటనగా ప్రవక్తల ఆధ్యాత్మిక కర్తవ్యమే వారి ముఖ్య కార్యము. వాటిని గూర్చి నేను ఏమి ప్రస్తావించను. ఎందుకనగా ఒకవేళ నేను ఆధ్యాత్మిక కార్యమును ప్రస్తావించినచో ఒక అహ్మదియేతరుడు అది కేవలం మీ వాగ్దానము మాత్రమే, మేము ఎలా దానిని విశ్వసించగలమని ప్రశ్నించవచ్చును. ఉదా॥ ప్రవక్త యొక్క ముఖ్యోద్దేశము దైవంతో మానవున్ని అనుసంధానం చేయడం. కావున మిర్జా గారు తమను విశ్వసించే వారిని అల్లాహ్‌తో అనుసంధానం చేసినారని నేను ప్రకటించినచో దానిని మేము ఎలా విశ్వసించగలమని ఒక అహ్మది యేతరుడు ప్రశ్నించవచ్చును. హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ను విశ్వసించని వారు ఈ అంశంను ఏ విధముగా స్వీకరించగలరు. అందువలన నేను ఆయా ప్రస్తావనలను వీడుచున్నాను. కాని ఇతరులు స్వీకరించే హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం గారి కొన్ని ముఖ్యమైన అంశాలను నేను మీ ముందు ప్రస్తావించెదను.

**పవిత్ర ఖుర్‌ఆన్‌ను గూర్చి గల తప్పుడు ఆలోచనలను దూరం చేయడం**

దైవగ్రంథాలలో ప్రత్యేకించి పవిత్ర ఖుర్‌ఆన్‌పైనే అధికముగా తప్పుడు ఆలోచనలు ప్రజలలో వ్యాపించాయి. హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం వాటిని కూడ దూరం చేసిరి.

(1) ఉదా॥ కొందరు పవిత్ర ఖుర్‌ఆన్ లో మార్పులు, చేర్పులు జరిగినవని, కొన్ని భాగాలు ప్రచురించబడలేదని తప్పుడు అభిప్రాయాలను కల్గి యుండిరి. వాటిని కూడ హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం దూరం చేసిరి.

(2) రెండవ తప్పుడు ప్రచారం పవిత్ర ఖుర్‌ఆన్ గూర్చి ఏమి జరిగినదనగా, పవిత్ర ఖుర్‌ఆన్‌లోని ఒక భాగము ఆచరణ యోగ్యము కాదని భావించుచుండిరి. హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం అందుకు సమాధానంను చాలా వివేకంతో ఇచ్చిరి. వారు ఏ ఏ సూక్తులను ఆచరణయోగ్యము కాదని ప్రచారము చేయసాగిరో వాటి వాస్తవికతను గూర్చి హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం విడమర్చి తెల్పిరి. ఫలితముగా శత్రువులు కూడ ఆ వాస్తవమును ఎంతో ఆశ్చర్యముతో స్వీకరించిరి. ఈ విధముగా వారు నిరూపించిన ఆధారముగా చివరికి పవిత్ర ఖుర్‌ఆన్‌లోని ఏ సూక్తి కూడ రద్దుచేయబడినది కాదని విమర్శకులు కూడ అంగీకరించిరి.

(3) పవిత్ర ఖుర్‌ఆన్ విషయంలో ప్రజలలో ప్రచారము జరిగిన మూడవ తప్పిదము ఏమిటనగా, పవిత్ర ఖుర్‌ఆన్‌లోని వాస్తవాలన్ని గత కాలంలోనే పూర్తి అయినవి. భవిష్యత్తును గూర్చి పవిత్ర ఖుర్‌ఆన్‌లో ఏమిలేదని ఆలోచించసాగిరి. హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం వారి రచనల ఆధారముగా పవిత్ర ఖుర్‌ఆన్ యొక్క విజ్ఞాన, వివేకములు కేవలం గతం వరకే పరిమితము కావు. నేడు కూడ ఆ గ్రంథము నుండి ఎన్నోవిషయాలు బహిర్గత మవుచున్నవి. ఇక ముందు కూడ బహిర్గతమవునని నిరూపించిరి.

(4) ప్రజలకు కల్గిన నాలుగవ పొరపాటు ఏమిటనగా పవిత్ర ఖుర్‌ఆన్‌లో గల విషయాలు క్రమబద్ధముగా లేవు. హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం వారి పొరపాటును కూడ సవరించిరి.

(5) ముస్లింలో, ముస్లిమేతరులలో ఇరువురిలో కూడ పవిత్ర ఖుర్‌ఆన్ లోని భావాలు సరిగా లేవని, అవి పదే పదే పేర్కొనబడ్డాయనే ఆలోచనలు కల్గినవి. అందుకు హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం అలా అనవసరముగా పదే పదే ఒకే అంశం పేర్కొనబడలేదని నిరూపించిరి.

(6) పవిత్ర ఖుర్‌ఆన్ గుణపాఠం నేర్పడం కొరకే గత ప్రవక్తల స్మృతులను పేర్కొనడం జరిగినదని ముస్లింలు భావించుచుండిరి. హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం అవి కేవలం గుణపాఠం

కొరకే పేర్కొనబడలేదని వాటిలో కూడ ముస్లిం సమాజాన్ని గూర్చి భవిష్యవాణులు గలవని నిరూపించిరి. పవిత్ర ఖుర్‌ఆన్‌లో వాక్యాల రూపంలో పేర్కొనినట్లుగానే రాబోయే కాలంలో అలాంటి సంఘటనలు ఎదురవుతాయని అందుకు వారి ఘటణలను ఎంచుకొని తెలుపడం జరిగినదని తేల్చి చెప్పిరి.

(7) ముస్లింలలో, ముస్లిమేతరులలో ఇరువురిలో కూడ పవిత్ర ఖుర్‌ఆన్‌లో పేర్కొనబడిన వాక్యలన్ని చరిత్రకు భిన్నముగా ఉన్నవని సందేహాలు కలిగినవి.

అందుకు హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం అల్లాహ్ తాలా సర్వజ్ఞానుడని, అతడు వివరించిన విషయాలే సత్యవంతమైనవని ప్రపంచానికి తేల్చి చెప్పిరి.

(8) పవిత్ర ఖుర్‌ఆన్‌లో కొన్ని సంధర్భాలలో అతి చిన్న విషయాలను గూర్చి తెలుపడం జరిగినది. అలా తెలుపడం వలన మానవుని విజ్ఞాన, వివేకములు, మేథస్సు యొక్క పెరుగుదలలో నష్టము వాటిల్లునని ప్రజలు అభిప్రాయం పడుచుండిరి.

హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం పవిత్ర ఖుర్‌ఆన్‌లో ఏ విషయమును కూడ వృధాగా తెలుపలేదు. ప్రతి విషయం ఎంతో ప్రావీణ్యతతో కూడిన విషయములని నిరూపించిరి.

(9) మరి కొందరు పవిత్ర ఖుర్‌ఆన్‌లో గల వాగ్దానాలు చాలా వరకు నిరాధారమైనవని, వాటిని ఆధారాలతో నిరూపించలేమని తప్పుడు ప్రచారం చేయుచుండిరి. పవిత్ర ఖుర్‌ఆన్ అల్లాహ్ తాలా యొక్క గ్రంధమని, అందులో పేర్కొనబడిన విషయాలన్నింటిపై విశ్వాసంను కల్గి యుంటామని ప్రకటించు కుంటారు. అందులో అవసరం రాని విషయాలు ఎన్నో ఉన్నాయని వాటిని మేము ఎలా విశ్వసించగలమని తెల్పుచుంటారు. కాని హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం పవిత్ర ఖుర్‌ఆన్‌లో పేర్కొనబడిన వాగ్దానములన్నియు ఆధారాలతో కూడినవేనని, అంతేగాకా పవిత్ర ఖుర్‌ఆన్ తన ప్రతి వాగ్దానమునకు ఒక ఆధారమును తానే స్వయముగా చూపునని, ఈ వ్యత్యాసమే పవిత్ర ఖుర్‌ఆన్ మరియు ఇతర ధార్మిక గ్రంధాలకు గలవని తెల్పిరి.

(10) ప్రజలు నమ్మకాన్ని కల్గిన విషయాలను పవిత్ర ఖుర్‌ఆన్ రద్దు చేస్తుంది, ప్రజల ఆలోచనలకు అందని విషయాలను వివరిస్తుందని ప్రజలు తమ అభిప్రాయమును కల్గి యుండిరి. వారి ఈ చెడు అభిప్రాయమును కూడ వారు అలైహిస్సలాం దూరం చేసిరి. అంతేగాకా పవిత్ర ఖురాన్ ఒక్కటే దేవుని కార్యములను, మానవ స్వభావంను గూర్చి చాలా విపులీకరంగా వివరిస్తుందని, వాటి ప్రాముఖ్యతను వెల్లడిస్తుందని తెల్పిరి. అంతేగాకా దైవ గ్రంధములో పేర్కొనబడిన విషయాలు మానవుని స్వభావంలో ఆది నుండే ఉన్నాయని కూడ ఆధారాలతో నిరూపించిరి. కావున పవిత్ర ఖుర్‌ఆన్ వివేకవంతమైన విషయాలను ఖండిస్తుందనేది అవాస్తవము. దేవుని వాక్యములు, దేవుని కర్మలు ఏనాడు భిన్నముగా ఉండవు.

(11) పవిత్ర ఖుర్‌ఆన్‌ను విశ్లేషించడంలో చాలా వరకు పొరపాట్లు చేసిరి. వారు విశ్లేషించుటకు ఏర్పాటు చేసుకున్న నిబంధనలు ఊహకందని రీతిలో గలవు.

(12) పవిత్ర ఖుర్‌ఆన్ హదీసులపై ఆధారడి యున్నదని ప్రజలు ఒక తప్పుడు నమ్మకాన్ని కల్గి యుండిరి. అంతేగాకా హదీసులు పవిత్ర ఖుర్‌ఆన్ సూక్తులను రద్దు చేయగలవని కూడ విశ్వాసాన్ని కల్గి యున్నారు. హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ఈ తప్పిదమును వారు ఇలా దూరం చేసిరి: "పవిత్ర ఖుర్‌ఆన్ న్యాయధికారి. హదీసులు ఖుర్‌ఆన్‌కు అనుగుణముగా ఉండును. పవిత్ర ఖుర్‌ఆన్‌కు అనుకూలంగా ఉన్న హదీసులనే మేము విశ్వసించెదము. అలా లేనిచో మేము వాటిని అంగీకరించము. అంతేగాకా హదీసులు కూడ సృష్టి ధర్మానికి అనుకూలంగా ఉన్నప్పుడే మేము వాటిని విశ్వసించెదము. ఎందుకనగా దేవుని కర్మలు మరియు అతని వాక్యములలో ఏనాడు విభేదాలు ఉండవు.

(13) పవిత్ర ఖుర్‌ఆన్‌లో కేవలం పెద్ద పెద్ద విషయాలను గూర్చియే వివరించడం జరిగినది. గుణగణాలు, జీవనశైలినిగూర్చిన సమాజపు విషయాలు ఏమియు ఇందులో లేకుండెను. అందుకు హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం పవిత్ర ఖుర్‌ఆన్ ఒక సంపూర్ణ గ్రంథమని, అందులో ఆధ్యాత్మికత, ప్రాపంచిక, జీవనశైలి, రాజకీయం, గుణగణాలు అన్నింటిని గూర్చి, ఆధ్యాత్మిక ఎదుగుదలకు కావలసిన మార్గాలన్నియు అందులో ఉన్నాయని, వాటన్నింటిని నేను మీకు చూపెదనని కూడ వారు తెల్పిరి.

(14) పవిత్ర ఖుర్‌ఆన్‌లో గల బోధనలు కేవలం తాత్కలికమైనవే, అవి నాటి అరబ్బుల స్థితిగతులను ఉద్దేశించి బోధింపబడినవి. కావున నేటి కాలానికి అనుగుణముగా వాటిని మార్చుకోవాలని కొందరు తప్పుడు అభిప్రాయాలను కల్గి యుండిరి.

హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం పై ఆలోచనలను అన్నింటిని ఖండించిరి. పైగా పవిత్ర ఖుర్‌ఆన్‌లో గల బోధనలు సరైనవని, అవి తాత్కాలికము కావని, ఆ గ్రంథము తెలుపే విషయాలు వివిధ సమయాలకు అనుగుణంగా ఆదేశాలుగా భావించవలెనని వారు అలైహిస్సలాం తెల్పిరి.

(15) పవిత్ర ఖుర్‌ఆన్‌ను కేవలం ఒక శాసన గ్రంథము వలె భావించుచుండిరి. రోజు వారి కార్యక్రమాలకు అనువైనదిగా భావించలేకుండిరి. ఫలితముగా దాని పారాయణం వైపు గాని, లేక దాని అర్ధంను గ్రహించుట వైపు ప్రజలలో శ్రద్ధ తగ్గిపోయినది. అంతేగాకా అందమైన ఒక గుడ్డ సంచిలో పవిత్ర ఖుర్‌ఆన్‌ను మడిచిపెట్టి జాగ్రతగా దాచుకోవడం. లేదా కేవలం పదాలను మాత్రమే చదువుకొనుచు సంతోషించడం మాత్రమే జరుగుచున్నవి. పవిత్ర ఖుర్‌ఆన్‌ను బోధించడమే మానివేసిరి. చివరికి ఆ దైవగ్రంధపు అనువాదమును కూడ చదువే వారు లేకుండిరి. అనువాదము కొరకు విశ్లేషణలే ఆధారము. కాని ఆ కాలంలో కేవలం హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం గారే పవిత్ర ఖుర్‌ఆన్ యొక్క ఖ్యాతిని పవిత్ర ఖుర్‌ఆన్‌కు అందించిరి. అనువాదమును కూడ పఠించాలని వారు పదే పదే సూచించిరి. వారి కన్నా ముందు పవిత్ర ఖుర్‌ఆన్‌ను కేవలం న్యాయస్థానాలలో ప్రమాణం చేయుటకే ఉపయోగించు చుండిరి. లేదా మరణించిన వారిపై పఠించేవారు. లేదా ఒక అందమైన తొడుగును తొడిగి పరిశుభ్రముగా అలమారిలో భద్రపరిచేవారు.

కవులు అల్లాహ్ తాలాపై, హజ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం గారిని పొగుడుతు ఎన్నో కవితలు వ్రాసారు, కాని పవిత్ర ఖుర్‌ఆన్‌ను పొగుడుతు ఒక్క కవిత్వం కూడ రాయలేకపోవడం ఆశ్చర్యమును కల్గించడం లేదా?. కేవలం హజ్రత్ మిర్జా గారే మెట్టమొదట పవిత్ర ఖుర్‌ఆన్‌ను గూర్చి ఒక పద్యమును వ్రాసిరి.

జమాలో హుస్నె ఖుర్‌ఆం నూరే జాం నె ముసల్మాం హై,
ఖమర్ హై చాంద్ ఔరోంకా, హమారా చాంద్ ఖుర్‌ఆం హై.

ప్రజలు అల్లాహ్ తాలాను కొనియాడదలచినచో వారికి పద్యాలు లభించును. హజ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం యొక్క కీర్తి ప్రతిష్ఠలను పాడదలచినచో వారికి పద్యాలు లభించును. కాని పవిత్ర ఖుర్ఆన్‌ను కొనియాడ దలచినచో వారికి మాత్రం పద్యాలు లభించవు. ఎంతో కఠినత్వం గల శత్రువైనను చివరికి హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం పద్యాలును చదువేవారు. పైగా మిర్జా గారు చెడ్డవాడైనను, పద్యము మాత్రము చాలా ఉత్తమముగా వ్రాసెను అని అంటూ ఉండేవారు. మరల వారి పద్యాలను చదువే వారు. హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం గారు వాస్తవానికి పవిత్ర ఖుర్ఆన్‌ను కృతికా నక్షత్రం నుండి తీసుక వచ్చారని ఈ విధముగా నిరూపితమైనది.

### దేవదూతలను గూర్చి తప్పుడు అభిప్రాయం

దైవదూతలను గూర్చిన తప్పుడు అభిప్రాయాలను దూరంచేసి హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం తన 5వ కార్యమును కూడ నెరవేర్చిరి.

1), మానవ అంతర్గత శక్తులను కొందరు దేవదూతలుగా భావించుకునేవారు. దేవునికి దేవదూతల అవసరం ఎందుకు వచ్చును. అని ప్రశ్నించుకునే వారు. హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం దేవదూతలు ఊహా రూపంలో ఉండరని, వారు ఈ ప్రపంచ వ్యవస్థలో ఒక ప్రయోజనం చేకూర్చు ఉనికి గల వారని తెల్పుచూ వారి అనుమానాలను కూడ దూరం చేసిరి.

2), దేవదూతలు కూడ మానవుల వలే నడుస్తూ, పరుగెడుతూ, తమ భాద్యతలను నెరవేర్చుదురని ప్రజలు భావించేవారు. కాని హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం దేవదూతలు కేవలం ప్రభావ శక్తితో పనులు చేయుదురు కాని ప్రాంతాలు మార్చుకుంటూ పనులు చేయరని నిరూపించినారు.

3), దేవదూతలు కూడ తప్పిదాలు చేస్తారనే ఆలోచనలు కూడ మానవులు ఆలోచించసాగిరి. ఆథమ్ సంఘటనను గూర్చి ఈ విధముగా చెప్పుకొనుచున్నారు. ఆథమ్‌ను పుట్టించవలసిన అవసరం ఏమిటని దేవదూతలు అల్లాహ్‌ను ప్రశ్నించినారు. అదే విధముగా కొందరు దేవదూతలు ప్రపంచములోకి వచ్చి వ్యభిచారి ప్రేమలో పడిపోయినారని, అందుకు వారిని అల్లాహ్ తాలా శిక్షించి, చాహ్ బాబుల్ వద్ద నేటికి బందించి ఉన్నాడని కథలు చెప్పుకుంటున్నారు. హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం దేవదూతలపై చేయబడిన ఆరోపణలన్నింటిని దూరం చేసి వారి పవిత్రతను కొనియాడిరి.

4) మరి కొందరు ఏకముగా దేవదూతలను పనికిమాలిన ప్రాణులుగా భావించుచుండిరి. అంతేగాకా గొప్ప గొప్ప చక్రవర్తులు తమతో పాటు కొందరిని వెంట పెట్టుకున్నట్లే, దేవుడు కూడ దేవదూతలను వెంట పెట్టుకున్నాడని కథలు చెప్పుకునేవారు. హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం వారి కథనాలను ఖండిస్తూ, ఈ ప్రపంచ వ్యవస్థలన్నియు వారి ఆధీనంలో నడుస్తున్నాయని, అంతేగాకా, వారు తమ కర్తవ్యముగా మానవుని హృదయాలలో సత్కార్యములు చేయు కోరికలను కల్గించెదరని, మరియు మానవుడు వారితో అనుబంధమును కొనసాగించినచో వారి ఆధ్యాత్మిక విజ్ఞానం వృద్ధి చెందునని తెలుపడమైనది.

### ప్రవక్తలను గూర్చిన తప్పుడు కథనాలను కూడ వారు దూరం చేసిరి

హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం చేసిన 6వ కార్యము ప్రవక్తలను గూర్చిన తప్పుడు కథనాలను దూరం చేయడం.

1). ప్రవక్తలను గూర్చిన మొదటి తప్పుడు భావం ఏమిటనగా, సున్నీ ముస్లింలు దైవజనులను, సూఫీలను, వారికి సంబంధించిన కొన్ని వర్గాల వారిని తప్ప మిగిలిన వారిని అనగా ప్రవక్తలను అగౌరవంగా తలచుకునేవారు. కొందరు అనుమానంను మాత్రమే వ్యక్త పర్చేవారు, కానీ కొందరు తెలిసి కూడ ప్రవక్తలు పాపములు చేసినారని ప్రచారం చేసేవారు, అలా ప్రచారం చేయడంను కూడ వారు పాపంగా భావించేవారు కాదు. హజ్రత్ ఇబ్రహీం అలైహిస్సలాంను గూర్చి మూడు చోట్ల అబద్ధం ఆడినట్లు ప్రచారం చేసేవారు. హజ్రత్ యూసుఫ్ అలైహిస్సలాం దొంగతనం చేసినాడని సగర్వంగా తెలుపుకునేవారు. హజ్రత్ ఇల్యాస్ అలైహిస్సలాం దేవునితో కోపగించు కున్నట్లు ప్రచారం చేసేవారు. దావూద్ అలైహిస్సలాం ను గూర్చి వారు మరోకరి భార్యపై వ్యామోహం పడినట్లు , ఆమెను సొంతం చేసుకొనుటకు ఆమె భర్తను యుద్ధానికి పంపి యుద్ధములో మరణించుటకు కారణమైనట్లు అతి దారుణంగా తెలుపేవారు. వారి ఈ జబ్బు కేవలం పూర్వపు ప్రవక్తల వరకే పరిమితం గాకుండా మన ప్రవక్త, ఆథమ్ సంతానానికే కారకుడు, హజ్రత్ ముహమ్మద్ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం గారిపై కూడ ఆరోపణలు చేయడం ప్రారంభించిరి. హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ఆ ఆలోచనలన్నియు, కథనాలన్నియు వాస్తవం కాదని, అందుకు తగిన ఆధారాలు లేవని, ప్రవక్తలు తప్పిదాలు చేయరని నిరూపించడం జరిగినది.

2), ప్రవక్తలను గూర్చిన రెండవ తప్పుడు కథనం ఏమిటనగా, ప్రవక్తలు కావాలని తప్పిదాలు చేయరు. ఆశ్చర్యకరమైన అంశం ఏమిటనగా ఒకవైపు ప్రవక్తలు పాపులని ప్రచారం చేస్తూనే మరోవైపు ప్రవక్తలు కావాలని తప్పిదాలు చేయరు అని మరో అభిప్రాయమును కల్గి యుండడం. హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ఈ అంశంను విజ్ఞాన అంశంగా పేర్కొనడం జరిగినది. అంతేగాకా ప్రవక్తలతో అప్పుడప్పుడు పొరపాట్లు జరగాలని కూడ వారు నిశ్చయముగా తెల్పిరి, ఎందుకనగా ఆ తప్పిదాల వలన వారిపై అవతరించే సువార్త వాణి వారు స్వయముగా ఏర్పాటు చేసినది కాదు, అల్లాహ్ తాలా నుండి అవతరించబడినదని ప్రజలకు తెలియును.

మరో విషయం ఏమిటనగా ప్రవక్తల నుండి తప్పిదాలు జరగవు, అల్లాహ్ తాలాయే వారి నుండి కావాలని తప్పిదాలు జరిపిస్తాడు. ఫలితముగా ప్రవక్త యొక్క స్థాయి పెరుగును. అందుకు ఉదా॥ హజ్రత్ ఇబ్రహీం అలైహిస్సలాం యొక్క స్వప్నం. వారి అలైహిస్సలాం కి తన కుమారుడిని వదించుచున్నట్లు స్వప్నంలో చూపినప్పుడు దాని అర్థం తన కుమారుడిని నిజముగా వదించడం కాదు. ఒకవేళ కుమారుడిని వదించుటయే అసలు అర్థమైనచో, కుమారుడిని వదించుచున్నప్పుడు అల్లాహ్‌తాలా మరల ఎందుకు నివారించెను.

3). మూడవ తప్పిదము ఏమనగా, ప్రవక్తలు ప్రళయకాలంన చేయు సిఫార్స్ గూర్చి, ఇవి రెండు భాగాలు. మొదటి భాగము, మనము ఏమి చేసినను తప్పులేదు. మన తప్పులన్ని ంటిని గూర్చి ప్రవక్తలు సిఫార్స్ చేసినప్పుడు అల్లాహ్ తాలా వాటినన్నింటిని మన్నించివేయును. పాప విముక్తులను చేసి మోక్షమును ప్రసాదించును అనే అభిప్రాయమును కల్గి యున్నారు. ఈ విషయంపైనే ఒక కవి ఇలా తెలుపెను.

**ముస్తహిఖ్-ఏ- షిఫాఅత్ గునాః గారాః అంద్**

అనగా షిఫాఅత్ చేయబడుటకు అసలైన అర్హులు పాపత్ములు

మాత్రమే.

రెండవ భాగము: మరి కొందరు పై వారికి భిన్నమైన అభిప్రాయమును కల్గి యున్నారు. అనగా సిఫార్స్ చేయుంచుకోవడం కూడ ఒక విధమైన అన్యారాధనయేనని, ఇలా సిఫార్స్ చేయించుకునే వారంటే అల్లాహ్‌తాలా ఇష్టపడదని భావిస్తుంటారు. హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ఈ రెండు సిద్ధాంతాలను రద్దు చేసిరి. అంతేగాకా సిఫార్స్ యొక్క వాస్తవికతను వారు ఈ విధముగా వివరించిరి. సిఫార్స్ అనునది ఒక ప్రత్యేక సమయంలో మాత్రమే చేయబడుతుంది. అది కూడ అల్లాహ్ తాలా ఆదేశాను సారమే చేయబడుతుంది. అందుకే సిఫార్స్ చేయబడుననే అభిమతంపైనే నమ్మకం పెంచుకొని తప్పులు చేయడం సరికాదు. మానవుడు తన శక్తి సామర్థ్యములతో పూర్తిగా ప్రయత్నం చేసినా కూడ విముక్తిని పొందలేని సమయంలో అల్లాహ్ తాలా సిఫార్స్ చేయమని ప్రవక్తలను ఆదేశించును. మానవుడు కూడ సిఫార్స్ చేయబడుటకు కూడ అర్హతను సాధించుకోవాలి, అంతేగాని ఆ అర్హతను కోల్పోకూడదు. ఎందుకనగా షఫి అనగా జంట అని అర్థం. కావున ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం తో అనుబంధమును ఏర్పర్చుకోనంత వరకు సిఫార్స్ ద్వారా క్షమించబడలేము. సిఫార్స్‌ను విగ్రహారధన తో సమానంగా భావించేవారిని గూర్చి హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ఈ విధముగా తెల్పిరి: ఒకవేళ అధికారికముగా సిఫార్స్ చేసినచో, అనగా ఒక వేళ సిఫార్స్ మన ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం గారే స్వయముగా చేసినచో అది అన్యారాధనగా భావించబడును. కాని ఇక్కడ అతని ఆదేశాను సారమే సిఫార్స్ చేయబడునని అల్లాహ్ తాలా స్వయముగా తెలుపుచున్నాడు. అనగా మేము స్వయముగా అనుమతినిచ్చి ప్రవక్తల నుండి ఈ పనిని చేయించెదము. అప్పుడు ప్రవక్త సిఫార్స్ చేయును. ఈ చర్య అన్యారాధాన క్రిందికి ఏ మాత్రం రాదు. ఇందులో దేవునితో సమానమైన భావన రాదు, అతని గుణాలు ఇతరుల నుండి కనుమరుగు కావు.

4). ప్రవక్తలను గూర్చి మరో తప్పుడు అభిప్రాయము ఏమిటనగా, ప్రత్యేకించి ముస్లింలు ఏసు క్రీస్తు ప్రవక్తను గూర్చి భిన్నాభిప్రాయాలు కల్గియున్నారు. ఏసు క్రీస్తు జీవితమంతయు తప్పిదాలతో నిండి యుందున్నట్లుగా చేసారు. ప్రజలు కూడ వారిని గూర్చి అపోహలలో మునిగి యున్నారు. హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం వాటినన్నింటిని దూరం చేసిరి.

అన్నింటికన్న ముందు ఏసు క్రీస్తు జననంను గూర్చి ప్రథమ ఆరోపణ చేసిరి. ఏసు క్రీస్తు జననం మానవ జననం కన్న అత్యంత ఉన్నతమైనదని ముస్లింలు, ముస్లిమేతరులు అందరు విశ్వసించ సాగారు. అంతేగాకా వారు దేవుని ఆత్మతో జనించారని, దేవుడు అతనితో సంభాషించేవాడని, ఈ విధముగా వారికి సమానముగా మరొకరు లేరని కూడ ప్రజలు నమ్మకాన్ని కల్గియుండేవారు. వారి ఈ ఆలోచనలు అన్యారాధనకు దారులు తెరచినవి. ప్రవక్తలందరిలో దేవుని ఆత్మ ఉంటుందని, అందరితో దేవుడు మాట్లాడుతాడని హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం తెల్చి చెప్పిరి. అంతేగాకా ఏసుక్రీస్తు అక్రమ సంతానికి చిహ్నమని వాదించే యూదుల నోరు మూయించుటకు అల్లాహ్ తాలా పవిత్ర ఖుర్‌ఆన్‌లో వారిని గూర్చి ప్రత్యేకముగా దైవాత్మ గలవాడని, దైవము అతనితో సంభాషించునని తెలుపడమైనదే గాని, వాస్తవానికి ప్రవక్త లందరు దైవాత్మ కలవారని, వారితో దేవుడు సంభాషణలు కొనసాగించాడని కూడ తేల్చి చెప్పటం జరిగినది. పవిత్ర ఖుర్‌ఆన్‌లో సులైమాన్ ప్రవక్త అవిశ్వాసుడు కాదని పేర్కొనడం జరిగినది. అంత మాత్రమునే సులైమాన్ ప్రవక్త గాకుండా మిగిలిన వారందరు అవిశ్వాసులని దాని అర్థం కాదని కూడ వారు అలైహిస్సలాం నిరూపించిరి. వారు అవిశ్వాసుల కోవకు చెందిన వారని వారిపై ఆరోపణలు చేసినందునే అల్లాహ్ తాలా పవిత్ర ఖుర్‌ఆన్ ద్వారా వారిపై గల ఆరోపణలను ఖండించెను. ఇతర ప్రవక్తలపై ఇలాంటి ఆరోపణలు చేయబడలేదు కావున వారి విశ్వాసంను గూర్చి పవిత్ర ఖుర్‌ఆన్‌లో చర్చించ బడలేదు. ఖండించ బడలేదు. (సయ్యద్‌నా హజ్రత్ ముస్లే మౌవూద్ (రెండవ ఖలీఫాగారు) రజియల్లాహ్ అనుహూ ఏసు క్రీస్తు గూర్చి ముస్లింలలో, ముస్లిమేతరులలో ఉన్న తప్పిదాలనన్నింటిని విపులంగా చర్చించిరి).

## మహత్యములను గూర్చి తప్పుడు సిద్ధాంతాలు

హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం చేసిన ఏడవ కార్యమేమనగా మహత్యములను గూర్చి గల చెడు అభిప్రాయాలను వారు అలైహిస్సలాం సవరించిరి. ప్రాపంచీకులు మహత్యములను రెండు రకాలుగా విభజించుకొనిరి. ఒకరు మహోత్యమునలు పూర్తిగా వ్యతిరేకించే వారు. మరి కొందరు ప్రతి చిన్న చిన్న విషయమును కూడ మహత్యముగా భావించేవారు. మహత్యములను పూర్తిగా వ్యతిరేకించేవారికి హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం గారు ఆధారాలను చూపడమే గాకుండా, వారు స్వయముగా వారి ద్వారా బహిర్గతమయ్యే మహత్యములను కూడ వారికి చూపించి వారి నోరును శాశ్వతముగా మూసివేసిరి.

ప్రతి చిన్న చిన్న విషయమును కూడ మహత్యముగా భావించేవారికి మహత్యము ఒక అదృశ్య శక్తి వలన బహిర్గతమయ్యే ప్రక్రియ పేరు అని, ఆ అదృశ్య శక్తి ప్రదర్శనను తిలకించుటకు, అపారమైన సామర్థ్యము ఉండాలని కూడ తెల్పిరి. అంతేగాకా వారు అలైహిస్సలాం విశ్వసనీయమైన మహత్యములకు ఈ క్రింది నిబంధనలను వివరించిరి. 1) దైవ గ్రంథములో పేర్కొనబడిన మహత్యము లేదా అసాధారణమైన చారిత్రక నిదర్శనాలు గల మహత్యములు. 2) చూడడానికి ఆశ్చర్యమును కల్గించిన కూడ అవి దైవ సాంప్రదాయమునకు విరుద్ధమైనవి కాకూడదు. ఉదా।। ఈ ప్రపంచములో ఏ మృతజీవి కూడ సజీవం కాదని దేవుడు తెల్పుచున్నప్పుడు, ఫలానా ప్రవక్త, ఫలానా దైవజనుడు మృత జీవులను సజీవం చేసేవాడని పేర్కొనడం పవిత్ర ఖుర్‌ఆన్ ఆదేశానికి విరుద్ధముగా ఉన్నందున దానిని మనము విశ్వసించలేము. ఎందుకనగా మహత్యములు ప్రదర్శించే అస్థిత్వమే మృత జీవులు సజీవం కాలేవని నిశ్చయముగా తెలుపుచున్నాడు.

3). మహత్యములలో ఒక వంతు గోప్యత చాలా అవసరం. ఒకవేళ గోప్యత లేనిచో ఆ మహత్యము వలన వృద్ధి చెందే విశ్వాసం వృధా అయిపోతుంది. ఉదా।। ఒకవేళ ఇజ్రాయిల్ దేవదూత ప్రత్యక్షమై మీరు ఫలానా ప్రవక్తను విశ్వసించండి, లేనిచో మీ ప్రాణాలు తీసుకెళ్ళెదనని హెచ్చరించినచో ప్రజలు తప్పకుండ ఆ ప్రవక్తను విశ్వసించెదరు. అలాంటి విశ్వాసము యొక్క ప్రయోజనము ఏమిటి?. అందుకే మహత్యములలో గోప్యత అవసరం. ఎందుకనగా మహత్యములు విశ్వాసం కొరకే ప్రదర్శించబడుతాయి.

وآخر دعوانا ان الحمد لله رب العلمين

# పది బైఅత్ నిబంధనలు

## హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాతు వస్సలాం

**1.** సమాధి అయ్యే వరకు 'షిర్క్' (అల్లాహ్‌కు భాగస్వాములు చేయుట) నుండి దూరముగా నుందునని బైఅత్ చేసిన వాడు ప్రతిజ్ఞ చేయవలెను.

**2.** అబద్ధము, వ్యభిచారము, చెడుచూపు, ప్రతి దుష్కార్యము, దౌర్జన్యము, అన్యాయము, అవినీతి, ఉపద్రవము, ఎదురు తిరుగుదనము, ప్రతి వ్యసనము మొదలగు దుష్కార్యములకు దూరముండి కామోద్రేకాలకు లొంగక వుండును.

**3.** అల్లాహ్ అతని ప్రవక్త ఆదేశాల మేరకు క్రమబద్ధముగా ఐదు సమయముల ప్రార్థనలు (నమాజ్) సలుపును. సాధ్యమైనంత వరకు తహజ్జుద్ ప్రార్థన సలుపుటకు, నబియే కరీం సల్లల్లాహు అలైహి వసల్లం పై దురూద్ పంపుటకు, ప్రతి రోజు తమ పాపముల క్షమాపణ యాచించుటకు, సంసిద్ధుడై సహృదయముతో అల్లాహ్ వరములను స్మరించుచు, ప్రశంసించుచు, స్తుతించుచు ప్రతి రోజును గడుపును.

**4.** అల్లాహ్ ప్రాణులకు సాధారణముగా, ముస్లిములను ప్రత్యేకముగా కామోద్రేకములకు లోనై నాలుకతో గాని, చేతులతో గాని, మరే విధముగా గాని పీడించడు.

**5.** సుఖ దుఃఖములలో, ఇబ్బందులలో, సౌభాగ్యములో ఆపదలలో గాని, జీవిత ఒడుదొడుకులలో గాని, అల్లాహ్‌నే నమ్ముకొని అతని ఇష్టానుసారము జీవించును. అతని మార్గము నందు అవమానము, కష్ట నష్టములకు సిద్ధమైవుండి, ఆపదలు సంభవించినపుడు వెనుకాడక ముందుకు సాగును.

**6.** ఇస్లాం విరుద్ధ ఆచార వ్యవహారములకు దూరముగా నుండి పవిత్ర ఖురాన్ ఆదేశాలను పూర్తిగా పాటించును. అల్లాహ్ ప్రవక్త ఆదేశాలను తమ జీవిత సూత్రాలుగా చేసికొనును.

**7.** అహంకారము, గర్వమును పూర్తిగా వీడి, వినయ విధేయత, సత్ప్రవర్తన, సహనము దీనత్వమునవలంభించి జీవించును.

**8.** తమ ప్రాణము, సంతతి, సంపత్తి, ప్రీతి పాత్రుల కంటే ధర్మమును, ధర్మ గౌరవ మర్యాదలను ఎక్కువగా అభిమానించును.

**9.** అల్లాహ్ ప్రీతి కొరకు, అల్లాహ్ సృష్టించిన ప్రాణుల ఎడల సానుభూతి కలిగి వుండును. అల్లాహ్ ప్రసాదించిన బహుమతుల, శక్తుల ద్వారా సాధ్యమైనంత వరకు మానవాళికి లాభము చేకూర్చును.

**10.** కేవలము అల్లాహ్ ప్రీతి కొరకు నాతో సోదర భావము కలిగి మరణించు వరకు వినయ విధేయతను ప్రదర్శించును. ఈ బాంధవ్యము ఇతర బంధాలలో కానరాని విధముగా ఉన్నత స్థాయి నందుకొని వుండును.

**(ఇష్తిహార్ తక్మీలె తబ్లీఘ్ - 12 జనవరి 1889 క్రీ.శ.)**